APTEL/25/A4660

ఆంధ్ర జనవాణి

తెలుగు దినపత్రిక

ఆంధ్ర జనాడు

ఆంధ్రప్రదేశ్ ,తెలంగాణ తెలుగు రాష్ట్రాలలో జిల్లాల వారీగా,
మండలాల వారిగా విలేఖర్లుగా పని చేయడానికి
అనుభవం కలిగిన లేక కొత్తగా ఆసక్తి కలిగిన వారు

సంప్రదించండి
89195 17176

సంపుటి :01 సంచిక : 126 ఎడిటర్ : ఎం. ఎ. నవీన్ కుమార్ పేజిలు : 08, వెల. 1రూ/ గురువారం-14 - మే - 2026

రాసి పెట్టుకోండి.. ధూళిపాళ్ల ఓడిపోవడం ఖాయం: అంబటి రాంబాబు



చలో మామిళ్లపల్లి కార్యక్రమంలో ధూళిపాళ్లపై అంబటి ఫైర్

రైతుల ఇళ్లు, గోడౌన్లపై దాడి చేయించడం ఏమిటని ప్రశ్న

లోకేశ్, పెమ్మసాని ఏం చెబితే ఐజీ అది చేస్తున్నారని విమర్శ

అమరావతి : ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో గుంటూరు జిల్లా పొన్నూరు నియోజకవర్గ పరిధిలోని మామిళ్లపల్లి ఘటన ఇప్పుడు పెను దుమారం రేపుతోంది. మొక్కజొన్న రైతులపై దాడులు జరిగాయని, అక్రమ కేసులు పెట్టారంటూ వైసీపీ చేపట్టిన 'చలో మామిళ్లపల్లి' కార్యక్రమంలో మాజీ మంత్రి అంబటి రాంబాబు... ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్రపై విరుచుకుపడ్డారు. రైతుల ఇళ్లు, గోడౌన్లపై దాడులు చేయించడం ఏంటని అంబటి ప్రశ్నించారు. ప్రశ్నించే వారిపైనే దాడులు చేస్తారా అంటూ మండిపడ్డారు. "వచ్చే ఎన్నికల్లో ధూళిపాళ్ల నరేంద్ర ఓడిపోవడం ఖాయం, ఇది రాసుకోండి" మిగతా..2లో

విచారణకు హాజరుకాలేకపోతున్నాను: పోలీసులకు బండి భగీరథ్ లేఖ



వ్యక్తిగత కారణాల వల్ల హాజరుకాలేకపోతున్నట్లు వెల్లడి

విచారణకు అందుబాటులోకి వచ్చేందుకు మరో రెండు రోజులు కావాలని విజ్ఞప్తి

దర్యాప్తుకు సహకరిస్తానన్న బండి భగీరథ్

విచారణకు హాజరయ్యేందుకు మరో తేదీని కేటాయించాలని విజ్ఞప్తి

ఢిల్లి : కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్, తనపై నమోదైన పోక్సో కేసుకు సంబంధించి బుధవారం పోలీసుల విచారణకు హాజరుకాలేదు. వ్యక్తిగత కారణాల వల్ల తాను హాజరుకాలేకపోతున్నానని, విచారణకు అందుబాటులోకి వచ్చేందుకు రెండు రోజుల గడువు కావాలని పోలీసులకు లేఖ రాశాడు. ఈ మేరకు పేట్‌బషీరాబాద్ పోలీసులకు మెయిల్ పంపించాడు. మే 8వ తేదీన మైనర్ బాలికపై లైంగిక దాడికి పాల్పడ్డాడన్న ఆరోపణలతో భగీరథ్‌పై పేట్‌బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో పోక్సో చట్టం కింద కేసు నమోదైంది. మిగతా..2లో

వంటగ్యాస్, బియ్యం అక్రమ రవాణా, పెట్రోల్ నిల్వలపై నిఘా ఉంచాలి



- గ్యాస్ సరఫరా, పీడీఎస్ బియ్యం అక్రమ రవాణాలపై టెలికాన్ఫరెన్స్ నిర్వహించిన నాదెండ్ల
- సరిపడా నిల్వలు ఉన్నప్పటికీ పర్యవేక్షణ లోపంతో గ్యాస్ డెలివరీలో జాప్యం జరుగుతోందని ఆగ్రహం వ్యక్తం చేసిన మంత్రి

అమరావతి : రాష్ట్రంలో ఎల్పీజీ గ్యాస్ సరఫరాలో నెలకొన్న బ్యాక్‌లాగ్స్‌ను ఈ నెల 16వ తేదీ నాటికి పూర్తిస్థాయిలో పరిష్కరించాలని రాష్ట్ర ఆహార, పౌర సరఫరాల శాఖ

సీఎం చంద్రబాబు అధ్యక్షతన కేబినెట్ భేటీ..

- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన గురువారం కేబినెట్ భేటీ జరగనుంది.
- ఉదయం 10:30 గంటలకు ఏపీ సచివాలయంలో మంత్రిమండలి సమావేశం కానుంది.



అమరావతి: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన గురువారం కేబినెట్ భేటీ జరగనుంది. ఉదయం 10:30 గంటలకు ఏపీ సచివాలయంలో మంత్రిమండలి సమావేశం కానుంది. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ ఇచ్చిన పొదుపు పిలుపు, చర్యలపై సీఎం, మంత్రులు ప్రత్యేకంగా చర్చించనున్నారు. అనంతరం దీనిపై అధికారులు, మంత్రులకు సీఎం చంద్రబాబు పలు కీలక సూచనలు చేసే అవకాశం కనిపిస్తోంది.ఏపీలోని ఉద్యోగులకు వర్క్ ఫ్రమ్ హోమ్ అంశంపైనా మంత్రిమండలిలో సుదీర్ఘంగా చర్చించనున్నారు. 17వ ఎస్ఐపీబీ ఆమోదించిన పలు అంశాలపైనా చర్చించి ఆమోదం తెలపనున్నారు. మొత్తం 25 ప్రాజెక్టులకు సంబంధించి రూ.2,01,023 కోట్ల పెట్టుబడులకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇవ్వనుంది. విశాఖలో రూ.1 లక్ష కోట్లతో రిలయన్స్ డేటా సెంటర్‌కు మంత్రిమండలి ఆమోదం తెలపనుంది. సత్యసాయి జిల్లాలో రూ.51 వేల కోట్లతో సోలార్ పవర్ ప్లాంట్‌కు ఆమోదం ఇవ్వనుంది. కడపలో రూ.12 వేల కోట్లతో అదానీ గ్రూప్ హైడ్రో ఎనర్జీ పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టుకు మిగతా..2లో

అమరావతిలో భారీ మెడికల్ ప్రాజెక్టు..
బొల్లినేని కాలేజీకి సీఎం చంద్రబాబు శంకుస్థాపన



- అమరావతి నిడమర్రులో బొల్లినేని మెడికల్ కాలేజీకి సీఎం చంద్రబాబు శంకుస్థాపన
- లక్ష మందికి నైపుణ్య శిక్షణ అందించి గ్లోబల్ మెడికల్ హబ్‌గా మార్చడమే లక్ష్యం
- గడువులోగా ప్రాజెక్టులు పూర్తి చేయాలని పారిశ్రామికవేత్తలకు స్పష్టమైన ఆదేశాలు
- అమరావతితో పాటు విశాఖ, రాయలసీమ సమగ్ర అభివృద్ధికి ప్రణాళికలు వెల్లడి
- డిసెంబరు నాటికి దేశంలోనే తొలి క్వాంటం కంప్యూటర్ ఏపీలో ఏర్పాటు చేస్తామని ప్రకటన

ఇప్పుడు ఆ బ్రాండ్లన్నీ ఏపీ నుంచే
మంత్రి నారా లోకేష్

- 'మేడ్ ఇన్ ఏపీ'పై మంత్రి నారా లోకేష్ ఆసక్తికర ట్వీట్
- ప్రపంచ స్థాయి బ్రాండ్లు ఏపీ నుంచే తయారవుతున్నాయని వెల్లడి
- రాష్ట్రంలో తయారీ రంగంపై ఓ ప్రత్యేక వీడియో విడుదల
- ప్రపంచ స్థాయి మౌలిక వసతులే ఇందుకు కారణమన్న లోకేష్



అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లో తయారీ రంగం దూసుకెళుతోందని, 'మేడ్ ఇన్ ఆంధ్రప్రదేశ్' అనేది ఇప్పుడు నాణ్యతకు, నమ్మకానికి చిహ్నంగా మారుతోందని రాష్ట్ర ఐటీ, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. రాష్ట్రంలోని తయారీ రంగం పురోగతిని వివరిస్తూ ఆయన బుధవారం సోషల్ మీడియాలో ఓ ఆసక్తికర పోస్ట్ చేశారు. దీనికి సంబంధించిన ఓ ప్రత్యేక వీడియోను కూడా పంచుకున్నారు."మొబైల్ ఫోన్లు, స్క్రీన్ల నుంచి మొదలుకొని ఏసీలు, బైక్‌లు, కార్ల వరకు.. భారతీయులు విశ్వసించే ఎన్నో బ్రాండ్లు ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌లో తయారవుతున్నాయి" అని లోకేష్ తన పోస్ట్‌లో పేర్కొన్నారు. రాష్ట్రంలో ఉన్న ప్రపంచ స్థాయి మౌలిక వసతులు, పనుల వేగవంతమైన అమలు, బలమైన తయారీ వ్యవస్థ వల్లే ఇది సాధ్యమైందని వివరించారు. "మేడ్ ఇన్ ఆంధ్రప్రదేశ్ అనేది వేగంగా నాణ్యతకు, నమ్మకానికి ప్రతీకగా నిలుస్తోంది. ఈ ప్రయాణంలో మీరు కూడా భాగస్వాములు కండి. ఆంధ్రప్రదేశ్‌లో తయారు చేయండి.. ప్రపంచం కోసం తయారు చేయండి" అని లోకేష్ పిలుపునిచ్చారు.

కేరళ సీఎం ఎవరనేది
గురువారం ప్రకటిస్తాం



- కేరళ సీఎం విషయమై ఖర్గేతో చర్చించిన రాహుల్‌గాంధీ
- గురువారం కేరళ సీఎం పేరు ప్రకటిస్తామన్న కాంగ్రెస్ అధిష్ఠానం

ఢిల్లి : కేరళ ముఖ్యమంత్రి ఎంపికపై కాంగ్రెస్ అధిష్ఠానం మల్లగుల్లాలు పడుతూనే ఉంది. ఫలితాలు విడుదలై దాదాపు పది రోజులు కావొస్తున్నా సీఎంను ఎంపిక చేయడంలో

కేరళ టు లక్షద్వీప్ 'సీప్లేన్' సర్వీస్
ట్రయల్ రన్ సక్సెస్

- కేరళ, లక్షద్వీప్‌ల మధ్య అనుసంధానాన్ని బలోపేతం చేసే దిశగా అడుగులు
- సీప్లేన్ తొలి ట్రయల్ రన్ విజయవంతం- మూడు రోజుల పాటు జరగనున్న ట్రయల్ రన్స్



ఢిల్లి : కేరళ, లక్షద్వీప్ మధ్య ప్రయాణ సంబంధాలలో కీలక ఘట్టం చోటుచేసుకుంది. కొచ్చిలో కేరళ, లక్షద్వీప్‌లను కలిపే సీప్లేన్ సర్వీసుల ట్రయల్ రన్ విజయవంతంగా పూర్తైంది. కొచ్చిలో సీప్లేన్ తన ప్రయోగాత్మక ల్యాండింగ్, టేకాఫ్‌లను సక్సెస్‌ఫుల్‌గా బుధవారం పూర్తి చేసింది. ఈ క్రమంలో పర్యాటక రంగానికి, ద్వీపవాసుల ప్రయాణ సౌకర్యాలకు ఇదొక కీలక పురోగతిగా భావిస్తున్నారు. అలాగే కేరళ, లక్షద్వీప్‌ల అనుసంధానాన్ని మెరుగుపరచడానికి, ద్వీప పర్యాటకానికి కొత్త ఊపునివ్వడానికి దీన్నొక కీలక చర్యగా చెబుతున్నారు.

12 ట్రయల్ రన్స్

ఈ తొలి సీప్లేన్ ట్రయల్ రన్ ప్రధాన లక్ష్యం ప్రాంతీయ విమానయాన కార్యకలాపాల సాధ్యాసాధ్యాలను అంచనా వేయడం, తద్వారా కొచ్చి, లక్షద్వీప్‌లోని మిగతా..2లో

అపోజిషన్ లీడర్ అంటే రబ్బర్ స్టాంప్ అనేది మోదీ భావన: వీహెచ్



- అపోజిషన్ లీడర్ అంటే రబ్బర్ స్టాంప్ అని ప్రధాని మోదీ భావిస్తున్నారని ప్రభుత్వ సలహాదారు వి.హనుమంతరావు మండిపడ్డారు.
- సీబీఐ డైరెక్టర్ అపాయింట్మెంట్ విషయంలో అపోజిషన్ లీడర్ అభిప్రాయాన్ని తీసుకోవాలని సూచించారు.

హైదరాబాద్, మే 13: మోదీ ప్రభుత్వం రాజ్యాంగానికి తూట్లు పొడుస్తోందని ప్రభుత్వ సలహాదారు

సీఎం రేవంత్‌రెడ్డితో ఉబర్ సీఈవో భేటీ..
హైదరాబాద్‌లో విస్తరణపై చర్చ

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో జూబ్లీహిల్స్ నివాసంలో ఉబర్ సంస్థ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ దారా ఖోస్రోషాహి బుధవారం సమావేశం అయ్యారు.

ఈ భేటీలో పలు కీలక అంశాలపై చర్చించారు.



హైదరాబాద్, మే 13: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో జూబ్లీహిల్స్ నివాసంలో ఉబర్ సంస్థ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ దారా ఖోస్రోషాహి ఈరోజు (బుధవారం) సమావేశం అయ్యారు. ఈ భేటీలో పలు కీలక అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో ఉబర్ చీఫ్ బిజినెస్ ఆఫీసర్ (జడీూ) మధు కన్నన్, ఉబర్ ఇండియా, సౌత్ ఆసియా ప్రెసిడెంట్ ప్రభ్‌జీత్ సింగ్, చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్ ప్రవీణ్ నిప్పల్లి నాగ, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి పాల్గొన్నారు. ఉబర్ విస్తరణకు రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి ముందుకు సాగుతామని సీఈవో ఖోస్రోషాహి స్పష్టం చేశారు. హైదరాబాద్‌లో ఉబర్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌ను విస్తరిస్తున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డికి ఉబర్ సీఈవో తెలిపారు. అమెరికా వెలుపల ఏర్పాటు చేసిన ఈ మొదటి సెంటర్‌లో 600 మంది ఇంజనీర్లు పనిచేస్తున్నారని సీఈవో వివరించారు. భారత్ ఫ్యూచర్ సిటీలో ఉబర్ కార్పొరేట్ ఆఫీస్ నిర్మాణానికి ఆసక్తి చూపించారు. పార్కింగ్ వ్యాపారంలోకి వచ్చే అంశాన్ని పరిశీలించాలని ఉబర్ సీఈవోకి సూచించారు ముఖ్యమంత్రి. దేశంలోని ప్రముఖ నగరాల్లో పార్కింగ్ సమస్యను ఉబర్ ప్రతినిధుల దృష్టికి తీసుకువచ్చారు సీఎం. భవిష్యత్తు అవసరాల దృష్ట్యా మల్టీ లెవల్ పార్కింగ్ సెంటర్లు ఏర్పాటు చేస్తే బాగుంటుందని సూచించారు. సీఎం సూచనపైన సమగ్ర అధ్యయనం చేస్తామని ఉబర్ ప్రతినిధులు తెలిపారు. వ్యాపార విస్తరణకు అన్నివిధాలుగా రాష్ట్ర ప్రభుత్వం సహకరిస్తుందని ఉబర్ ప్రతినిధులకు సీఎం రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారు.

బండి సంజయ్ కుమారుడు దేశం దాటి పోకుండా లుకౌట్ నోటీసులు జారీ చేయాలి



- కుమారుడి నేరం రుజువైతే బండి సంజయ్ పదవికి రాజీనామా చేయాలన్న కవిత
- మోదీతో బండి సంజయ్ వేదికను పంచుకోవడం తప్పుడు సంకేతాలు పంపిందని వ్యాఖ్య

తెలంగాణలో రాజకీయ శూన్యతను భర్తీ చేసేందుకే తమ పార్టీ పుట్టిందన్న కవిత కేంద్ర మంత్రి బండి సంజయ్ కుటుంబాన్ని లక్ష్యంగా చేసుకుని తెలంగాణ రక్షణ సేన చీఫ్ కవిత విమర్శనాస్త్రాలు సంధించారు. పోక్సో కేసులో ఉన్న బండి సంజయ్ కుమారుడు దేశం దాటి పోకుండా పోలీసులు వెంటనే లుకౌట్ నోటీసులు జారీ చేయాలని కవిత డిమాండ్ చేశారు. ఒకవేళ నేరం రుజువైతే బండి సంజయ్ తన మంత్రి పదవికి రాజీనామా చేయాలని స్పష్టం చేశారు. లైంగిక వేధింపుల ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తి తండ్రిగా బండి సంజయ్ ప్రధాని మోదీతో కలిసి వేదికను పంచుకోవడం ప్రజల్లోకి తప్పుడు సంకేతాలు పంపిందని ఆమె అభిప్రాయపడ్డారు.

మొదటి పేజి తరువాయి

సీఎం చంద్రబాబు అధ్యక్షతన కేబినెట్ భేటీ..

ఆమోదముద్ర వేయనుంది. తిరుపతిలో రూ.2,500 కోట్లతో రాయల్ ఎన్‌ఫీల్డ్ ద్విచక్రవాహన తయారీ పరిశ్రమకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇవ్వనుంది. పలు కీలక సంస్థలకు భూ కేటాయింపులకు సంబంధించి సీఎం చంద్రబాబు అధ్యక్షతన మంత్రిమండలి ఆమోదం తెలపనుంది.

అపోజిషన్ లీడర్ అంటే రబ్బర్ స్టాంప్ అనేది మోదీ భావన: వీహెచ్

వీ.హనుమంతరావు(వీహెచ్) విమర్శలు గుప్పించారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. అపోజిషన్ లీడర్ అంటే రబ్బర్ స్టాంప్ అని మోదీ భావిస్తున్నారని మండిపడ్డారు. సీబీఐ డైరెక్టర్ అపాయింట్మెంట్ విషయంలో అపోజిషన్ లీడర్ అభిప్రాయాన్ని తీసుకోవాలని సూచించారు. ప్రతిపక్ష నేత అభిప్రాయం తీసుకోకపోవడంతో రాహుల్ గాంధీ లేఖ రాసినట్లు చెప్పారు. ప్రధానికి రాహుల్ లేఖ రాయడాన్ని అభినందిస్తున్నట్లు తెలిపారు. మోదీకి అనుకూలంగా ఉన్న వాళ్లను సీబీఐ డైరెక్టర్‌గా నియమిస్తారా అని వీహెచ్ ప్రశ్నించారు. భజన చేసే వాళ్లకే మోదీ.. పదవులు ఇస్తున్నారని ఆరోపించారు. రాహుల్ పోరాటానికి తన సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు వీహెచ్ తెలిపారు. అంబేద్కర్‌ను, రాజ్యాంగాన్ని బీజేపీ అవమానిస్తోందని మండిపడ్డారు. జనగణనలో బీసీ కాలమ్ లేకపోవడం అన్యాయమన్నారు. ఆర్ఎస్ఎస్ చేతిలో నరేంద్ర మోదీ కీలు బొమ్మగా మారారని దుయ్యబట్టారు. 'సబ్ కా సాథ్.. సబ్ కా వికాస్' అబద్ధమని... బీజేపీ వికాసం మాత్రమే జరుగుతోందని వీహెచ్ వ్యాఖ్యానించారు

కేరళ సీఎం ఎవరనేది గురువారం ప్రకటిస్తాం

ఒక నిర్ణయానికి రాలేకపోతోంది. సీఎం విషయమై చర్చించేందుకు రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే నివాసానికి వెళ్లారు. దాదాపు 40 నిమిషాలు వీరిద్దరి మధ్య చర్చలు జరిగినా ముఖ్యమంత్రి పేరును ఖరారు చేయలేదు. అయితే గురువారం కేరళ సీఎం పేరును ప్రకటిస్తామని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ తెలిపారు. సీఎల్ పీ తీర్మానం మేరకు అధిష్ఠానం అందరితో చర్చలు జరిపి ఒక నిర్ణయానికి వచ్చిందని వెల్లడించారు. మరోవైపు ముఖ్యమంత్రి ఎంపికపై కాంగ్రెస్ అధిష్ఠానం జాప్యాన్ని నిరసిస్తూ రాహుల్, ప్రియాంకలకు వ్యతిరేకంగా వయనాడ్‌లోని కాంగ్రెస్ కార్యాలయం బయట కొందరు పోస్టర్లు అంటించారు. సీఎం ఎంపికపై జాప్యాన్ని ఇలాగే కొనసాగిస్తే వయనాడ్ నుంచి మరోసారి గెలవలేరని హెచ్చరించారు. కేసీ వేణుగోపాల్‌ను సీఎంగా ఖరారు చేస్తే కేరళ ప్రజలు ఎప్పటికీ క్షమించరని తెలిపారు. రాహుల్, ప్రియాంకల మూర్ఖపు నిర్ణయాలను కేరళ ప్రజలు అంగీకరించరని మరో పోస్టరులో రాసి ఉంది.

ఇప్పుడు ఆ బ్రాండ్లన్నీ ఏపీ నుంచే: మంత్రి నారా లోకేష్

'ఆయన షేర్ చేసిన వీడియోలో ఏపీలో కార్యకలాపాలు సాగిస్తున్న పలు ప్రఖ్యాత కంపెనీల ఉత్పత్తులను, తయారీ యూనిట్లను ప్రదర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం పెట్టుబడులను ఆకర్షించేందుకు, పారిశ్రామిక అభివృద్ధిని ప్రోత్సహించేందుకు కట్టుబడి ఉందని ఈ పోస్ట్ ద్వారా స్పష్టమవుతోంది.

రాసి పెట్టుకోండి.. ధూళిపాళ్ల ఓడిపోవడం ఖాయం: అంబటి రాంబాబు

అంటూ మూడేళ్ల ముందే ఆయన జోస్యం చెప్పారు. రైతుల కాలి ధూళికి ఆయన కొట్టుకుపోతారని వ్యాఖ్యానించారు. మా కుటుంబంపై, మా కులంపై , మా పార్టీపై కక్ష కట్టి ఇలాంటి దాడులు చేస్తున్నారా అని అంబటి నిలదీశారు. గుంటూరు ఐజీ త్రిపాఠి ఖాకీ డ్రెస్ వేసుకోవడం లేదని, పచ్చ డ్రెస్ (టీడీపీ రంగు) వేసుకుంటున్నారని ఆరోపించారు. లోకేశ్, పెమ్మసాని ఏం చెబితే ఐజీ అది చేస్తున్నారని విమర్శించారు. తప్పు చేస్తే ఎంతటి పెద్ద అధికారినైనా చట్టప్రకారం శిక్షిస్తామని, తప్పుడు కేసులు వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. గోడౌన్‌లో సీజ్ చేసిన మొక్కజొన్నను వెంటనే విడుదల చేయాలని కోరారు. అరెస్టులకు భయపడేది లేదని, అవసరమైతే జైలుకు వెళ్లడానికైనా సిద్ధమని అంబటి రాంబాబు స్పష్టం చేశారు.

విచారణకు హాజరుకాలేకపోతున్నాను

ఈ కేసులో భాగంగా బుధవారం మధ్యాహ్నం రెండు గంటలకు విచారణకు హాజరుకావాలని పోలీసులు నిన్న నోటీసులు జారీ చేశారు. అయితే, తక్కువ సమయంలో నోటీసులు అందాయని, తనపై వచ్చిన తప్పుడు ఆరోపణలకు వ్యతిరేకంగా ఆధారాలు, సమాచారం సేకరించేందుకు సమయం కావాలని భగీరథ్ పోలీసులకు రాసిన లేఖలో పేర్కొన్నారు. దర్యాప్తునకు పూర్తిగా సహకరిస్తానని ఆయన స్పష్టం చేశారు. విచారణకు హాజరయ్యేందుకు మరో తేదీని సూచించాలని కోరారు. మరోవైపు, ఈ కేసులో పోలీసులు ఇప్పటికే కఠినమైన పోక్సో సెక్షన్ 5(1), 6ను ఎఫ్ఐఆర్‌లో చేర్చారు. ఈ సెక్షన్ల కింద నేరం రుజువైతే 20 ఏళ్లకు పైగా జైలు శిక్ష పడే అవకాశం ఉంది. ఈ కేసుపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలతో డీసీపీ రితిరాజ్ పర్యవేక్షణలో దర్యాప్తు వేగవంతమైంది. ఇదిలా ఉండగా, భగీరథ్ ముందస్తు బెయిల్ కోసం తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై గురువారం విచారణ జరగనుంది. తప్పుడు కేసు పెట్టి రూ.5 కోట్లు డిమాండ్ చేశారని బాధితురాలి కుటుంబంపై భగీరథ్ కరీంనగర్‌లో ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే.

28 ఏళ్లుగా పెరగని పెన్షన్..!

దేశం నిత్య నూతనంగా వెలుగొందుతూ ప్రపంచవ్యాప్తం గా ముందంజలో నిలవాలంటే ఇంధనం, విద్యుత్ శక్తి నిరంతరాయంగా అవసరం. ఈ రెండింటికీ ఆధారం భూగర్భంలోని బొగ్గు నిక్షేపాలే. అలాంటి బొగ్గును విషవాయువుల మధ్య, ప్రాణాలకు తెగించి, అనారోగ్యాలతో పోరాడుతూ బొగ్గు గని కార్మికులు దేశాభివృద్ధికి తమ జీవితాలను అంకితం చేస్తారు. అయితే జీవితాంతం ఇందులో పనిచేసి ఉద్యోగ విరమణ చేసిన అనంతరం వారికి కోల్ మైన్స్ పెన్షన్ 1998 పథకం ప్రకారం ఆనాటి జీతభత్యాలపై కేవలం 25 శాతం పెన్షన్ మాత్రమే లభిస్తోంది. అయితే గత 28 సంవత్సరాలుగా ఈ పెన్షన్ పథకాన్ని ఒక్కసారి కూడా సవరించలేదు. దేశంలోని అన్ని రంగాల్లో జీతభత్యాలు, పెన్షన్లు కాలానుగుణంగా పెరుగుతున్నప్పటికీ, బొగ్గు ఉద్యోగుల పెన్షన్ మాత్రం మార్పులేకుండా ఉండటం బాధాకరం. పెరుగుతున్న ధరలు, వైద్య ఖర్చులు, జీవన వ్యయాలతో చాలీచాలని పెన్షన్‌పై జీవితం గడపడం రిటైర్డ్ ఉద్యోగులకు అత్యంత కష్ట సాధ్యంగా మారింది. వైద్య సౌకర్యాలు కూడా సరైన స్థాయిలో లేవు. ఈ పెన్షన్ పెంపు కోసం కేంద్ర మంత్రులు, అధికారులు, రాష్ట్రపతి, ప్రధానమంత్రి తదితరులకు అనేకసార్లు వినతిపత్రాలు సమర్పించినా, ఢిల్లీ, వారణాసి, కోల్‌కతా వంటి ప్రాంతాల్లో ధర్నాలు నిర్వహించినా ఫలితం కనిపించలేదు. అనేక మంది పెన్షన్ పెంపు ఆశతోనే జీవితాలను ముగిస్తున్నారు. దేశ అభివృద్ధికి తమ చెమట, రక్తం ధారపోసిన బొగ్గు ఉద్యోగుల పట్ల కేంద్ర ప్రభుత్వం మానవత్వంతో స్పందించి, కోల్ మైన్స్ పెన్షన్ 1998 పథకాన్ని వెంటనే సవరించి పెన్షన్ పెంచాలని ప్రధానమంత్రిని వినమ్రంగా కోరుతున్నాం. అలాగే ఈ సమస్యను నిరంతరం పార్లమెంట్‌లో ప్రస్తావిస్తున్న వంశీకృష్ణకు కృతజ్ఞతలు..

ప్రధాని పొదుపు ప్రవచనం

కేంద్రంలో బీజేపీ నేతృత్వంలోని ప్రధాని నరేంద్రమోదీ పాలన అంతా పైన పటారం, లోన లొటారమేనని తేలిపోయింది. విశ్వగురు, వికసిత్ భారత్‌గా దేశాన్ని మోదీ తీర్చిదిద్దుతున్నారని, స్వతంత్ర భారతంలోనే మోదీ పాలన స్వర్ణయుగమని బీజేపీ బృందాలు విశేషణాలు జోడించి మరీ భజనలు చేశాయి. కానీ ఇప్పుడు అసలు రంగు బయటపడింది. సాక్షాత్తు మోదీనే తన గాలిబుదగను తానే పేల్చుకున్నారు. దేశం చాలా క్లిష్ట పరిస్థితుల్లో కొట్టుమిట్టాడుతున్నదని చేతులెత్తేశారు. ఆర్థికం అదుపు తప్పిందని చెప్పేశారు. మోదీ తెలంగాణకు వస్తున్నారు, వరాలు ఇస్తారంటూ గల్లీ బీజేపీ లీడర్లు ఎప్పటిలాగే హడావుడి చేశారు. ఇంతకుముందు వచ్చినప్పుడు కూడా రాష్ట్రానికి ఇచ్చిన వరాలో, వరహాలో ఏమీ లేకపోయినా.. ప్రచారం మీద బతికే అలవాటు వారిది. తీరా పరేడ్ గ్రౌండ్స్‌కు వచ్చి ప్రసంగ కవాతు చేసిన మోదీ పీచే ముడ్ అంటూ అటు బీజేపీ శ్రేణులను, ఇటు జనాలను ఉలిక్కిపడేలా చేశారు. దేశం పరిస్థితేం బాగాలేదని, ప్రజలు విలాసాలు తగ్గించుకోవాలని, దుబారా ఖర్చు పెట్టకూడదని సుద్దులు చెప్పారు. తెలంగాణకు ఏవో పైసలిచ్చి పోతారని అనుకుంటే పైజామాలో రెండు జేబులు తెరిచి తూచ్ అన్నారు. సరే, దేశం ఆర్థికంగా అధ్వానంగా ఉన్నది. సంక్షోభంలో కూడా చిక్కుకున్నది. మరి ప్రధాని అయిన మోదీ, ఎలా గట్టెక్కిస్తారో చెప్పాలి కదా! కానీ ఆ బాధ్యతను కూడా ప్రజల భుజాలపై పడేశారు. నిండుకున్న దేశ ఖజానా నిండుకుండలా తయారయ్యేందుకు కొన్ని చిట్కాలు చెప్పారు. ఏడాదిపాటు ప్రజలు విదేశీ ప్రయాణాలు తగ్గించుకోవాలని, ఫంక్షన్లకు బంగారం కొనుగోలు చేయవద్దని, పెట్రోల్, డీజిల్ వాడకం తగ్గించుకోవాలని, సొంత వాహనాలు వదిలిపెట్టి మెట్రో, ఆర్టీసీ వంటి ప్రజారవాణాను ఆశ్రయించాలని నొక్కి వక్కాణించారు. కానీ వ్యక్తిగత వాహనాలను తగ్గించుకొంటే, జనమంతా ప్రయాణించేందుకు సరిపడా ప్రజారవాణా వ్యవస్థ ఉన్నదో లేదో మోదీకి తెలుసా? యూరియా వాడకం కూడా తగ్గించాలని రైతులకు కూడా సలహా ఇచ్చారు. విదేశీటూర్లు, డెస్టినేషన్ వెడ్డింగ్‌ల మోజును వదిలిపెట్టాలని ప్రధాని సెలవిచ్చారు. విదేశీ ప్రయాణాలు, డెస్టినేషన్ వెడ్డింగ్‌లు, బంగారం కొనుగోళ్లు ఎంత మంది ప్రజలు చేస్తున్నారు? ఇప్పటికే యూరియా కొరతతో అన్నదాతలు అరిగోస పడుతున్నారు. ఇప్పుడు ఇంకా కోత పెట్టాలంటే రైతులు నట్టేట మునగాలా? ఆఖరికి వంట నూనె వాడకం కూడా తగ్గించుకోవాలని చెప్పారు. సరుకుల లిస్ట్ నుంచి విదేశాల నుంచి దిగుమతి అయ్యే వస్తువులను తొలగించాలని చెప్పుకొచ్చారు. అంటే వ్యాపార సంస్థలకు అంతా దోచిపెట్టగా పాలకుల అసమర్థతతో కుదేలైన ఆర్థిక రంగాన్ని ఇప్పుడు ప్రజలు కడుపులు కట్టుకొని నిలబెట్టాలన్నమాట. అదే దేశభక్తి అంట, ఇదొక ఎమోషనల్ బ్లాక్ మెయిలింగ్ అని ఎవరైనా అనుకోవడంలో ఏమైనా తప్పువుతుందా? దేశ ఆర్థిక పరిస్థితిపై ప్రధాని నరేంద్రమోదీ నిస్సహాయతను ప్రదర్శించడానికి కారణాలు ఏమై ఉంటాయి? 12 ఏండ్ల బీజేపీ పాలనలో దేశం ఆర్థిక రంగంలో విధ్వంసానికి గురైంది. రెండు వ్యాపార దిగ్గజాలకు దేశాన్ని దోచిపెట్టగా ఇప్పుడు ఖజానా ఖాళీ అయింది. ఇదే అసలు కారణం. విదేశీ వస్తువులను దిగుమతి చేసుకోవాలంటే డాలర్ రూపంలో చెల్లింపులు చేయాల్సి ఉంటుంది. కానీ పెద్దనోట్ల రద్దు నిర్ణయం దేశ ఆర్థిక వ్యవస్థలో భారీ కుదుపునకు కారణమైంది. 2014లో బీజేపీ అధికారంలోకి వచ్చినప్పుడు డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ రూ.60 కాగా, 2026 నాటికి రూ.94కు చేరింది. దేశంలో వృద్ధి రేటు 2014లో 7.41శాతం ఉంటే, 2026లో 6.5గా నడుస్తున్నది. ఇలా ఏ రంగం తీసుకున్నా పతనావస్థనే కనిపిస్తున్నది. 2014లో నాటి ఎన్నికల ప్రచారంలో మోదీ మాట్లాడిన మాటలు ఇప్పుడు చూస్తే నవ్వుకోని జనాలు ఉండరు. ఇంత జరుగుతున్నా బీజేపీ పాలనలో భారత్ ప్రపంచ శక్తిగా, విశ్వగురుగా అవతరించిందంటూ కమలం పార్టీ ప్రచారకులు ఊదరగొట్టారు.

వంటగ్యాస్, బియ్యం అక్రమ రవాణా, పెట్రోల్ నిల్వలపై నిఘా ఉంచాలి

మొదటి పేజి తరువాయి

మంత్రి నాదెండ్ల మనోహర్ అధికారులను ఆదేశించారు. విజయవాడ నుంచి జిల్లాల పౌర సరఫరాల అధికారులతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. పర్యవేక్షణాలోపంపై మంత్రి ఆగ్రహం: గ్యాస్ సరఫరా, పీడీఎస్ బియ్యం అక్రమ రవాణా నిరోధం, పెట్రోల్ బంకుల పర్యవేక్షణ వంటి కీలక అంశాలపై దిశానిర్దేశం చేశారు. కొన్ని జిల్లాల్లో గ్యాస్ బుకింగ్ చేసినా డెలివరీలో తీవ్ర జాప్యం జరుగుతోందని, ముఖ్యంగా పశ్చిమ గోదావరి, ఏలూరు, అనకాపల్లి, విశాఖపట్నం, గుంటూరు జిల్లాల్లో బ్యాక్‌లాగ్స్ అధికంగా ఉన్నాయని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సరిపడా నిల్వలు ఉన్నప్పటికీ, క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ లోపం వల్లే ఈ పరిస్థితి ఏర్పడిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కొన్ని చోట్ల 5 వేలకు పైగా బుకింగ్స్ పెండింగ్‌లో ఉండటంపై అసహనం వ్యక్తం చేస్తూ, బాధ్యులైన డిస్ట్రిబ్యూటర్లపై అవసరమైతే సస్పెన్షన్ వేటు వేయాలని ఆదేశించారు. అక్రమ రవాణాపై పీడీ యాక్టు: గ్యాస్ బుక్ చేసిన 4 నుంచి 5 రోజుల్లోనే



వినియోగదారుడి ఇంటికి సిలిండర్ చేరేలా యంత్రాంగం పనిచేయాలన్నారు. రేషన్ బియ్యం అక్రమ రవాణాను అరికట్టేందుకు ప్రతి జిల్లాలో ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ బృందాలను ఏర్పాటు చేయాలని మంత్రి సూచించారు. గోదాములు, రేషన్ దుకాణాల నుంచే బియ్యం పక్కదారి పడుతున్నట్లు సమాచారం ఉందని, అక్రమాలకు పాల్పడే డీలర్లు, ఎంఎల్ఎస్ పాయింట్ల ఇన్‌చార్జిలపై కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. కేవలం 6ఏ కేసులు మాత్రమే కాకుండా, పోలీసు శాఖతో సమన్వయం చేసుకొని అక్రమ రవాణా మాఫియాపై పీడీ యాక్టు నమోదు చేయాలని ఆదేశించారు. సమగ్ర నివేదిక ఇవ్వాలని ఆదేశం: పెట్రోల్ బంకుల వద్ద కృత్రిమ కొరత సృష్టించకుండా నిత్యం తనిఖీలు నిర్వహించాలని మంత్రి అధికారులకు సూచించారు. బంకుల్లో నిల్వలు ఉన్నాయని తెలిపేలా ఫ్లెక్సీలు ఏర్పాటు చేయించి ప్రజల్లో ధైర్యం నింపాలని అన్నారు. బల్క్ అమ్మకాలు, అక్రమ లావాదేవీలపై నిఘా ఉంచాలని, సోషల్ మీడియాలో వదంతులు వ్యాప్తి చేసే వారిపై పోలీసుల సాయంతో చర్యలు తీసుకోవాలని చెప్పారు. కొన్ని జిల్లాల్లో నాణ్యత లేని సరుకులు సరఫరా అవుతున్నట్లు ఫిర్యాదులు వస్తున్నాయని, వాటిపై సమగ్ర నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో పౌర సరఫరాల శాఖ కమిషనర్ కన్నబాబు తదితరులు పాల్గొన్నారు.

బండి సంజయ్ కుమారుడు దేశం దాటి పోకుండా లుకౌట్ నోటీసులు జారీ చేయాలి

మొదటి పేజి తరువాయి

బాధితురాలి జీవితాన్ని దెబ్బతీసేలా వీడియోలు పోస్ట్ చేసిన వారిని అరెస్ట్ చేయాలని, ఆ అకౌంట్లను బ్లాక్ చేయాలని కోరారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా కోసం సీఎం రేవంత్ రెడ్డి కేంద్రానికి లేఖ రాయాలని కవిత అన్నారు. ఇప్పటివరకు ఆయన ఈ ప్రాజెక్టును ఒక్కసారి కూడా సందర్శించకపోవడం ఏమిటని ఆమె ఆక్షేపించారు. ఏపీ సీఎం చంద్రబాబు పోలవరం కోసం కేంద్రంపై ఒత్తిడి తెస్తున్నారని, కానీ తెలంగాణ ప్రభుత్వం నీటి వనరుల



వినియోగంలో విఫలమవుతోందని విమర్శించారు. తెలంగాణ రక్షణ సేన అధికారంలోకి వస్తే వాటర్ కమిషన్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. కులగణనలో ఓబీసీ కాలమ్ తప్పనిసరిగా ఉండాలని, బీసీలకు 50 శాతం రిజర్వేషన్ల సాధన కోసం దేశవ్యాప్తంగా పోరాడతామని కవిత తెలిపారు. నీట్ పేపర్ లీక్ గురించి ఆమె మాట్లాడుతూ... జాతీయ స్థాయి పరీక్షల పేపర్ లీక్ ఘటనలను కేంద్రం సీరియస్‌గా తీసుకోవాలని, విద్యార్థుల జీవితాలతో ఆడుకోవద్దని హెచ్చరించారు. తెలంగాణలో ఉన్న రాజకీయ శూన్యతను భర్తీ చేయడానికే తమ పార్టీ పుట్టిందని ఆమె ఈ సందర్భంగా పేర్కొన్నారు.

అమరావతిలో భారీ మెడికల్ ప్రాజెక్టు.. బొల్లినేని కాలేజీకి సీఎం చంద్రబాబు శంకుస్థాపన

మొదటి పేజి తరువాయి

అమరావతి : ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిని ప్రపంచస్థాయి వైద్య, నైపుణ్యాభివృద్ధి కేంద్రంగా తీర్చిదిద్దే బృహత్ ప్రణాళికకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా, నిడమర్రులో "బొల్లినేని ఇనిస్టిట్యూట్ ఆఫ్ స్కిల్, ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్" (బొల్లినేని మెడికల్ కాలేజీ అండ్ స్కిల్ డెవలప్‌మెంట్ యూనివర్సిటీ) నిర్మాణానికి ముఖ్యమంత్రి చంద్రబాబు బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, ఎంపీ గంటి హరీష్, రాష్ట్ర మంత్రి పయ్యావుల కేశవ్, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో సీఎం చంద్రబాబు మాట్లాడుతూ, రాష్ట్ర సమగ్రాభివృద్ధిపై తన దార్శనికతను, ప్రభుత్వ ప్రణాళికలను ఆవిష్కరించారు. చిన్న స్థాయిలో ప్రారంభమైన కిమ్స్ ఆస్పత్రి ఇప్పుడు రూ.30 వేల కోట్ల సంస్థగా ఎదిగిన విషయాన్ని గుర్తుచేస్తూ, పారిశ్రామికవేత్తలు ముందుకు వస్తేనే రాష్ట్రానికి, దేశానికి సంపద సృష్టి సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. అమరావతి అభివృద్ధికి అనేకమంది పారిశ్రామికవేత్తలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

గడువులతో కూడిన జవాబుదారీతనం

"గతంలో రాష్ట్రంలో 23 నెలల పాటు విధ్వంసం, అరాచకం చూశాను. అలాంటి పాలన నా జీవితంలో చూడలేదు. ఇప్పుడు శంకుస్థాపనలతో ఆగిపోకుండా, నిర్దేశిత గడువులోగా ప్రాజెక్టులు పూర్తి చేసి ప్రారంభోత్సవాలు కూడా జరుపుకోవాలి" అని చంద్రబాబు అన్నారు. ఈ మెడికల్ కాలేజీ, యూనివర్సిటీ నిర్మాణం 2027 నాటికి పూర్తి కావాలని ఆకాంక్షించారు. ఇటీవలే శంకుస్థాపన చేసిన గూగుల్ క్యాంపస్‌ను 2028 ఆగస్టుకు, ఆర్సెలార్ మిట్టల్ ప్లాంట్ మొదటి దశను 2028 డిసెంబరుకు పూర్తి చేయాలని ఆదేశాలిచ్చినట్లు తెలిపారు. "అనుమతులు ఆటోపైలట్ మోడ్‌లో ఇచ్చే బాధ్యత మాది. నిర్మాణాలు పూర్తి చేసి కార్యకలాపాలు ప్రారంభించే బాధ్యత పారిశ్రామికవేత్తలది" అని భరోసా ఇచ్చారు.

బొల్లినేని ప్రాజెక్టు వివరాలు

మొత్తం 25 ఎకరాల్లో ఈ ప్రాజెక్టు రూపుదిద్దుకోనుంది. ఇందులో 23 ఎకరాల్లో మెడికల్ కాలేజీ, 2 ఎకరాల్లో స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు కానుంది. 500 పడకల సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి, 250 మెడికల్ సీట్లు, 1000 నాన్-మెడికల్ సీట్లు, మరో 1000 మందికి శిక్షణ ఇవ్వనున్నారు. తద్వారా లక్ష మందికి నైపుణ్యం అందించి, ప్రపంచవ్యాప్తంగా వైద్యులు, నర్సులు, పారామెడికల్ సిబ్బందికి ఉన్న డిమాండ్‌ను తీర్చాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. "ప్రపంచంలో ప్రతి ముగ్గురు వైద్య సిబ్బందిలో ఒకరికి అమరావతిలోనే శిక్షణ ఇచ్చే స్థాయికి ఈ సంస్థ ఎదగాలి," అని సీఎం ఆకాంక్షించారు.

రాష్ట్ర సమగ్ర అభివృద్ధి ప్రణాళిక

ముఖ్యమంత్రి తన ప్రసంగంలో రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల అభివృద్ధికి సంబంధించిన ప్రణాళికలను వివరించారు. టెక్నాలజీ: దేశంలోనే తొలి క్వాంటం కంప్యూటర్‌ను ఈ ఏడాది డిసెంబరు నాటికి అమరావతిలో ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. పరిశ్రమలు: రాయలసీమలో ఈ నెల 15న ఫైటర్ జెట్ పరిశ్రమకు శంకుస్థాపన చేయనున్నట్లు, కర్నూలును డ్రోన్ సిటీగా, శ్రీసిటీని ఇండస్ట్రియల్ హబ్‌గా అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. నగరాభివృద్ధి: అమరావతితో పాటు విశాఖను కూడా విశ్వనగరంగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. హరిత ఇంధనం: విదేశాలపై ఆధారపడకుండా, ప్రతి ఇంటిపైనా సోలార్ రూఫ్‌టాప్‌లతో విద్యుత్ ఉత్పత్తి చేసుకునేలా



కార్యాచరణ రూపొందిస్తున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వం ప్రజలపై మోపిన రూ.32 వేల కోట్ల విద్యుత్ భారాన్ని తగ్గించామని, ఛార్జీలు పెంచకుండా తగ్గిస్తున్నామని పేర్కొన్నారు. ఆరోగ్య రంగం: రాష్ట్ర బడ్జెట్‌లో వైద్యారోగ్యశాఖకు రూ.20 వేల కోట్లు కేటాయించామని, సంజీవని ద్వారా డిజిటల్ వైద్య సేవలు అందిస్తామని చెప్పారు. రాజధాని కోసం భూములు ఇచ్చిన రైతుల త్యాగాన్ని స్మరించుకున్న చంద్రబాబు, వారి భవిష్యత్తుకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అమరావతిని భవిష్యత్ నగరంగా నిర్మించి, రాష్ట్ర యువతకు లక్షల ఉద్యోగాలు కల్పించడమే తన ఆలోచన అని స్పష్టం చేశారు.

కేరళ టు లక్షద్వీప్ 'సీప్లేన్' సర్వీస్- ట్రయల్ రన్ సక్సెస్

మొదటి పేజి తరువాయి

వివిధ ద్వీపాల మధ్య శాశ్వత, ప్రత్యక్ష సీప్లేన్ సర్వీసుల అనుసంధానానికి పునాది వేయడమే. ఈ మిషన్ కోసం స్కైహాప్ ఏవియేషన్ లిమిటెడ్ యాజమాన్యంలోని ఇరవై సీట్ల ట్విన్ ఓటర్ సీప్లేన్‌ను ఉపయోగించారు. ఈ విమానం నీటిపైనా, భూమిపైనా ల్యాండింగ్, టేకాఫ్ అయ్యే సామర్థ్యాన్ని కలిగి ఉంది. మొత్తం మూడు రోజుల (మే 13 నుంచి ప్రారంభం) పాటు 12 ట్రయల్ రన్స్ జరగనున్నాయి. ఈ ప్రయోగాలు ప్రధానంగా రెండు మార్గాలలో జరుగుతాయి. మొదటి మార్గం కొచ్చి- అగట్టి- కల్పేని- కవరట్టిలను కలుపుతుంది. రెండో మార్గం కొచ్చి- కదమత్- కిల్తాన్- అగట్టిని కలుపుతుంది. ఈ మార్గాలు లక్షద్వీప్‌లోని వివిధ ద్వీపాలకు ప్రయాణ సమయాన్ని తగ్గించడంలో, మరిన్ని ద్వీపాలను విమాన సేవల పరిధిలోకి తీసుకురావడంలో సహాయపడతాయని అధికారులు భావిస్తున్నారు.

కార్యకలాపాలను పర్యవేక్షిస్తున్న సీఐఏఎల్

డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ), లక్షద్వీప్ అధికారులు, ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియాతో సహకారంతో కొచ్చి ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు లిమిటెడ్ (సీఐఏఎల్) ఈ సీప్లేన్ ట్రయల్ రన్స్ కార్యకలాపాలను సమన్వయం చేస్తోంది. సీఐఏఎల్ గ్రౌండ్ హ్యాండ్లింగ్, భద్రతా ఏర్పాట్లు, ఇతర సాంకేతిక సహాయాన్ని



అందిస్తోంది.

టూరిజానికి మేలు

కాగా, ఈ సీప్లేన్ ప్రాజెక్ట్ లక్షద్వీప్ సమగ్ర అభివృద్ధిపై గణనీయమైన ప్రభావాన్ని చూపుతుందని అధికారులు భావిస్తున్నారు. కేరళ, లక్షద్వీప్ మధ్య ప్రయాణ సమయాన్ని గణనీయంగా తగ్గించడం ద్వారా ఈ సేవ పర్యాటక రంగాన్ని పునరుజ్జీవింపజేస్తుందని యోచిస్తున్నారు. అలాగే వైద్య అత్యవసర పరిస్థితులలో ద్వీపవాసులు కొచ్చికి వచ్చేందుకు వేగవంతమైన రవాణాను అందిస్తుందని అభిప్రాయపడుతున్నారు. ఈ సీప్లేన్ ప్రాజెక్టు ఆర్థికాభివృద్ధికి కూడా మార్గం సుగమం చేస్తుందని భావిస్తున్నారు. ఈ మెరుగైన రవాణా అనుసంధానం స్థానిక వ్యాపారాలను బలోపేతం చేస్తుందని, అలాగే కొత్త ఉపాధి అవకాశాలను సృష్టిస్తుందని చెబుతున్నారు.

ఇదొక కీలక ముందడుగు : సీఐఏఎల్

కేరళ, లక్షద్వీప్‌ల మధ్య సంబంధాలను బలోపేతం చేయడానికి, అలాగే ఒక సుస్థిర రవాణా వ్యవస్థను నిర్మించడానికి ఈ ప్రయోగాత్మక సేవను కొచ్చి ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు లిమిటెడ్ ఒక కీలకమైన ముందడుగుగా పరిగణిస్తోంది. ఈ ట్రయల్ రన్స్ విజయవంతమైతే భవిష్యత్తులో ఈ ప్రాంతంలో మరింత విస్తృతమైన సీప్లేన్ సేవలు ప్రారంభమయ్యే అవకాశం ఉంది. కొచ్చి నుంచి లక్షద్వీప్‌కు నడిచే షిప్‌ల సంఖ్య తగ్గడంతో ఆ దీవుల్లో నివసించే ప్రజలు తీవ్రమైన ప్రయాణ సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నారు. మిగతా ట్రయల్ రన్స్ సక్సెస్ అయి సీప్లేన్ సేవలు అందుబాటులోకి వస్తే లక్షద్వీప్ వాసులకు రవాణా సమస్యలు తీరిపోనున్నాయి. దీంతో ఆ ద్వీపవాసులకు భారీ ఊరట లభించనుంది.

మొదటి సీప్లేన్ సర్వీస్ ఎక్కడంటే?

దేశంలో మొట్టమొదటి సీప్లేన్ సర్వీస్ గుజరాత్‌లో 2020లో ప్రారంభమైంది. సబర్మతి నదిలో ఏర్పాటు చేసిన సీప్లేన్ సేవలను సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా అదే ఏడాది అక్టోబర్ 31న ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించారు. అనంతరం నర్మదా నదిపై ఏర్పాటైన సర్దార్ సరోవర్ ప్రాజెక్టు వద్ద నిర్వహించే జాతీయ ఐక్యతా పరేడ్‌లో పాల్గొన్నారు. పర్యాటకానికి మరింత ప

ఆంధ్ర జనసాడు

గురువారం-14 - మే - 2026

సంపాదకీయం

దక్షిణాపథంలో బీజేపీ జైత్రయాత్ర ఎప్పుడు?

కోల్‌కతాలోని బ్రిగేడ్ పరేడ్ గ్రౌండ్‌లో కొన్ని దశాబ్దాల పాటు ఎర్ర కెరటాలు ప్రతి ఏటా ఉప్పొంగేవి. కానీ ఈ మే 9న కాషాయ అలలు పరవళ్లు తొక్కాయి. ప్రధానమంత్రి మోదీ, వేలాది ప్రజల సమక్షంలో సువేందు అధికారి బీజేపీ తొలి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. సరిగ్గా ఒక రోజు తర్వాత ఆదివారంనాడు దక్షిణాదిన చెన్నైలో జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో సినీనటుడు చంద్రశేఖరన్ జోసెఫ్ విజయ్ జాతీయ ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ సమక్షంలో తమిళనాడు 9వ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. విజయ్ పట్టాభిషేకానికీ అంతే భారీ సంఖ్యలో ప్రజలు హాజరయ్యారు. హిందీ మాట్లాడే రాష్ట్రాల్లో బలంగా వేళ్లూనుకుని, పశ్చిమాన గుజరాత్, మహారాష్ట్రల్లో, ఈశాన్య రాష్ట్రాలైన అసోం, అరుణాచల్ ప్రదేశ్, మణిపూర్, త్రిపురలో, తూర్పు, కోస్తా ప్రాంతంలో తొలుత ఒడిషా, ఇప్పుడు బెంగాల్‌లో విస్తరించిన భారతీయ జనతా పార్టీ దక్షిణాదిలో అడుగుపెట్టడం అంత సులభం కాదని ఈ పరిణామం స్పష్టం చేస్తోంది. అటు సువేందు అధికారి, ఇటు జోసెఫ్ విజయ్ ఈ పరిణామాలకు ప్రతిఫలనాల్లా కనిపిస్తున్నారు. ఈ రెండు ఘట్టాలు భారత దేశ ప్రజల ఆలోచనా దృక్పథంలో రెండు భిన్న కోణాలను ప్రతిబింబిస్తున్నాయా? బెంగాల్‌లో సువేందు అధికారి పక్కన నిలబడిన నరేంద్రమోదీ ఇప్పుడు దక్షిణాదిలో విస్తరించేందుకు ఉవ్విళ్లూరుతుంటే, కేరళలో విజయం సాధించి, జోసెఫ్ విజయ్ పక్కన నిలబడ్డ రాహుల్‌గాంధీ ఉత్తరాదిలో పూర్వవైభవాన్ని సంతరించుకునేందుకు ఎన్ని యత్నాలు చేసినా ఫలితాలు సాధించలేకపోతున్నారు. ఒకప్పుడు కాంగ్రెస్‌ను ప్రతిఘటించిన దక్షిణాది రాష్ట్రాలు బీజేపీని ఏమంత ఆహ్వానించలేదు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు రాష్ట్రాల్లో బీజేపీ ప్రవేశించేందుకు చేయని ప్రయత్నం లేదు. అమలు చేయని ప్రయోగం అంటూ లేదు. ఏపీలో తెలుగుదేశం ఆధిపత్యాన్ని అంగీకరించిన బీజేపీ కర్ణాటకలో ఉన్న అధికారాన్ని కోల్పోయి, మళ్లీ పట్టుకోసం నానా యత్నాలు చేస్తోంది. తమిళనాడులో స్వంతంగా బలపడడం కష్టమని గ్రహించిన తర్వాత మళ్లీ అన్నాడీఎంకేతో చేతులు కలపక తప్పలేదు. కేరళలో ఈ అసెంబ్లీ ఎన్నికల్లో మొదటిసారి 3 సీట్లు సాధించిన బీజేపీ ఓట్ల శాతం మాత్రం గతంతో పోలిస్తే ఏమంత పెరగలేదు. కేరళ, తమిళనాడులో బీజేపీ ప్రవేశించడం సుదూర స్వప్నమైతే అవకాశం ఉన్న రాష్ట్రాలు కర్ణాటక, తెలంగాణ మాత్రమే. అందుకే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అయిదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు వెలువడిన వెంటనే ఈ రెండు రాష్ట్రాల్లో పర్యటించారు. అయితే కర్ణాటక, తెలంగాణల్లో మోదీ పర్యటన భిన్న రీతుల్లో సాగింది. కర్ణాటకలో జాతీయవాద రాజకీయాలవైపు ప్రజలు మొగ్గుచూపుతున్నారని, త్వరలో కాషాయ ప్రభంజనం ఆ రాష్ట్రంలో వీస్తుందని చెప్పిన మోదీ తెలంగాణలో మాత్రం ఆ విశ్వాసాన్ని ప్రకటించలేదు. 1984లో దేశ వ్యాప్తంగా కేవలం బీజేపీ గెలుచుకున్న రెండు స్థానాల్లో ఒకటి గుజరాత్‌లోని మెహసానా కాగా, రెండవది తెలంగాణలో హన్మకొండ. ఇప్పుడు గుజరాత్‌తో పాటు దేశంలోని అనేక రాష్ట్రాల్లో బీజేపీ అధికారంలోకి రాగా, తెలంగాణలో మాత్రం అనుకున్నంతమేరకు విస్తరించలేకపోతోంది. ఈ విషయాన్ని స్వయంగా మోదీయే రాష్ట్ర నేతల దగ్గర ప్రస్తావించి వారిని విమర్శించారు. బండి సంజయ్ అధ్యక్షుడుగా ఉన్నప్పుడు బీజేపీ కేడర్‌లో కొంత ఊపు వచ్చింది కాని ఆ తర్వాత ఆ ఉత్సాహం క్రమంగా నీరుకారిపోయింది. సంఘ్ పరివార్ సంస్థలైతే హిందూత్వ దిశగా ప్రజల్ని మళ్లించగలవు కాని రాజకీయంగా ప్రజల్లో కదలిక తేవాల్సింది బీజేపీ నేతలే. మోదీ తాజా పర్యటనలో బీజేపీ నేతలకు బహిరంగంగా ఎలాంటి దిశానిర్దేశం చేయలేదు. ఉత్తరాది, బెంగాల్‌లో అవలంబించిన పద్ధతులు దక్షిణాదిన పనిచేయవని ఆయనకు తెలుసు. అయితే తెలంగాణకు సంబంధించి మోదీ వద్ద ఏదో వ్యూహమే ఉన్నట్లు ఆయన మాటలు, సమావేశాలు అనుమానాలు కలిగిస్తున్నాయి. అదేమిటో కాలమే చెబుతుంది. బెంగాల్‌లో బీజేపీ విజయంతో మమతా బెనర్జీ తర్వాత కమలనాథులను ఢీకొనగల శక్తులంతా ఒక్కొక్కరూ మాయవుతున్నట్లు కనిపిస్తోంది. అదే సమయంలో జాతీయ పార్టీ కాంగ్రెస్ అయినా కనీసం బీజేపీని ఢీకొనగలదా అన్న ప్రశ్న తలెత్తుతోంది. బీజేపీకి వ్యతిరేకంగా ప్రతిపక్షాలను ఐక్యం చేసేందుకు ప్రయత్నించిన నాయకులు అందరూ ఒక్కొక్కరూ కుప్పకూలిపోయారు. నితీశ్‌కుమార్, మమతా బెనర్జీ, ఎంకే స్టాలిన్, కేసీఆర్, శరద్‌పవార్, కేజ్రీవాల్, ఉద్ధవ్ ఠాక్రే అందరూ మోదీని వ్యతిరేకించి ప్రతిపక్షాలను ఏకం చేయాలనుకున్నవారే. 2023లో ప్రతిపక్షాలను ఏకం చేసేందుకు తీవ్ర యత్నాలు చేసిన నితీశ్ తర్వాత అధికారం కోసం బీజేపీ వైపు మళ్లి, ఇప్పుడు బీజేపీకే అధికారాన్ని వదులుకున్నారు. దేశంలో ప్రత్యామ్నాయ రాజకీయాలు చేయగలిగిన నేతల నందరినీ మోదీ చతుర్విధోపాయాలు ఉపయోగించి పక్కకు తప్పించారు. వీరెవరూ జాతీయ స్థాయిలో ఇప్పుడు మోదీని ఎదుర్కోగలిగేందుకు చేయగలిగింది ఏమీ లేకపోగా, రాష్ట్ర స్థాయిలో మనుగడకు పోరాడాల్సిన పరిస్థితి ఏర్పడింది. మహారాష్ట్రలో శివసేన, ఎన్‌సీపీని చీల్చి ప్రాబల్యం సంపాదించిన బీజేపీ ఆమ్ ఆద్మీ పార్టీలో కూడా తిరుగుబాటును ప్రేరేపించింది. తమిళనాడులో కొత్త శక్తి ఆవిర్భవించినప్పటికీ లోక్‌సభ ఎన్నికలు జరిగే వరకు ఈ శక్తి తన బలం ఎంతమేరకు పుంజుకుంటుందో ఇప్పుడే చెప్పలేం. వామపక్షాలకు ఉన్న ఏకైక ప్రభుత్వం ఇప్పుడు కాంగ్రెస్ వశమైంది. పార్లమెంటులో వామపక్షాల ఉనికి క్రమంగా క్షీణించిపోతోంది. ప్రాంతీయ పార్టీలు, వామపక్షాలు బలహీనపడంతో బీజేపీని కాంగ్రెస్ మాత్రమే ఒంటరిగా ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. బహుశా బీజేపీ కూడా అదే కోరుకుంటుందేమో. బీజేపీ వ్యతిరేక రాజకీయాలు బలహీనపడడమో, ఆవశ్యకత కోల్పోవడమో స్పష్టంగా కనపడుతోంది. అది నాయకత్వస్థాయిలోనూ,

సంధి కుదురుతుందా... పోటీ పెరుగుతుందా?



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్‌ల మధ్య బీజింగ్‌లో జరగనున్న సమావేశం రెండు దేశాల మధ్య సహకార వృద్ధికి నాంది పలుకుతుందా లేదా పరస్పర పోటీనీ, వైరుధ్యాలనూ మరింత పెంచుతుందా అనేది కీలక ప్రశ్న! వాస్తవానికి మార్చి చివరి వారం లేదా ఏప్రిల్ మొదటి వారంలో జరగాల్సిన ఈ సమావేశం ఇరాన్ యుద్ధం కారణంగా ఈ వారానికి వాయిదా పడింది. ఒక అమెరికా అధ్యక్షుడు చైనాను సందర్శించి దాదాపు తొమ్మిదేళ్లు అవుతోంది. అందువల్ల ట్రంప్ పర్యటన ప్రాధాన్యం సంతరించుకుంది. ట్రంప్ మొదటిసారి అమెరికా అధ్యక్ష పదవిని నిర్వహించిన రోజులతో పోలిస్తే, రెండో పదవీకాలంలో ఆయన తీసుకుంటున్న కఠిన నిర్ణయాలను, చేస్తున్న విమర్శలను ఎదుర్కోవడానికి ఇప్పుడు చైనా సిద్ధంగా ఉంది. ట్రంప్, జిన్‌పింగ్‌లు ఇప్పటివరకు అధికార పర్యటనలు, వివిధ అంతర్జాతీయ కార్యక్రమాల సందర్భంగా ఆరుసార్లు భేటీ అయ్యారు. ట్రంప్, ఆయన దౌత్య వ్యూహాలపై ఇప్పుడు చైనా నాయకులకు స్పష్టమైన అవగాహన ఉంది. ఈ ఏడాది చైనా 'ఎపెక్'(ఆసియా-పసిఫిక్ ఆర్థిక సహకార సంస్థ)కు అధ్యక్షత వహిస్తుంటే, అమెరికా 'జీ20'కి సారథ్యం వహిస్తోంది. కాబట్టి రెండు దేశాల విధానకర్తలు తరచూ ఒకరి రాజధానులను మరొకరు సందర్శించనున్నారు.

ఇరాన్ నుంచి తైవాన్ వరకు...

ట్రంప్-జిన్‌పింగ్ చర్చల్లో ఇరాన్ అంశం ప్రధానంగా చర్చకు రావొచ్చు. చైనా నిరుడు సుమారు 80శాతం ఇరాన్ చమురును బాగా తక్కువ ధరలకు కొనుగోలు చేసింది. ప్రస్తుతం ఆ సరఫరాలు తగ్గడం చైనా ఆర్థిక వ్యవస్థపై ప్రతికూల ప్రభావాన్ని చూపుతోంది. అదే సమయంలో ఇరాన్ యుద్ధం చైనాకు ఊహించని బలాన్ని కూడా ఇచ్చింది. అమెరికా, ఇరాన్ మధ్య శాంతి చర్చలకు పాకిస్థాన్ సహకరిస్తున్న సంగతి తెలిసిందే. ఇరాన్‌తో చర్చల్లో పాకిస్థాన్‌కు ఏవైనా ఆటంకాలు ఎదురైతే సాయంకోసం బీజింగ్ వైపు చూస్తోంది. చైనాకు ఇరాన్‌తో సన్నిహిత ఆర్థిక, రాజకీయ సంబంధాలున్నాయి. కాబట్టి టెహ్రాన్ విధానాలను బీజింగ్ ప్రభావితం చేయగలదు. అయితే, ఇరాన్ యుద్ధ కార్యకలాపాలకు చైనా మద్దతు ఇస్తోందని అమెరికా ఆందోళన చెందుతోంది. చైనా నుంచి ఇరాన్‌కు ఆయుధాలను తీసుకెళ్తున్న ఓడను పట్టుకున్నామని ట్రంప్ ప్రకటించారు. ఇరాన్‌కు గగనతల రక్షణ వ్యవస్థలను సరఫరా చేస్తే చైనా 'పెద్ద సమస్యలను' ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈ నేపథ్యంలో టెహ్రాన్‌కు బీజింగ్ సైనిక మద్దతు కొనసాగిస్తుందా లేదా ఇరాన్‌ను శాంతి చర్చల వైపు మళ్లిస్తుందా అనేది కీలక ప్రశ్న. చైనా ఏ నిర్ణయం తీసుకున్నా అది విస్తృత ప్రభావం చూపుతుంది. చైనా, అమెరికా దేశాధినేతలు చర్చించబోయే మరో ప్రధాన అంశం- తైవాన్ కావచ్చు. తైవాన్‌ను తనలో పూర్తిగా విలీనం చేసుకోవాలన్నది చైనా పట్టుదల. 'తైవాన్ విషయంలో చైనా ఏకపక్ష చర్యలకు దిగరాదు' అనేది అమెరికా విధానం. తైవాన్ స్వాతంత్ర్యాన్ని అమెరికా బహిరంగంగా వ్యతిరేకించాలనీ, ఆయుధ విక్రయాలను నిలిపివేయాలని చైనా కోరుకుంటోంది. అమెరికా చిప్ వ్యాపారాన్ని తైవాన్ 'దొంగిలించింది' అని ట్రంప్ అసంతృప్తి వ్యక్తం చేసినప్పటికీ, తైవాన్‌ను చైనాకు అప్పగించడానికి ఆయన ససేమిరా అనవచ్చు. అయితే, అమెరికా తన వైఖరిని మార్చుకునేలా చేయడానికి చైనా నాయకత్వం అన్ని రకాలుగా ప్రయత్నిస్తుంది. ట్రంప్ నిరుడు చైనాపై సుమారు 145శాతం సుంకాలు మోపారు. దాంతో అమెరికాకు అరుదైన లోహాల ఎగుమతులపై చైనా ఆంక్షలు విధించింది. ఆపై రెండు దేశాలు ఒక మెట్టు కిందకు దిగడంతో తాత్కాలికంగా శాంతి నెలకొంది. తమ ఆర్థిక వృద్ధి మందగించడంతో అమెరికాతో వాణిజ్య యుద్ధాన్ని నివారించాలని చైనా ఆశిస్తోంది. పరస్పరాశ్రిత ఆర్థిక సంబంధాల కోణం చూస్తే చైనాపై భారీగా సుంకాలు విధించడం ట్రంప్ ప్రభుత్వానికీ నష్టదాయకమే. పైగా ఇప్పుడు ఇరాన్ యుద్ధం నేపథ్యంలో ట్రంప్ సర్కారు మళ్లీ వాణిజ్య పోరును ప్రారంభించే అవకాశం తక్కువ. కానీ, అమెరికా వ్యవసాయ ఉత్పత్తులను చైనా పెద్ద మొత్తంలో కొనుగోలు చేయాలని ట్రంప్ ప్రభుత్వం డిమాండ్ చేస్తోంది. చైనా గతంలో అందుకు ఒప్పుకున్నప్పటికీ ఆచరణలో ఆ పని చేయట్లేదు. పౌర విమానాలకోసం బోయింగ్ జెట్ ఇంజిన్లు, ఇతర ఇంజినీరింగ్ పరికరాలను కొనాలని కూడా అమెరికా నాయకత్వం పట్టుబట్టవచ్చు. కానీ అది ఎంతవరకు నెరవేరుతుందో చెప్పలేం!

అమెరికాయే అవకాశమిచ్చింది...

చైనాపై నిరంతర ఒత్తిడిని తీసుకురావాలంటే అమెరికాకు ఒక సమగ్ర ప్రాంతీయ ఆర్థిక వ్యూహం అవసరం. కానీ ట్రంప్ పరిపాలనలో అలాంటిదేదీ రూపుదిద్దుకోవడం లేదు. మునుపటి అమెరికా ప్రభుత్వాలు చైనాకు పోటీగా విశాల పసిఫిక్ భాగస్వామ్యం గురించి చర్చించాయి. దానికోసం మిత్రదేశాలతో కలిసి పనిచేయాలని ప్రయత్నించాయి. కానీ, ట్రంప్ మిత్రదేశాలపై కూడా సుంకాలు పెంచడం చైనాకు అనుకూలించింది. తన పొరుగు ప్రాంతంలో ఆర్థికంగా పట్టు పెంచుకోవడానికి చైనాకు అమెరికాయే అవకాశమిచ్చినట్లయింది. 2025లో లక్ష కోట్ల డాలర్లకు పైబడిన వాణిజ్యంతో ఆగ్నేయాసియా దేశాలు చైనాకు అతిపెద్ద వాణిజ్య భాగస్వాములుగా ఉన్నాయి. మరోవైపు డిజిటల్ టెక్నాలజీ రంగంలో చైనా, అమెరికాల మధ్య పోటీ పెరిగిపోతోంది. చైనాకు ఏఐ, సెమీకండక్టర్ చిప్‌ల ఎగుమతిపై అమెరికా ఆంక్షలు విధించింది. ట్రంప్ పర్యటనలో ఈ అధునాతన సాంకేతికతలపై రెండు దేశాలు ఒప్పందానికి వచ్చినా, అది తాత్కాలికమే అవుతుంది. వాస్తవానికి పాశ్చాత్య దేశాలపై సాధ్యమైనంత తక్కువగా ఆధారపడుతూ, సొంత సాంకేతికతలను అభివృద్ధి చేసుకుంటూ నిజమైన అగ్రరాజ్యంగా ఎదగాలనే దీర్ఘకాలిక వ్యూహంతో చైనా దూసుకుపోతోంది. అధికార పర్యటనలను వ్యక్తిగత దౌత్యంగా మార్చే అలవాటు ట్రంప్‌కు ఉంది. ఇది ప్రభుత్వ విధానాలలో ఆకస్మిక మార్పులకు దారితీస్తుంది. మరోవైపు అగ్రరాజ్యంగా ఎదగాలనే తన ఆశయాన్ని చైనా వదులుకోదు. ఏతావాతా ట్రంప్, జిన్‌పింగ్‌ల మధ్య జరగనున్న సమావేశం అంతర్జాతీయ బలాబలాల్లో రానున్న మార్పులకు సంకేతం కానుంది.

అన్నదాతకు అభయహస్తం



ప్రపంచం టెక్నాలజీ పరంగా ఎంత అభివృద్ధి చెందినా.. భూమి తల్లి దయతో రైతన్న పండించిన పంటలే ఆహారం.. గుప్పెడు మట్టిలోంచి పిడికెడు ఆహారాన్ని అందించే రైతన్న దేశానికి పెద్ద కొడుకు లాంటి వాడు.. అగ్గిపెట్టె నుండి విమానాల దాకా ఏ పరిశ్రమలో అయినా తన ఉత్పత్తికి తానే ధర నిర్ణయించుకునే అధికారం ఉత్పత్తిదారులకు ఉంటుంది. కానీ దురదృష్టవశాత్తు ఈ అవకాశం రైతులకు లేదు.. భారతదేశం వంటి వ్యవసాయ ప్రధాన దేశంలో రైతుల ప్రాముఖ్యత అపారమైనది. దేశ జనాభాలో సుమారు 54 శాతం మంది ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా వ్యవసాయంపై ఆధారపడుతున్నారు. వ్యవసాయం కేవలం ఆహార ఉత్పత్తి మాత్రమే కాకుండా, దేశ ఆర్థిక స్థిరత్వం, గ్రామీణ ఉపాధి, పరిశ్రమల అభివృద్ధికి కూడా మూలస్తంభంగా ఉంది. భారతదేశ జీడీపీలో వ్యవసాయ రంగం సుమారు 1518% వరకు వాటా కలిగి ఉంది. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాల్లో 40% కంటే ఎక్కువ వ్యవసాయం ద్వారానే లభిస్తున్నాయి.

రైతులు ఎదుర్కొంటున్న కష్టాలు..

అయితే, రైతుల పరిస్థితి మాత్రం ఆశించినంత స్థిరంగా లేదు. ముఖ్యంగా పంటలకు తగిన కనీస మద్దతు ధర అందకపోవడం వల్ల తమ ఉత్పత్తులను తక్కువ ధరలకు అమ్ముకోవాల్సి వస్తోంది. వాతావరణ మార్పుల ప్రభావంగా ఎండలు, వరదలు వంటి ప్రకృతి విపత్తులు పంటలను తీవ్రంగా దెబ్బతీస్తున్నాయి. దీంతో రైతుల ఆదాయం అస్థిరంగా మారుతోంది. అదనంగా, వ్యవసాయానికి అవసరమైన పెట్టుబడుల కోసం తీసుకున్న రుణాలు పెరుగుతూ ఉండటం రైతులను అప్పుల బారిన పడేలా చేస్తోంది. మధ్యవర్తుల దోపిడీ కారణంగా రైతులకు తగిన లాభం దక్కకపోవడం, సరైన సాగునీటి సౌకర్యాల లేమి వల్ల పంట దిగుబడులు తగ్గిపోవడం, మార్కెట్‌లో ధరల మార్పులు రైతుల భవిష్యత్తును అనిశ్చితంగా మారుస్తున్నాయి. ఈ సమస్యలన్నింటి కారణంగా దేశవ్యాప్తంగా ప్రతి సంవత్సరం వేలాది మంది రైతులు అప్పుల ఒత్తిడితో ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని వివిధ నివేదికలు సూచిస్తున్నాయి.

రైతులకు చేయూత..

ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలోని ప్రభుత్వాలు రైతుల సంక్షేమం కోసం పలు కీలక చర్యలు చేపట్టాయి. 2008లో అమలు చేసిన భారీ రుణమాఫీ పథకం ద్వారా సుమారు ₹0,000 కోట్లకు పైగా వ్యవసాయ రుణాలు మాఫీ చేసింది. దీనివల్ల కోట్లాది మంది రైతులు అప్పుల భారం నుంచి ఉపశమనం పొందారు. అలాగే గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు పెరిగి, రైతుల కుటుంబాలకు అదనపు ఆదాయం లభించింది. కనీస మద్దతు ధర వ్యవస్థను బలోపేతం చేయడం ద్వారా పంటలకు మెరుగైన ధరలు అందేలా ప్రయత్నాలు జరిగాయి. ఎరువులు, విత్తనాలు, సాగునీటి ప్రాజెక్టులకు సబ్సిడీలు అందించడం ద్వారా వ్యవసాయ వ్యయాలను తగ్గించే చర్యలు తీసుకున్నారు. అలాగే 2013లో ఆహార భద్రత చట్టం అమలు చేయడం వల్ల రైతుల ఉత్పత్తులకు స్థిరమైన మార్కెట్ డిమాండ్ ఏర్పడింది. ఈ చర్యల వల్ల రైతుల ఆదాయం కొంతవరకు స్థిరపడటమే కాకుండా, గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు బలం చేకూరింది. అదే బీజేపీ 2020లో మూడు వ్యవసాయ చట్టాలను ప్రవేశపెట్టి రైతుల నిరసనలతో ఏడాది తర్వాత రద్దు చేసింది.

తెలంగాణ ప్రభుత్వం రైతుల కోసం..

ఇక తెలంగాణాలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులపై ఉన్న అప్పు భారాన్ని తగ్గించేందుకు భారీ స్థాయిలో రైతు రుణమాఫీ అమలు చేస్తోంది. సుమారు ₹1,000 కోట్ల రుణమాఫీ లక్ష్యంగా పెట్టుకుని, ఇప్పటికే ₹0,616 కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేసింది. ఈ పథకం ద్వారా దాదాపు 25 లక్షల మంది రైతులు లబ్ధి పొందగా, ఒక్కో రైతుకు ₹ లక్షల వరకు ఉపశమనం కల్పిస్తున్నారు. అలాగే 202627 బడ్జెట్‌లో వ్యవసాయ రంగానికి ప్రభుత్వం పెద్దపీట వేసింది. వ్యవసాయ శాఖకు ₹23,179 కోట్లు కేటాయించగా, అందులో రైతు భరోసా పథకానికి ₹8,000 కోట్లు, సన్న వడ్ల బోనస్‌కు ₹,500 కోట్లు కేటాయించారు. ఇక పంటల వైవిధ్యాన్ని ప్రోత్సహించడమే కాకుండా, మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉన్న పంటల సాగుకు రైతులను ప్రోత్సహిస్తున్నారు. మొత్తంగా చూస్తే రైతుల ఆదాయం పెంచడం, సాగు ఖర్చులు తగ్గించడం, వ్యవసాయాన్ని లాభదాయకంగా మార్చడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యంగా ఉంది. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేసే దిశగా, రైతుల ఆర్థిక స్థితిని మెరుగుపరచడం, వ్యవసాయాన్ని లాభదాయకంగా మార్చడం లక్ష్యంగా ఈ కేటాయింపులు చేయడం జరిగింది. దీంతో రాష్ట్ర గ్రామీణ ఆర్థిక వ్యవస్థ మరింత బలోపేతమవుతుంది. రైతు బాగుంటేనే దేశం బాగుంటుందనే నిజం ఎప్పటికీ మారదు. కాబట్టి రైతుల సమస్యలను రాజకీయాలకు అతీతంగా పరిష్కరించడం అత్యంత అవసరం.

'ఫీజు'కు ఉరి.. జీవో 7




రాష్ట్రంలో విద్యార్థులు, విద్యాసంస్థల పట్ల కాంగ్రెస్ సర్కార్ విధానాలు తీవ్ర విమర్శలకు దారితీస్తున్నాయి. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వం లోని బీఆర్ఎస్ ప్రభుత్వం విద్యావ్యవస్థకు పెద్దపీట వేసింది. కానీ ఇప్పుడు కాంగ్రెస్ సర్కార్ తెచ్చిన జీవో నంబర్ 7 ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకానికే ఉరితాడుగా మారిందని విద్యావేత్తలు, విద్యార్థి సంఘాల నేతలు మండిపడుతున్నారు. గత నెల 29న జారీ చేసిన ఈ జీవో ఇప్పుడు వివాదాస్పదమవుతున్నది.తెలంగాణ వార్తలు ప్రభుత్వ తాజా జీవో ప్రకారం డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ ద్వారా ఇకపై ఫీజు నేరుగా విద్యార్థి ఖాతాకే వేస్తామని ప్రభుత్వం చెప్తున్నది. అయితే, విద్యార్థులకు బకాయిలు చెల్లించటానికి నిర్దిష్ట గడువు ప్రకటించకపోవటంపై హైకోర్టు తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. జూన్ 24లోగా పూర్తి వివరణ ఇవ్వాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. అయితే, సర్కార్ బకాయిలు చెల్లించని పక్షంలో, విద్యార్థుల నుంచి ఫీజు వసూలు చేసుకునేందుకు కోర్టు కొన్ని కాలేజీలకు మధ్యంతర అనుమతి ఇవ్వటం పేద విద్యార్థుల్లో ఆందోళన కలిగిస్తున్నది. ప్రభుత్వం రెండున్నరేండ్లుగా దాదాపు రూ.10 వేల కోట్ల ఫీజు బకాయిలను పెండింగ్‌లో పెట్టింది. కమిటీలు, టోకెన్ల పేరుతో కాలయాపన చేస్తూ కాలేజీలను ఆర్థికంగా దెబ్బతీసింది. దీని ప్రభావం వల్ల సుమారు 2,500 విద్యాసంస్థలు మూతపడే స్థితికి చేరుకున్నాయి. 2014లో తెలంగాణ ఏర్పడిన తర్వాత కె.చంద్రశేఖర్ రావు నేతృత్వంలోని బీఆర్ఎస్ సర్కార్ లక్షలాది పేద విద్యార్థులకు ఉపయోగపడే ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని మరింతమంది విద్యార్థులకు ఉపయోగపడేలా గ్రామీణ విద్యార్థుల ఆదాయ పరిమితిని రూ1.5 లక్షలు, పట్టణ విద్యార్థులకు రూ.2 లక్షలు, ఎస్సీ, ఎస్టీలకు రూ.2.5 లక్షలుగా నిర్ణయించింది. కేసీఆర్ సర్కార్ తీసుకున్న ఉదార స్వభావంతో ఏటా సుమారు 12 లక్షల నుంచి 15 లక్షల మంది విద్యార్థులు ఈ పథకం ద్వారా లబ్ధి పొందారు. ఇంజినీరింగ్, మెడిసిన్ వంటి ప్రొఫెషనల్ కోర్సుల్లో చదివిన 7 లక్షల మంది విద్యార్థుల్లో దాదాపు 70% (అంటే 5 లక్షల మంది) ఈ పథకం కిందనే చదువుకున్నారు. ఈ ఏడాది మే నెల నాటికి ఈ పథకానికి సంబంధించి లబ్ధిదారులు దాదాపు 25 లక్షల మంది ఉన్నారు. ప్రస్తుతం సుమారు 5 లక్షల మంది విద్యార్థుల సర్టిఫికెట్లు కాలేజీల్లో పెండింగ్‌లో ఉన్నాయి. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెట్‌లో స్కాలర్‌షిప్‌ల కోసం రూ.4,343 కోట్లు కేటాయించినప్పటికీ, రీయింబర్స్‌మెంట్ కింద చెల్లించే వాటా మాత్రం తగ్గింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న బకాయిలను తెలంగాణ వచ్చాక కేసీఆర్ ప్రభుత్వం చెల్లిస్తూ పథకాన్ని మరింతమంది విద్యార్థులకు చేరువయ్యేలా చేసింది. కానీ, రేవంత్‌రెడ్డి ప్రభుత్వం బకాయిలను తీర్చకుండా, కొత్త బాకీలు చేస్తూ విద్యావ్యవస్థను అవస్థలపాలు చేస్తున్నది. ఇకనైనా పాత బకాయిలు చెల్లించి, పాత పద్ధతిలోనే నేరుగా కాలేజీలకు ఫీజు చెల్లించే పద్ధతి కొనసాగించాలి. లేకుంటే విద్యార్థుల ఆగ్రహాన్ని చవిచూడాల్సి వస్తుందని గుర్తించాలి.

శుభ్రత లోపంతో గోరంట్ల
పంచాయతీ కాంప్లెక్స్‌లో సమస్యలు



గోరంట్ల : గోరంట్ల మేజర్ పంచాయతీ పరిధిలోని పంచాయతీ కాంప్లెక్స్, పాత బస్టాండ్ ప్రాంతంలో పలు సమస్యలు నెలకొన్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామానికి ప్రధాన కేంద్రంగా ఉన్న ఈ ప్రాంతంలో అనేక హోటళ్లు, దుకాణాలు ఉండటంతో పాటు ప్రతిరోజూ పెద్ద సంఖ్యలో ప్రజలు రాకపోకలు సాగిస్తున్నారు. అయితే శుభ్రత లోపం, చెత్త పేరుకుపోవడం వంటి సమస్యలు ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్నాయని వారు చెబుతున్నారు. పాత బస్టాండ్ చుట్టుపక్కల చెత్తను సకాలంలో తొలగించకపోవడంతో తీవ్ర దుర్వాసన వస్తోందని స్థానికులు పేర్కొన్నారు. చెత్త పేరుకుపోవడంతో వీధి కుక్కలు అక్కడే గుమికూడి ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్నాయని తెలిపారు.అదేవిధంగా వాహనాల రాకపోకలు అధికంగా ఉండటం, ఆటోలు మరియు రెండు చక్రాల వాహనాలు అనియంత్రంగా పార్కింగ్ చేయడం వల్ల ట్రాఫిక్ సమస్యలు ఏర్పడుతున్నాయని స్థానికులు అంటున్నారు. ఈ సమస్యలను దృష్టిలో ఉంచుకుని పంచాయతీ అధికారులు వెంటనే చర్యలు తీసుకుని పాత బస్టాండ్ ప్రాంతాన్ని శుభ్రపరచడంతో పాటు చెత్త నిర్వహణ, ట్రాఫిక్ నియంత్రణపై చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.



కేంద్ర రక్షణ శాఖ మంత్రి, సీఎం పుట్టపర్తి
పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్





పుట్టపర్తి : ఈనెల 15న శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తిలో ముఖ్యమంత్రి సభ విజయవంతంగా నిర్వహించేందుకు చేపడుతున్న ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్, జిల్లా ఎస్పీ, కేంద్ర ప్రభుత్వ రక్షణ శాఖ అధికారులతో కలిసి బుధవారం సాయంత్రం పరిశీలించారు. శ్రీ సత్య సాయి విమానాశ్రయం, సభా ప్రాంగణం, వేదిక నిర్మాణం, ప్రజల కూర్చునే ఏర్పాట్లు, పార్కింగ్, తాగునీరు, విద్యుత్, పారిశుద్ధ్యం, ట్రాఫిక్ నియంత్రణ, భద్రతా ఏర్పాట్లపై అధికారులు సమీక్ష నిర్వహించారు. ముఖ్యమంత్రి పర్యటనను దృష్టిలో ఉంచుకొని ప్రతి శాఖ సమన్వయంతో పని చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు. భద్రతా పరంగా ఎటువంటి లోపాలు లేకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ పరిశీలనలో జిల్లా సంయుక్త కలెక్టర్ మౌర్య భరద్వాజ్, వివిధ శాఖల అధికారులు, పోలీసు అధికారులు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కలుషిత నీరును అందిస్తున్న
మున్సిపల్ అధికారులపై చర్యలు తీసుకోవాలి !!

సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ డివిజన్ కమిటీ కార్యదర్శి బి. సురేష్ వినతి



గుంతకల్లు : గుంతకల్లు మున్సిపాల్టీ పరిధిలోని ప్రజలకు కలుషిత నీరును అందిస్తున్న మున్సిపల్ అధికారులపై చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ కు సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ గుంతకల్లు డివిజన్ కమిటీ కార్యదర్శి బి. సురేష్ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుంతకల్లు మున్సిపాలిటీకి చెందిన ఎస్ఎస్ ట్యాంక్ రిజర్వాయర్ లో మోదీనాబాద్ చెందిన రవి కుమార్ అనే వ్యక్తి నాలుగు రోజుల క్రితం మరణించి రిజర్వాయర్ లో శవమై తేలడం, నెలరోజుల క్రితం పోటర్ లైన్ చెందిన ముగ్గురు పిల్లలు ఈత కొట్టడానికి వచ్చి 14 సంవత్సరాల ఒక పిల్లవాడు నీటిలో మునిగిపోయి మరణించడం జరిగినది. ఇంకా పశువులు గుర్రాలు రిజర్వాయర్లోనికి దిగి నీటిని కలుషితం చేయడం జరుగుతున్నది. ఈ నీటిని పట్టణ ప్రజలు సేవించి అనారోగ్య పాలవుతున్నారు. దీనికంతటికి మునిసిపల్ కమిషనర్, ఇంజనీరింగ్ అధికారుల పర్యవేక్షణ లోపమే కారణంగానే పై సంఘటనలు చోటు చేసుకుంటున్నాయి . వీరి నిర్లక్ష్యం బాధ్యత రాహిత్యాన్ని మేము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాము. ఎస్ఎస్ ట్యాంక్ రిజర్వాయర్ నుండి వస్తున్న నీరు గత నెల రోజులుగా కలుషితమైన నీరు దుర్వాసన పాచితో కూడిన మట్టి కుళాయిలకు రావడం జరుగుతున్నది. ఈ విషయాన్ని ప్రజలు పత్రికలు పెద్ద ఎత్తున అధికారులకు తెలిపిన నిర్లక్ష్యంగా సమాధానాలు చెప్పడం కొళాయిలకు వస్తున్న మున్సిపల్ వాటర్ ఎటువంటి కలుషితం కాలేదని బుకాయిస్తున్నారు. పంపింగ్ జరుగుతున్న దగ్గర మూడు షిఫ్ట్ లకు 12 మంది కార్మికులు ఉండవలసిన దగ్గర 6 మంది ఉండడంతో సరిగా నీటిని శుద్ధి చేయకుండా వదులుతున్నది. ఈ విషయాలన్నీ మున్సిపల్ అధికారులకు తెలిసిన ఏమీ తెలియనట్టు వ్యవహరిస్తుండడం దుర్మార్గము. మున్సిపల్ కమిషనర్ ప్రజల నుండి పన్నులు వసూలు చేయడంలో చూపుతున్న శ్రద్ధ మౌలిక సదుపాయాలు మంచినీటిని ప్రజలకు అందించడంలో చూపడం లేదు ఇప్పటికైనా మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్ ఆర్డిఓ శ్రీనివాసులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఎస్ఎస్ ట్యాంక్ రిజర్వాయర్ లో కలుషితమైన నీరును ప్రజలకు అందించకుండా చర్యలు తీసుకుంటూ కలుషితమైన నీరు కు కారణమైన మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారుల మీద చర్యలు తీసుకోవాల్సిందిగా కోరుచున్నాము లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.

తాండ్ర విక్రమ్ వివాహ వేడుకల్లో
పాల్గొన్న ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి

యాడికి : యాడికి మండల కేంద్రానికి చెందిన టిడిపి నాయకుడు తాండ్ర విక్రమ్ వివాహ వేడుకలు బుధవారం యాడికి లోని శ్రీ చౌడేశ్వరి కళ్యాణ మండపం నందు ఘనంగా నిర్వహించారు. మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన తాడిపత్రి ఎమ్మెల్యే జెసి అస్మిత్ రెడ్డి నూతన వధూవరులైన తాండ్ర వెంకట జాహ్నవి విక్రమ్ కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వేలూరు రంగయ్య,గొర్తి రుద్రమనాయుడు, మాదాల అనిల్, దడియాల ఆది, పరిమి చరణ్, నంద్యాల రంగస్వామి తదితర నాయకులు పాల్గొన్నారు.

తొలకరి వర్షాలకే విత్తనం



యాడికి : రైతులు వర్షాలు పూర్తిగా ప్రారంభమయ్యే వరకు ఎదురుచూడకుండా తొలకరి వర్షాలకే విత్తనాలు వేసి సాగుకు సిద్ధం కావాలని గుత్తి డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు వెంకటరాముడు సూచించారు. యాడికి మండలంలోని నిట్టూరు రైతు సేవ కేంద్రంలో నిర్వహించిన పీఎండీఎస్ (తొలకరి వర్షాలకే విత్తనం వేయుటకు సమాయత్తం) అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పీఎండీఎస్ విధానం రైతులకు ఎంతో ఉపయోగకరమని తెలిపారు. బీజామృతం, ఘన జీవామృతంతో విత్తనాలను శుద్ధి చేసి ముందస్తుగా విత్తడం ద్వారా తక్కువ వర్షపాతం ఉన్నా మంచి దిగుబడులు సాధించవచ్చన్నారు. ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశాల నేపథ్యంలో ప్రకృతి వ్యవసాయం రైతులకు రక్షణ కవచంగా నిలుస్తుందని పేర్కొన్నారు. తక్కువ నీటితో సాగు సాధ్యమవడంతో పాటు భూమి సారవంతత పెరిగి రైతులకు స్థిరమైన ఆదాయం లభిస్తుందని తెలిపారు. అనంతరం వ్యవసాయ సిబ్బందితో సమీక్ష నిర్వహించి ప్రతి గ్రామంలో రైతులకు పీఎండీఎస్‌పై విస్తృత అవగాహన కల్పించాలని ఆదేశించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మహబూబ్ బాషా, ఏఈఓ రజిత, గ్రామ వ్యవసాయ అధికారులు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

స్త్రీ రక్ష పోర్టల్, శక్తి టీమ్ అత్యవసర సేవల వినియోగంపై అవగాహన సదస్సు

మహిళలకు తమ హక్కుల పై అవగాహన అవసరం

గుంతకల్లు డిఎస్పీ ఆమిదాల శ్రీనివాసులు





గుంతకల్లు : మహిళలకు తమ హక్కుల పై అవగాహన అవసరమని గుంతకల్లు డీఎస్పీ అమిదాల శ్రీనివాసులు పేర్కొన్నారు. బుధవారం గుంతకల్లు పట్టణంలోని బలిజ కళ్యాణ మండపంలో అనంతపురం జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ ఆదేశాల మేరకు గుంతకల్లు డీఎస్పీ ఏ.శ్రీనివాస్ ఆధ్వర్యంలో స్త్రీ రక్ష పోర్టల్, శక్తి టీమ్ అత్యవసర సేవల వినియోగంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలను ఉద్దేశించి డీఎస్పీ అమిదాల శ్రీనివాసులు మాట్లాడుతూ మహిళలపై జరుగుతున్న వివిధ రకాల నేరాలు, ముఖ్యంగా గృహహింస, వేధింపులు, సైబర్ మోసాలు, బాల్య వివాహాల వంటి అంశాలపై అధికారులు వివరంగా అవగాహన కల్పించారు. అలాగే, శక్తి టీమ్ సేవలు, మహిళల కోసం అందుబాటులో ఉన్న హెల్ప్‌లైన్ నంబర్లు, పోలీస్ స్టేషన్‌లో అందించే సేవల గురించి కూడా తెలియజేశారు. మహిళలు ఎలాంటి సమస్యలు ఎదుర్కొన్నా భయపడకుండా వెంటనే పోలీసులను సంప్రదించాలని, చట్టం వారికి పూర్తి రక్షణ కల్పిస్తుందని అధికారులు హితవు పలికారు. కుటుంబ మరియు సామాజిక స్థాయిలో మహిళల భద్రతకు అందరూ బాధ్యత వహించాలని సూచించారు. మహిళలు ప్రయాణాల్లో లేదా కొత్త ప్రదేశాల్లో ఉన్నప్పుడు అప్రమత్తంగా ఉండాలి. వేధింపులు లేదా అసభ్య ప్రవర్తన ఎదురైనప్పుడు భయపడకుండా వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలి. పోక్సో, తదితర చట్టాలు మరియు ఆస్తి హక్కుల వంటి చట్టపరమైన అంశాలపై కనీస అవగాహన పెంచుకోవాలి. అపరిచితుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్ లేదా మెసేజ్‌ల పట్ల జాగ్రత్తగా ఉండాలి. ముఖ్యంగా బ్యాంక్ వివరాలు లేదా వ్యక్తిగత సమాచారాన్ని పంచుకోకూడదని వివరించారు. బాల్య వివాహాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. మహిళలు తమ హక్కులపై అవగాహన పెంపొందించుకుని, సురక్షితమైన సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అనంతపురం జిల్లా పోలీస్ శాఖ మహిళల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారని ఏదైనా సమస్యలు వచ్చినప్పుడు వెంటనే పరిధిలోని పోలీస్ స్టేషన్ కి లేదా 112 కి సమాచారం అందించాలని, తక్షణ సహాయం చేయడానికి పోలీస్ శాఖ ముందుంటుందని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సి.ఐ లు వంశీకృష్ణ, ప్రవీణ్ కుమార్ , వెంకటెశ్వర్లు, పోలీస్ సిబ్బంది, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

ఆర్ సెట్ ద్వారా 70 రకాల
శిక్షణలు కల్పిస్తాం - డైరెక్టర్ శాంతి ప్రియ



పుట్టపర్తి : శ్రీ సత్య సాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తి పట్టణ పరిధిలో ఏర్పాటుచేసిన ఆర్ సెట్ ద్వారా యువతి యువకులకు, నిరుద్యోగులకు 70 రకాల శిక్షణలు కల్పిస్తామని సంస్థ డైరెక్టర్ శాంతి ప్రియ పేర్కొన్నారు. బుధవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ గత ఏడాది ఆగస్టులో ఈ శిక్షణా కేంద్రం ప్రారంభమైందని ఇప్పటివరకు దాదాపు 15 రకాల శిక్షణలు యువతి యువకులకు అందజేశామన్నారు. వృత్తి నైపుణ్య శిక్షణ కేంద్రం ద్వారా 18 నుంచి 50 ఏళ్ల మధ్య వయసు కలవారికి, వారు స్వసక్తిగా ఎదగడానికి మినిస్ట్రీ ఆఫ్ రూరల్ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో కెనరా బ్యాంకు సౌజన్యంతో శిక్షణలు ఇస్తామన్నారు. ఈ శిక్షణలో అన్ని రకాల వసతి సదుపాయలతో పాటు ఉచితంగా శిక్షణ ఉంటుందన్నారు. మగ పిల్లలకు ఎలక్ట్రిషన్, ప్లంమింగ్, సీసీటీవీ కెమెరాల ఇన్స్టాలేషన్ మరియు సర్వీస్, ఏసీ మెకానిక్, ఫోటో, వీడియోగ్రఫీ, మోటార్ రివైండింగ్ తోపాటు డ్రైవింగ్, పుట్టగొడుగుల పెంపకం, పశు పోషణ లాంటి వాటిపై శిక్షణ కల్పిస్తామన్నారు. ఆడపిల్లలకు జ్యూట్ బ్యాగుల తయారీ, టైలరింగ్, బ్యూటిఫికేషన్, చేనేత మగ్గాలు, పెయింటింగ్, ఎంబ్రాయిడరీ, కొవ్వొత్తుల మరియు పచ్చళ్ళ తయారీ ఇలాంటి వాటిపై శిక్షణలు ఇస్తామన్నారు. జూట్ బ్యాగుల తయారీ శిక్షణ నేడు ఒక బృందానికి పూర్తి అవుతుందని, పదవ తరగతి, ఇంటర్ చదివిన తరువాత చదువుకోలేని వారికి ఉచిత శిక్షణలు ఇవ్వడం జరుగుతుందన్నారు. శ్రీ సత్యసాయి జిల్లా వాసులై ఉండి రేషన్ కార్డు కలిగిన వారు ఈ శిక్షణకు అర్హులన్నారు. వివిధ రకాల వాటిలో శిక్షణలు పొందిన తరువాత సర్టిఫికెట్ అందజేయడం జరుగుతుందని, ఆ సర్టిఫికెట్ ద్వారా బ్యాంకులలో రుణాలు పొందవచ్చునన్నారు. శిక్షణ పొందిన వారికి రుణాలు లభించేలా సహకరిస్తామని, శిక్షణ పొందిన వారిని రెండు సంవత్సరాలపాటు పర్యవేక్షిస్తామన్నారు. ఆర్ సెట్ సొంత భవన నిర్మాణానికి ప్రభుత్వం స్థలం కూడా కేటాయించిందని, త్వరలో భవన నిర్మాణాలు ప్రారంభం అవుతాయన్నారు. జిల్లాలోని యువతీ యువకులు ఆర్ సెట్ ద్వారా తమకు నచ్చిన విధానంలో శిక్షణ పొంది బ్యాంకు ద్వారా రుణాలు పొంది తమ కాళ్లపై తాము నిలబడాలని సూచించారు.

కేంద్ర మంత్రి, ముఖ్యమంత్రి పర్యటన భద్రతా
ఏర్పాట్లపై జిల్లా ఎస్పీ సమీక్ష







పుట్టపర్తి : ఈ నెల 15న గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ పుట్టపర్తి పర్యటనకు రానున్న నేపథ్యంలో చేపట్టాల్సిన భద్రతా ఏర్పాట్లపై జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ సతీష్ కుమార్ సెక్టార్ అధికారులతో సమీక్షించారు. బుధవారం ఈ సందర్భంగా సత్యసాయి విమానాశ్రయం పరిసర ప్రాంతాల్లో చేపట్టాల్సిన బందోబస్తు చర్యలు, కాన్వాయ్ రూట్లలో అమలు చేయాల్సిన భద్రతా ఏర్పాట్లు, సభా ప్రాంగణంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులకు ఎస్పీ దిశానిర్దేశం చేశారు. ముఖ్యమంత్రి, కేంద్ర మంత్రి కాన్వాయ్ ప్రయాణించే మార్గాలను ముందస్తుగా పరిశీలించి, తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా అప్రమత్తంగా విధులు నిర్వహించాలని సూచించారు. వివిఐపీ, వివిఐపీ వాహనాలు, ప్రజల వాహనాల పార్కింగ్ ప్రాంతాల్లో ట్రాఫిక్ అంతరాయం కలగకుండా సమర్థవంతమైన ఏర్పాట్లు చేయాలన్నారు. సభా ప్రాంగణంలోని ప్రవేశ ద్వారాల వద్ద కట్టుదిట్టమైన తనిఖీలు నిర్వహించాలని, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేసి భద్రతా ప్రమాణాలను కచ్చితంగా అమలు చేయాలని తెలిపారు. సభ ఏర్పాట్లు పరిశీలన సభా స్థలాన్ని జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ అడిషనల్ ఎస్పీ అంకిత సురాన ఇంచార్జ్ పోలీస్ అధికారులతో కలిసి సభ ప్రాంగణంలో వేదిక ఏర్పాట్లు, వివిఐపి, వీఐపీ, ఎంట్రీ, పార్కింగ్ ప్రాంతాలు, భారీకేడ్లు, ట్రాఫిక్ నియంత్రణ భద్రత పరమైన ఏర్పాట్లును పరిశీలించారు. సభా ప్రాంతంలో వివిఐపి లు పబ్లిక్ కు ఎక్కడ ఎటువంటి ఇబ్బందులు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అలాగే రాష్ట్ర మంత్రి లోకేష్ పర్యటనకు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ తెలిపారు. గురువారం గన్నవరం ఎయిర్పోర్ట్ నుండి ప్రత్యేక విమానం ద్వారా మధ్యాహ్నం 2.50 గంటలకు శ్రీ సత్యసాయి విమానాశ్రయానికి చేరుకుంటారు. అనంతరం కాన్వాయ్ ద్వారా రోడ్డు మార్గాన బత్తలపల్లి లోని ఆర్ డి టి హాస్పిటల్ లో జరిగే కార్యక్రమంలో మంత్రి పాల్గొననున్నారు. ఈ పర్యటన సందర్భంగా భద్రత, ట్రాఫిక్ నియంత్రణ, కాన్వాయ్ మార్గం, విధులు నిర్వహించే సిబ్బంది రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులకు సూచనలు చేశారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ అంకిత సురాన, డీఎస్పీలు నరసింగప్ప, శివన్నారాయణ స్వామి, కేవీ మహేష్, ఏఆర్ డీఎస్పీ శ్రీనివాసులు, ఎస్బి సి ఐ వెంకటేశ్వర్లు, సీఐలు, ఎస్ఐలు, సంబంధిత సెక్టార్ అధికారులు పాల్గొన్నారు.

పుట్టపర్తిలో 650 ఎకరాల్లో ఫిఫ్త్ జనరేషన్
యుద్ధ విమానాల తయారీ కేంద్రం

రూ. లక్ష కోట్ల భారీ డిజైన్స్ ప్రాజెక్టు - వేలాదిమందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు





పుట్టపర్తి : సత్యసాయి జిల్లా పుట్టపర్తి దేశ రక్షణ రంగంలో కీలక కేంద్రంగా అవతరించబోతోందని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. పుట్టపర్తిలో 650 ఎకరాల్లో రూ. లక్ష కోట్ల వ్యయంతో ఫిఫ్త్ జనరేషన్ యుద్ధ విమానాల తయారీ ప్రాజెక్టు ఏర్పాటు కావడం చారిత్రాత్మక నిర్ణయమన్నారు. సత్యసాయి బాబా ఆశీస్సులతో భారత రక్షణ రంగానికి చెందిన అత్యంత ప్రతిష్టాత్మక ప్రాజెక్టు సత్యసాయి జిల్లాకు రావడం ప్రజలకు గర్వకారణమని తెలిపారు. ఈ ప్రాజెక్టు ద్వారా వేలాది మంది యువతకు ప్రత్యక్ష, పరోక్షంగా ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయని ఎమ్మెల్యే వెల్లడించారు. అంతేకాకుండా ఆమదగూరు మండలంలో 5 వేల మెగావాట్ల సామర్థ్యంతో రూ.51 వేల కోట్ల వ్యయంతో ఏర్పాటు కానున్న రిలయన్స్ సోలార్ పవర్ ప్రాజెక్టు జిల్లాలో పారిశ్రామిక అభివృద్ధికి కొత్త ఊపు తీసుకురానుందని అన్నారు. రాష్ట్రానికి భారీ పరిశ్రమలు తీసుకురావడంలో కృషి చేస్తున్న ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి లోకేష్ కి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈనెల 15న పుట్టపర్తిలో జరగనున్న యుద్ధ విమానాల తయారీ ప్రాజెక్టు శంకుస్థాపన కార్యక్రమానికి కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హాజరుకానున్నారు. ఈ నేపథ్యంలో ఏర్పాట్లను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, సీఎం కోఆర్డినేటర్ పెందుర్తి వెంకటేష్, మదకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, జిల్లా అధికారులు బుధవారం పరిశీలించారు.

క్రొత్త ఎస్ఎస్ ట్యాంక్ నుండి నీళ్ళు అందిస్తున్నాం

ప్రజలు త్రాగు నీటి విషయములో ఎలాంటి ఆందోళన వద్దు

గుంతకల్లు మున్సిపల్ కమిషనర్ లక్ష్మిదేవి విజ్ఞప్తి



గుంతకల్లు : క్రొత్త ఎస్ఎస్ ట్యాంక్ నుండి ప్రజలకు తాగు నీళ్ళు అందిస్తున్నాం. ప్రజలు త్రాగు నీటి విషయములో ఎలాంటి ఆందోళన చెందవద్దని గుంతకల్లు మున్సిపల్ కమిషనర్ లక్ష్మిదేవి ప్రజలకు ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గుంతకల్లు రిజర్వాయర్ నందు గల పాత ఎస్-ఎస్ ట్యాంక్ నందు గుర్తు తెలియని వ్యక్తి పడి మృతి చెందారు. అయితే, ప్రస్తుతము పట్టణమునకు త్రాగు నీటిని క్రొత్త ఎస్ఎస్ ట్యాంక్ నుండి మాత్రమే సరఫరా చేస్తున్నామని పట్టణ ప్రజలకు తెలియజేస్తూ మరియు త్రాగు నీటి విషయములో ఎటువంటి ఆందోళన చెందవద్దని మున్సిపల్ కమిషనర్ లక్ష్మిదేవి విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా రిజర్వాయర్ పరిసర ప్రాంతములో ఉన్న చెట్లను ప్రస్తుతము తొలగించే పని సిబ్బంది చేస్తున్నారు. పాత సిబ్బందిని వేంటనే విధుల నుండి తొలగించి వారి స్థానములో వేరొకరిని ఏర్పాటు చేస్తూ 24 గంటలు నిఘా కొరకు తక్షణమే సి.సి కెమెరాలను ఏర్పాటు చెయ్యాలని తక్షణమే తగు చర్యలు తీసుకోవలసిందిగా ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశించడమైనది. కావున పట్టణ ప్రజలు రిజర్వాయర్ పరిసర ప్రాంతములకు మునిసిపల్ ఉన్నతాధికారుల ముందస్తూ అనుమతి లేకుండా వెళ్ళకూడదని ఆదేశించడమైనది. మునిసిపల్ ఉన్నతాధికారుల అనుమతి లేకుండా ఎస్ ఎస్ ట్యాంక్ రిజర్వాయర్ పరిసర ప్రాంతములకు వెళ్ళిన వారి పై ప్రభుత్వ నియమ నిభందనల మేరకు చట్టపరమైన చర్యలు తీసుకోబడునని తెలియజేయడమైనది. ఈ విషయములో పట్టణ ప్రజలందరు సహకరించ వలసినదిగా కోరారు.

వైస్సార్సీపీ యూత్ ప్రసిడెంట్
బాలు పై పోలీసుల వేధింపులు ఆపాలి.

టీడీపీ నేతల ఓతిళ్లకు తలోగ్గి బాలు పైన పోలీసులు పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలి

బాలు పట్ల పోలీసు అధికారుల తిరును ఖండించిన వైస్సార్సీపీ యూత్ వింగ్ గుంతకల్లు నియోజకవర్గం అధ్యక్షుడు అబ్దుల్ బాసీత్



గుంతకల్లు : వైస్సార్సీపీ కర్నూలు సిటీ యూత్ ప్రసిడెంట్ బాలు పై పోలీసుల వేధింపులు ఆపాలని వైస్సార్సీపీ యూత్ వింగ్ గుంతకల్లు నియోజకవర్గం అధ్యక్షుడు అబ్దుల్ బాసిత్ డిమాండ్ చేశారు. వైస్సార్సీపీ గుంతకల్లు నియోజకవర్గం సమన్వయకర్త,మాజీ శాసన సభ్యులు వై.వెంకటరామి రెడ్డి ఆదేశాలతో వైవీర్ క్యాంప్ కార్యాలయంలో వైస్సార్సీపీ యూత్ వింగ్ రాష్ట్ర అధ్యక్షులు జక్కంపూడి రాజా పిలుపు మేరకు వైస్సార్సీపీ యూత్ వింగ్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వైస్సార్సీపీ యూత్ వింగ్ గుంతకల్లు నియోజకవర్గం అధ్యక్షుడు అబ్దుల్ బాసిత్ మాట్లాడుతూ కర్నూలు సిటీ వైస్సార్సీపీ యూత్ వింగ్ ప్రెసిడెంట్ బాలు లపై గత రెండు సంవత్సరాల నుండి కర్నూలు త్రిటౌన్ పోలీసులు వారు టీడీపీ నేతల మాటలు విని బాలు గారు యాలాంటి తప్పు చేయకపోయినా ఉద్దెశా పూర్వకంగా కావాలనే బాలు పైన అక్రమంగా కేసులు పెట్టడన్ని వైస్సార్సీపీ యూత్ వింగ్ తరుపున మేము ఖండిస్తున్నామని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత పోలీస్ వ్యవస్థను పూర్తిగా వారి గుప్పటిలో పెట్టుకొని నిర్వీర్యం చేస్తుంది అన్నారు. కర్నూలు త్రిటౌన్ పోలీసులు వారు బాలు పైన అక్రమ కేసులు పెట్టి ఇబ్బందికి మరియు వేధింపులు గురి చేయటంతో మనస్థాపం చెందిన కర్నూలు సిటీ యూత్ వింగ్ అధ్యక్షుడు బాలు వారి ఇంటి వద్ద పోలీసుల సమక్షంలో చేయి కోసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పోలీసులు వారు ప్రశ్నించే వారి పైన అక్రమంగా కేసులు పట్టడం ఇబ్బంధులకు పెట్టి భయబ్రాంతులకు గురి చేయటాన్ని వైస్సార్సీపీ యూత్ వింగ్ తరపున తీవ్రంగా ఖండిస్తూ ఎవరైతే బాలు పైన అక్రమ కేసులు పట్టి ఇబ్బంధులుకు గురి చేసి బాలు ఆత్మహత్యకు పాల్పడే విధంగా చేసిన కర్నూలు త్రి టౌన్ పోలీసు అధికారులపైన వెంటనే ఉంతా అధికారులు చర్యలు తీసుకోవాలని మేము డిమాండ్ చేస్తున్నాము. ఈ సమావేశంలో వైస్సార్సీపీ యూత్ వింగ్ గుంతకల్లు పట్టణ అధ్యక్షుడు బోయ మనోజ్ కుమార్, మండల అధ్యక్షుడు శాంత నాయుడు, పట్టణ, మండల ఉపాధ్యక్షులు ఫయాజ్, శీనా, కసాపురం గోవిదు,ప్రధాన కార్యదర్శులు మహాలింగ, ప్రశాంత్, కార్యదర్శులు అనిల్ కుమార్, జాఫర్, వెంకటేష్, మల్లీ, శీనా తదితరులు పాల్గొన్నారు.

బయటి ప్రపంచం చూపిస్తున్నారా?

ఒకసారి కాలేజీలో ప్రొఫెసర్ మాకు పాఠాలు చెబుతూ, బాటనీ ప్రాక్టికల్ పరీక్షల్లో జరిగిన ఆసక్తికరమైన విషయాన్ని పంచుకున్నారు. ప్రాక్టికల్స్ పరీక్షల్లో భాగంగా ఆర్థిక ప్రాధాన్యం ఉన్న గింజలను విద్యార్థుల ముందుంచుతారు. వాటిని గుర్తించి, బొమ్మవేసి, శాస్త్రీయ నామం, వాటివల్ల కలిగే రెండు ఆర్థిక లాభాలను రాయాలి. అలా ఆయన ఒకసారి ఇతర గింజలతో పాటు గోధుమలనూ పెట్టారట. ఒకమ్మాయి ఆ ప్రశ్నని వదిలేయడం చూసి ప్రొఫెసర్ నిర్ఘాంతపోయారట. ఎందుకలా వదిలేసిందో తరవాత జరిగే వైవాలో తెలుసుకోవాలని ప్రొఫెసర్ ఉత్సాహంగా ఉన్నారు. అనుకున్నట్లుగానే మౌఖిక పరీక్ష కోసం విద్యార్థిని వచ్చింది. కొన్ని ప్రశ్నలడిగాక ప్రొఫెసర్ ఆ అమ్మాయికి గోధుమలను చూపించి వీటి గుర

రైలు వెనుక ఉండే ఈ ఎ మార్క్ అనేది చిన్న కథ కాదు..! అది ఒక లైఫ్ సేవింగ్ సిగ్నల్! తెలిస్తే ఔరా అనాల్సిందే..



మనం రైల్వే స్టేషన్‌లో ఉన్నప్పుడు లేదా రైలు వెళ్తున్నప్పుడు గమనిస్తే, చివరి బోగీ వెనుక పసుపు రంగులో పెద్ద ఎ గుర్తు కనిపిస్తుంది. చాలా మంది ఇది కేవలం ఒక అలంకరణ లేదా గుర్తు అనుకుంటారు. కానీ, భారతీయ రైల్వే వ్యవస్థలో దీనికి అత్యంత ప్రాధాన్యత ఉంది. ఇది రైల్వే సిబ్బందికి, ప్రయాణికుల భద్రతకు సంబంధించిన ఒక కీలకమైన సంకేతం. అదేంటో ఇప్పుడు చూద్దాం.. మనం రైలు ప్రయాణం చేస్తున్నప్పుడు లేదా ప్లాట్‌ఫారమ్ మీద నిలబడినప్పుడు వెళ్తున్న రైలు చివరి బోగీ వెనుక పసుపు రంగులో ఉండే పెద్ద ఎ గుర్తును చూసే ఉంటాం. చాలా మంది ఇది కేవలం రైలు ముగిసిందని చెప్పే గుర్తు అనుకుంటారు. కానీ, రైల్వే పరిభాషలో దీనికి ఒక లోతైన, కీలకమైన భద్రతా అర్థం ఉంది. ఇది కేవలం ఒక గుర్తు మాత్రమే కాదు, రైల్వే అధికారులకు, సిబ్బందికి ఇచ్చే ఒక ముఖ్యమైన సంకేతం. అదేంటంటే.. రైలు చివరి బోగీపై ఉండే పెద్ద ఎ గుర్తు భారతీయ రైల్వే అనుసరించే అతి ముఖ్యమైన భద్రతా సంకేతం. ఈ పసుపు రంగు గుర్తు, రైలు తన అన్ని బోగీలతో కలిసి పూర్తిస్థాయిలో ప్రయాణిస్తోందని స్టేషన్ సిబ్బందికి సూచిస్తుంది. రైలు పట్టాలపై ప్రయాణిస్తున్నప్పుడు కొన్నిసార్లు సాంకేతిక కారణాల వల్ల లేదా లింక్ విఫలమవ్వడం వల్ల మధ్యలో బోగీలు విడిపోయే ప్రమాదం ఉంటుంది. ఒకవేళ రైలు ఇంజిన్ కొన్ని బోగీలను లాక్కెళ్లి, మిగిలినవి పట్టాలపైనే ఉండిపోతే వెనుక వచ్చే రైలు వాటిని ఢీకొనే అవకాశం ఉంది. స్టేషన్ మాస్టర్ లేదా గేట్ మ్యాన్ రైలు వెళ్తున్నప్పుడు ఈ ఎ గుర్తును గమనిస్తారు. ఈ గుర్తు కనిపిస్తే, రైలు క్షేమంగా అన్ని బోగీలతో దాటిందని వారు నిర్ధారించుకుంటారు.

ప్రమాద హెచ్చరిక:

ఒకవేళ రైలు వెనుక ఈ X గుర్తు కనిపించకపోతే, అధికారులు వెంటనే అప్రమత్తమవుతారు. దాని అర్థం రైలు మధ్యలో విడిపోయిందని. వెంటనే ఆ మార్గంలో వచ్చే ఇతర రైళ్లను నిలిపివేసి, విడిపోయిన బోగీలను వెతికే చర్యలు చేపడతారు. ఈ చిన్న గుర్తు పెద్ద రైలు ప్రమాదాలను నివారించడంలో కీలక పాత్ర పోషిస్తుంది. గుర్తుతో పాటు, మీరు గమనిస్తే ఒక చిన్న బోర్డుపై ఎా అని రాసి ఉంటుంది. దీనికి అర్థం ఎాఖర్ ఎవర్వఅఎశ్రీవ (చివరి వాహనం). రాత్రి వేళల్లో ఈ X గుర్తు లేదా ఎా బోర్డు కంటికి కనిపించవు. అందుకే రైలు వెనుక భాగంలో ఒక ఎరుపు రంగు లైట్ నిరంతరం బ్లింక్ అవుతూ ఉంటుంది. ఇది రాత్రి పూట సిబ్బందికి, వెనుక వచ్చే రైలు డ్రైవర్లకు అది చివరి బోగీ అని సూచిస్తుంది. భారతీయ రైల్వేలో ఎన్నో అత్యాధునిక సాంకేతిక మార్పులు వచ్చినప్పటికీ, దశాబ్దాలుగా వస్తున్న ఈ X గుర్తు సంప్రదాయం ఇప్పటికీ అత్యంత నమ్మదగిన భద్రతా పద్ధతిగా కొనసాగుతోంది. తదుపరి సారి మీరు రైలును చూసినప్పుడు, ఈ చిన్న పసుపు రంగు గుర్తు వెనుక ఉన్న ఇంతటి పెద్ద బాధ్యతను తప్పక గుర్తు చేసుకోండి.

ఎండ నుంచి రాగానే ఏసీ గదిలోకి వెళ్తున్నారా? ప్రతీ ఒక్కరూ తెలుసుకోవాల్సిన విషయాలు



మండుతున్న ఎండల్లో బయట తిరిగి రాగానే ఏసీ గదిలోకి వెళ్తే వచ్చే ఆ కిక్కే వేరు. కానీ ఆ హాయి వెనుక కొన్ని ఆరోగ్య సమస్యలు పొంచి ఉన్నాయని మీకు తెలుసా.? ఎండ నుంచి రాగానే చల్లటి ఏసీ రూమ్‌లోకి వెళ్లడం వల్ల.. మనం తీసుకోవాల్సిన జాగ్రత్తలేంటో ఈ కథనంలో తెలుసుకోండి. వేసవి కాలం వచ్చిందంటే చాలు.. ఎండ వేడికి తట్టుకోలేక అంతా ఏసీలకు అలవాటు పడిపోతుంటారు. బయట తిరిగి రాగానే వెంటనే ఏసీ స్విచ్ ఆన్ చేసి దాని ముందు కూర్చుంటే చాలా రిలీఫ్‌గా అనిపిస్తుంది. అయితే, ఈ చిన్న అలవాటు మీ ఆరోగ్యాన్ని దెబ్బతీసే అవకాశం ఉందని నిపుణులు సూచిస్తున్నారు. సాధారణంగా మన శరీరం బయట ఉన్న ఉష్ణోగ్రతకు అనుగుణంగా తనను తాను సర్దుబాటు చేసుకుంటుంది. మనం ఎండలో ఉన్నప్పుడు చెమట పట్టడం, రక్తనాళాల వ్యాకోచం వంటి ప్రక్రియల ద్వారా శరీరం స్థిరమైన ఉష్ణోగ్రతను మెయింటెన్ చేస్తుంది. ఇది మన శరీరంలో ఉండే ఒక సహజమైన రక్షణ మెకానిజం. ఎండ నుంచి రాగానే ఒక్కసారిగా అతి తక్కువ ఉష్ణోగ్రత ఉండే ఏసీ గదిలోకి వెళ్లినప్పుడు, మన శరీరంలోని ఆ రక్షణ మెకానిజమ్స్ దెబ్బతింటాయి. టెంపరేచర్‌లో వచ్చే ఈ ఆకస్మిక మార్పుల వల్ల జలుబు, దగ్గు లాంటి సమస్యలతో పాటు తీవ్రమైన తలనొప్పి, కండరాల నొప్పులు వచ్చే అవకాశం ఉంది. అంతేకాకుండా, ఇది మన రోగనిరోధక శక్తిపై కూడా ప్రభావం చూపుతుంది.

ఏం చేయాలి?

ఎండ నుంచి ఇంటికి వచ్చిన వెంటనే కాసేపు నీడలో లేదా ఫ్యాన్ కింద కూర్చోవాలి. శరీర ఉష్ణోగ్రత కాస్త సాధారణ స్థితికి వచ్చిన తర్వాత మాత్రమే ఏసీ గదిలోకి వెళ్లడం సురక్షితం. అలాగే ఏసీ గదిలోకి వెళ్ళే ముందే అతిగా చల్లగా ఉన్న నీటిని తాగడం కూడా మంచిది కాదు. కొద్ది నిమిషాల వ్యవధి ఇచ్చి వెళ్లడం వల్ల మీరు ఆరోగ్య సమస్యల బారిన పడకుండా ఉంటారు.

ప్రపంచంలోనే అత్యంత వెడల్పైన సొరంగం ఎక్కడుందో తెలుసా? మన దేశంలోనే..!



ఔఅఎవర్ ఎబఅఅశ్రీ: ప్రపంచంలోనే అత్యంత వెడల్పైన భూగర్భ సొరంగాన్ని నిర్మించి హైదరాబాద్‌కు చెందిన నవయుగ ఇంజినీరింగ్ కంపెనీ గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్‌లో చోటు సంపాదించుకుంది. ఈ ప్రాజెక్టులో అత్యంత క్లిష్టమైన నిర్మాణాలను చేపట్టింది: జంట సొరంగాలు: 10.67 కిలోమీటర్ల పొడవైన ఐదు వరుసల.. తెలుగు రాష్ట్రాల ఇంజినీరింగ్ సత్తా ప్రపంచ వేదికపై మరోసారి చాటిచెప్పబడింది. మహారాష్ట్రలోని ముంబయి-పుణె ఎక్స్‌ప్రెస్ వే 'మిస్సింగ్ లింక్' ప్రాజెక్టులో భాగంగా, ప్రపంచంలోనే అత్యంత వెడల్పైన భూగర్భ సొరంగాన్ని నిర్మించి హైదరాబాద్‌కు చెందిన నవయుగ ఇంజినీరింగ్ కంపెనీ గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్‌లో చోటు సంపాదించుకుంది.

ఏమిటీ మిస్సింగ్ లింక్ ప్రాజెక్టు?

ముంబయి పుణె నగరాల మధ్య ప్రయాణ సమయాన్ని తగ్గించేందుకు మహారాష్ట్ర ప్రభుత్వం 13.3 కిలోమీటర్ల పొడవైన 'మిస్సింగ్ లింక్' ప్రాజెక్టును చేపట్టింది. ఈ మార్గం అందుబాటులోకి రావడం వల్ల సమయం ఆదా అవుతుంది. ప్రయాణ కాలం దాదాపు 30 నిమిషాలు తగ్గుతుంది.

ట్రాఫిక్ కష్టాలకు స్వస్తి: ఖండాలా ఘాట్లలో ఎదురయ్యే విపరీతమైన ట్రాఫిక్ రద్దీని, ప్రమాదాలను తప్పించుకోవచ్చు.

ప్రాజెక్టు అద్భుతాలు : నవయుగ ఇంజినీరింగ్ ఈ ప్రాజెక్టులో అత్యంత క్లిష్టమైన నిర్మాణాలను చేపట్టింది: జంట సొరంగాలు: 10.67 కిలోమీటర్ల పొడవైన ఐదు వరుసల (5-శ్రీఖఅవం) జంట సొరంగాలను నిర్మించారు.

ప్రపంచ రికార్డు: ఈ సొరంగాల వెడల్పు 22.33 మీటర్లు. ఇది ప్రపంచంలోనే అత్యంత వెడల్పైన సొరంగ మార్గంగా రికార్డు సృష్టించింది.

సహ్యాద్రి పర్వతాల్లోని కఠినమైన బసాల్ట్ శిలలను ఛేదించి, 85 లక్షల టన్నుల రాతిని తవ్వి తీశారు. దీనికోసం ఇంజినీర్లు, కార్మికులు సుమారు 90 లక్షల పనిగంటలు వెచ్చించారు.

సామగ్రి: 7,600 టన్నుల ఉక్కును, 1.1 లక్షల క్యూబిక్ మీటర్ల కాంక్రీట్‌ను ఈ నిర్మాణం కోసం వినియోగించారు. హైదరాబాద్ సంస్థ నవయుగ నిర్మించిన ఈ సొరంగ మార్గం భారతదేశ మౌలిక సదుపాయాల రంగంలో ఒక మైలురాయిగా నిలిచిపోతుంది.


30 ఏళ్ల రుణాన్ని కేవలం 17 ఏళ్లలోనే తీర్చేయొచ్చు ఎలాగో తెలిస్తే ఆశ్చర్యపోతారు..!





1 / 5





మీరు బ్యాంకు నుంచి హోమ్ తీసుకుంటే ఏళ్ల తరబడి చెల్లించాల్సిన పరిస్థితి ఉంటుంది. కానీ చిన్నపాటి ట్రిక్స్‌తో 30 ఏళ్ల పాటు చెల్లించే రుణాన్ని కేవలం 17 ఏళ్లలోనే చెల్లించే పద్ధతి గురించి తెలిస్తే మీరే ఆశ్చర్యపోతారు. అది ఎలా సాధ్యమో తెలుసుకుందాం..

చాలా మంది సొంత ఇల్లు అనే కలను నెరవేర్చుకోవడానికి ఇల్లు కట్టుకోవడానికి లేదా కొనడానికి బ్యాంకుల నుండి గృహ రుణాలు తీసుకుంటారు. అయితే, ఆ రుణ భారం దాన్ని తిరిగి చెల్లించేటప్పుడే తెలుస్తుంది. రుణాన్ని త్వరగా, సులభంగా ఎలా తిరిగి చెల్లించాలో తెలియక చాలా మంది ఇబ్బంది పడుతుంటారు.

సాధారణంగా బ్యాంకులు అందించే గృహ రుణాలపై అధిక వడ్డీ రేట్లు ఉంటాయి. దీని కారణంగా రుణాన్ని తిరిగి చెల్లించడానికి చాలా సంవత్సరాలు పడుతుంది. ఈ పరిస్థితిలో 30 సంవత్సరాల రుణాన్ని 17 సంవత్సరాలలో ఎలా తిరిగి చెల్లించాలో, వడ్డీని తగ్గించడం ద్వారా తక్కువ ఎలా చెల్లించాలో చూద్దాం.

2 / 5

ఉదాహరణకు.. ఒక వ్యక్తి రూ. 50 లక్షల గృహ రుణం తీసుకున్నారని అనుకుందాం. ఆ రుణంపై 8 శాతం వడ్డీ రేటు, 30 సంవత్సరాల తిరిగి చెల్లింపు వ్యవధి ఉందని అనుకుందాం. ఈ సందర్భంలో నెలవారీ వాయిదా రూ. 36,688 అవుతుంది.

3 / 5

దీని అర్థం ఏమిటంటే.. ఒకవేళ ఆ వ్యక్తి 20 సంవత్సరాలలో రుణాన్ని తిరిగి చెల్లించాలని నిర్ణయించుకుంటే అతను నెలవారీ వాయిదాలలో రూ. 41,822 చెల్లించాల్సి ఉంటుంది. తిరిగి చెల్లించే కాలాన్ని 30 సంవత్సరాల నుండి 20 సంవత్సరాలకు తగ్గించడం ద్వారా తిరిగి చెల్లించే కాలం తగ్గడమే కాకుండా, వడ్డీ కూడా గణనీయంగా తగ్గుతుంది. దీనికి అదనంగా ప్రతి నెలా ఒక అదనపు వాయిదా చెల్లించడం వల్ల మరిన్ని ప్రయోజనాలు కలుగుతాయి.

4 / 5

సంవత్సరానికి 12 నెలవారీ వాయిదాలకు అదనంగా మరో నెలవారీ వాయిదా చెల్లించడం వల్ల మీ రుణాన్ని వేగంగా తీర్చవచ్చు. అంటే, సంవత్సరానికి 12 నెలవారీ వాయిదాలకు బదులుగా 13 నెలవారీ వాయిదాలు చెల్లించడం వల్ల 30 ఏళ్ల రుణాన్ని కేవలం 17 ఏళ్లలోనే తిరిగి చెల్లించవచ్చు.

సింగిల్ ఛార్జ్‌తో 710 కి.మీ. రేంజ్ 9 నిమిషాల్లో 97% ఛార్జ్ అమ్మకాల్లో దుమ్మురేపుతున్న ఎలక్ట్రిక్ కారు..!



కొలతల పరంగా ఈ కారు 4,850 మిమీ పొడవు, 1,910 మిమీ వెడల్పు, 1,670 మిమీ ఎత్తు ఉంటుంది. దీని వీల్‌బేస్ (చక్రాల మధ్య దూరం) 2,840 మిమీగా ఉండి, లోపల మరింత స్థలాన్ని అందిస్తుంది. చైనాలో ఇది టెస్లా మోడల్ వై, ఎక్స్‌పెంగ్.. ఎలక్ట్రిక్ కార్లు వాటి అద్భుతమైన రేంజ్, వేగవంతమైన ఛార్జింగ్ కారణంగా ప్రసిద్ధి చెందుతున్నాయి. ప్రపంచ ప్రఖ్యాత ఎలక్ట్రిక్ కార్ల కంపెనీ టీ్ణ, చైనాలో తన కొత్త సాంగ్ అల్ట్రా జుఎని విడుదల చేసింది. ఈ ఎలక్ట్రిక్ ాఖఎ మార్కెట్లోకి వచ్చిన వెంటనే సంచలనం సృష్టించింది. ఈ కారుకు ఒక నెలలోనే 60 వేలకు పైగా ఆర్డర్లు వచ్చాయి. దీని అతిపెద్ద ప్రత్యేకత దాని సూపర్ ఫాస్ట్ ఛార్జింగ్. ఇది స్మార్ట్‌ఫోన్‌లాగా కారును కనురెప్పపాటులో ఛార్జ్ చేస్తుంది. ఈ ఎలక్ట్రిక్ కారును 9 నిమిషాల్లో 97% వరకు ఛార్జ్ చేయవచ్చని, అలాగే ఒకే ఛార్జ్‌పై 710 కిలోమీటర్ల వరకు ప్రయాణించగలదని కంపెనీ చెబుతోంది. దీని ఫీచర్ల గురించి తెలుసుకుందాం.

పొడవు, వెడల్పు, ఎత్తు:

కొలతల పరంగా ఈ కారు 4,850 మిమీ పొడవు, 1,910 మిమీ వెడల్పు, 1,670 మిమీ ఎత్తు ఉంటుంది. దీని వీల్‌బేస్ (చక్రాల మధ్య దూరం) 2,840 మిమీగా ఉండి, లోపల మరింత స్థలాన్ని అందిస్తుంది. చైనాలో ఇది టెస్లా మోడల్ వై, ఎక్స్‌పెంగ్ జి6 వంటి కార్లతో పోటీపడుతుంది.

మే 2న అందరి ఫోన్‌లలో సైరన్ శబ్దం.. ఎందుకు? కంగారు పడకండి.. అసలు

ఎలెక్ట్రెక్ నివేదిక (రిఫరెన్స్) ప్రకారం.. బీవైడీ ఈ కారు ప్రారంభ ధరను కేవలం 151,900 యువాన్‌లుగా నిర్ణయించింది. భారతీయ రూపాయలలో ఇది సుమారు రూ.2.1 మిలియన్లకు సమానం. ఇది చాలా ఆకర్షణీయమైన ధర. అందుకే ఈ ఎలక్ట్రిక్ కారు విడుదలైన మొదటి వారంలోనే 10,000కు పైగా ఆర్డర్‌లను, ఒక నెలలో 61,240 బుకింగ్‌లను పొందింది.

5 నిమిషాల సూపర్ ఫాస్ట్ ఛార్జింగ్

BYD కొత్త బ్లేడ్ బ్యాటరీ 2.0, ఫ్లాష్ ఛార్జింగ్ టెక్నాలజీని ఉపయోగించే ఈ ఎలక్ట్రిక్ కారు ఛార్జింగ్ వేగం దీని ప్రధాన ఆకర్షణ.

ఫ్లాష్ ఛార్జింగ్ కారు కేవలం 5 నిమిషాల్లో 10% నుండి 70% వరకు ఛార్జ్ అవుతుంది. 97% ఛార్జ్ అవ్వడానికి కేవలం 9 నిమిషాలు పడుతుంది. చల్లని వాతావరణంలో సమర్థవంతమైనది. 30 డిగ్రీల సెల్సియస్ అంతటి చల్లని ఉష్ణోగ్రతలలో కూడా ఛార్జ్ అవ్వడానికి కేవలం 12 నిమిషాలు పడుతుంది.

శక్తివంతమైన బ్యాటరీ, రేంజ్:

ఈ SUV రెండు బ్యాటరీ ఆప్షన్‌లతో వస్తుంది. అవి ఈ కింది విధంగా ఉన్నాయి.

68.4 kWh ప్యాక్ -- ఒకే ఫుర్తి ఛార్జ్‌తో 605 కి.మీ.ల వరకు ప్రయాణించగలదు.

82.7 kWh ప్యాక్ -- ఈ మోడల్ ఒకే ఛార్జ్‌పై 710 కి.మీ.ల ప్రయాణ పరిధిని అందిస్తుంది.

శక్తి -- దీని వెనుక భాగంలో 362 ష్ణజూ శక్తిని ఉత్పత్తి చేసే శక్తివంతమైన ఎలక్ట్రిక్ మోటార్ ఉంది.

హై-టెక్ ఫీచర్లు, ఇంటీరియర్స్

స్క్రీన్ : కారు లోపల, డ్రైవర్ కోసం ఒక పెద్ద 15.6-అంగుళాల టచ్‌స్క్రీన్, 10.25-అంగుళాల డిజిటల్ డిస్‌ప్లేతో పాటు, 26-అంగుళాల హెడ్-అప్ డిస్‌ప్లే కూడా ఉంది.

స్మార్ట్ డ్రైవింగ్: ఇందులో గాడ్స్ ఐ అనే ఒక ప్రత్యేకమైన వ్యవస్థ ఉంది. దీనిలో 27 సెన్సార్లు, LiDAR ఉన్నాయి. ఇది కారును హైవేలపై, నగరంలో స్వయంప్రతిపత్తితో (లెవెల్ 3 ADAS) నడపడానికి, దానంతట అదే పార్క్ చేసుకోవడానికి వీలు కల్పిస్తుంది.

హైదరాబాద్‌లో ఫ్లాట్ కొంటున్నారా.? మీరు ఫైనాన్సియల్ సూసైడ్ చేసుకున్నట్టే..

ముప్పై ఏళ్లు రాకముందే సొంత ఇల్లు, లగ్జరీ లైఫ్ స్టైల్.. వినడానికి చాలా బాగుంది కదా? కానీ ఇదే మీ జీవితంలో అతిపెద్ద ఫైనాన్షియల్ తప్పు కావచ్చని మీకు తెలుసా? మిడిల్ క్లాస్ వాళ్లు చేస్తున్న పొరపాట్లను కళ్ళకు కట్టినట్లు బిజినెస్ నిపుణులు వివరించారు. ఈ రోజుల్లో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం రాగానే అందరూ చేస్తున్న మొదటి పని హోమ్ లోన్ తీసుకుని ఇల్లు కొనడం. కానీ, ఇది సంపదను సృష్టించడం కాదు, ఒక లైఫ్ లాంగ్ లయబిలిటీని(అప్పును) నెత్తిన వేసుకోవడమే అంటున్నారు బిజినెస్ నిపుణులు. ఫైనాన్షియల్ ప్లానింగ్ అంటే కేవలం డబ్బు దాచుకోవడం కాదు, సరైన సమయంలో సరైన చోట పెట్టుబడి పెట్టడం.

అపార్ట్‌మెంట్ కొంటున్నారా? జాగ్రత్త!

హైదరాబాద్ లాంటి నగరాల్లో హై-రైజ్ అపార్ట్‌మెంట్లలో కోట్లు పెట్టి ఫ్లాట్లు కొనేవారు ఒక విషయాన్ని గమనించాలి. మీరు కోటిన్నర పెట్టి కొన్న ఫ్లాట్‌లో మీకు వచ్చే అన్ డివైడెడ్ ల్యాండ్ షేర్(ఖణూ) కేవలం 15-18 గజాలు మాత్రమే. అంటే రేపు ఆ బిల్డింగ్ పాతబడితే, మీ దగ్గర మిగిలేది ఆ కొద్దిపాటి భూమి మాత్రమే. అపార్ట్‌మెంట్ అనేది డిప్రిషియేటింగ్ అసెట్(విలువ తగ్గే ఆస్తి). దీనివల్ల మీరు ధనవంతులు అవ్వడం కంటే, అప్పుల ఊబిలో కూరుకుపోయే ప్రమాదమే ఎక్కువ అని హెచ్చరించారు.

అత్యాశే అసలు శత్రువు..

ట్రేడింగ్‌లో రాత్రికి రాత్రే కోట్లు సంపాదించాలనే అత్యాశ వల్ల చాలామంది ఉన్నది పోగొట్టుకుంటున్నారు. రూపాయి వడ్డీ వచ్చే చోట పది రూపాయల వడ్డీ ఆశించడం అంటే మీ గొయ్యి మీరే తవ్వుకోవడమే. ముఖ్యంగా ఐటీ ఉద్యోగులు 40 ఏళ్ల తర్వాత తమ ఉద్యోగం ఉంటుందో లేదో తెలియని పరిస్థితిలో, భారీ హోమ్ లోన్లు పెట్టుకోవడం "ఫైనాన్షియల్ సూసైడ్" వంటిదేనని బిజినెస్ నిపుణులు ఘాటుగా విమర్శించారు.

సరైన ప్లానింగ్ అంటే ఏంటి?

పెళ్లి, పిల్లల చదువు, రిటైర్మెంట్.. ఇవన్నీ ఒక పద్ధతి ప్రకారం



జరగాలి. పెళ్లికి ముందే ఇల్లు ఉండాలనే సోసైటల్ ప్రెషర్ వల్ల యువత జీవితాలను రిస్క్‌లో పడేస్తున్నారు. పెళ్లి చేసే ముందు అబ్బాయికి ఆస్తి ఉందా అని చూడటం కంటే, రేపు ఉద్యోగం పోతే కనీసం రెండు ఏళ్లు ఇబ్బంది లేకుండా బతకడానికి అవసరమైన 'లిక్విడ్ క్యాష్' ఉందా అనేది చూడటం ముఖ్యమని నిపుణులు సూచించారు.

వడాపావ్ అమ్మితే నెలకు రూ. 2 లక్షలా..!
సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ల కంటే ఎక్కువే.. షాకింగ్ నిజాలు!



వడా పావ్ అమ్మేవారి ఆదాయం చాలా వరకు వారి అమ్మకాలపై ఆధారపడి ఉంటుంది. అంటే, అమ్మకాలు ఎంత ఎక్కువగా ఉంటే, వారు అంత ఎక్కువ డబ్బు సంపాదిస్తారు. ఈరోజు మనం వడా పావ్ వ్యాపారం గురించి పూర్తిగా తెలుసుకుందాం.. మనం సాధారణంగా రోడ్డు పక్కన బండి మీద వడాపావ్ అమ్మే వారిని చూసి, వారు కేవలం రోజు గడవడానికి మాత్రమే సంపాదిస్తారని అనుకుంటాం. కానీ, అసలు విషయం తెలిస్తే మీరు షాక్ అవుతారు. ఇటీవల సోషల్ మీడియాలో వైరల్ అయిన ఒక కథనం ప్రకారం, ముంబై వంటి నగరాల్లో ఒక సాధారణ వడాపావ్ విక్రేత సంపాదన పెద్ద పెద్ద సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లు, ఎంబీఏ గ్రాడ్యుయేట్ల జీతం కంటే ఎక్కువగా ఉంది.సంపాదన లెక్కలు ఇలా ఉన్నాయి: రోజువారీ అమ్మకాలు: ఒక రద్దీగా ఉండే ప్రాంతంలో సగటున రోజుకు 600 నుండి 1000 వరకు వడాపావ్‌లు అమ్ముడవుతాయి. ఒక్కో వడాపావ్ ధర రూ. 15 నుండి రూ. 20 వరకు ఉంటుంది. రోజువారీ ఆదాయంను పరిశీలిస్తే సగటున ఒక రోజుకు రూ. 9,000 నుండి రూ. 10,000 వరకు గల్లా పెట్టెలోకి వస్తుంది. నెలవారీ లాభం గురించి చూస్తే.. ముడి సరుకులు, గ్యాస్, కార్మికుల ఖర్చులు అన్నీ పోను, ఒక విజయవంతమైన వడాపావ్ విక్రేత నెలకు రూ. 2 లక్షల నుండి రూ. 2.5 లక్షల వరకు నికర లాభం సంపాదిస్తున్నారు. అంటే ఏడాదికి వీరి ఆదాయం దాదాపు రూ. 24 లక్షల పైమాటే. కష్టపడే తత్వం, రుచి,సరైన లోకేషన్ ఉంటే చిన్న వ్యాపారమే అయినా అది కార్పొరేట్ ఉద్యోగాల కంటే మిన్న అని రూనిపిస్తోంది ఈ వ్యాపారం. వడా పావ్‌తో పాటు ఉల్లిపాయ కూర, పాలకూర కూర వంటి ఇతర రకాల వంటకాలను కూడా అమ్మితే, వడా పావ్ అమ్మేవారి ఆదాయం మరింత పెరుగుతుంది. ఈ విధంగా, రోజుకు 400 నుండి 500 వడా పావ్‌లు అమ్మే వ్యక్తి 5 వేల రూపాయల ఆదాయం సంపాదించగలడు.

ఫ్రీగా నెట్‌ఫ్లిక్స్, ప్రైమ్ వీడియో,



హాట్‌స్టార్ జియో సూపర్ రీఛార్జ్ ప్లాన్!

రిలయన్స్ జియో కొత్త 749 పోస్ట్‌పెయిడ్ ప్లాన్‌ను ప్రీమియం వినియోగదారుల కోసం ప్రవేశపెట్టింది. ఈ ప్లాన్‌లో 100జీబీ డేటా, అపరిమిత 5జీ, అన్‌లిమిటెడ్ కాల్స్‌తో పాటు నెట్‌ఫ్లిక్స్, అమెజాన్ ప్రైమ్, జియో హాట్‌స్టార్ సబ్‌స్క్రిప్షన్లు ఉచితం. అధిక డేటా, ఓటీటీ వినియోగం ఉన్న వారికి, కుటుంబ సభ్యులకు అదనపు సిమ్‌లతో ఈ ప్లాన్ ఎంతో ప్రయోజనకరం. రిలయన్స్ జియో తన ప్రీమియం వినియోగదారుల కోసం ఆకర్షణీయమైన పోస్ట్‌పెయిడ్ ప్లాన్‌ను అందిస్తోంది. రూ.749 ధరతో లభిస్తున్న ఈ ప్లాన్‌లో మొబైల్ సేవలతో పాటు ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫారమ్‌ల సబ్‌స్క్రిప్షన్లు కూడా ఉచితంగా లభిస్తున్నాయి. ముఖ్యంగా సినిమాలు, వెబ్‌సిరీస్‌లు, లైవ్ స్పోర్ట్స్ ఎక్కువగా చూసే వినియోగదారులను లక్ష్యంగా చేసుకుని ఈ ప్లాన్‌ను రూపొందించినట్లు తెలుస్తోంది. ఈ ప్లాన్‌లో వినియోగదారులకు అపరిమిత వాయిస్ కాల్స్, రోజుకు 100 ఎస్ఎంఎస్‌లు, నెలకు 100జీబీ హైస్పీడ్ డేటా అందుతుంది. అర్హత గల స్మార్ట్‌ఫోన్‌లలో అపరిమిత 5జీ డేటా సదుపాయం కూడా ఉంటుంది. ఒకవేళ 100జీబీ డేటా పూర్తయితే, అదనంగా ప్రతి జీబీకి రూ.10 చొప్పున వసూలు చేస్తామని జియో తెలిపింది.ఈ ప్లాన్‌లో ప్రధాన ఆకర్షణ ఓటీటీ సబ్‌స్క్రిప్షన్లు. వినియోగదారులకు నెట్‌ఫ్లిక్స్ బేసిక్ ప్లాన్, అమెజాన్ ?ప్రైమ్ వీడియో ప్రైమ్ లైట్ సబ్‌స్క్రిప్షన్, అలాగే జియో హాట్‌స్టార్ మెంబర్‌షిప్ ఉచితంగా లభిస్తాయి. దీంతో సినిమాలు, వెబ్‌సిరీస్‌లు, టీవీ షోలు, లైవ్ క్రికెట్ మ్యాచ్‌లు వంటి కంటెంట్‌ను అదనపు చార్జీలు లేకుండా వీక్షించవచ్చు. కుటుంబ వినియోగదారులను దృష్టిలో పెట్టుకుని జియో ఈ ప్లాన్‌లో అదనపు సిమ్ సదుపాయాన్ని కూడా అందిస్తోంది. ప్రధాన ఖాతాకు మూడు అదనపు సిమ్ కార్డులను జోడించుకోవచ్చు. ప్రతి అదనపు సిమ్‌కు నెలకు రూ.150 చెల్లించాల్సి ఉంటుంది. దీంతో ఒకే బిల్లులో కుటుంబ సభ్యులందరి మొబైల్ సేవలను నిర్వహించడం సులభమవుతుంది. అయితే ప్లాన్ ధర రూ.749 అయినప్పటికీ దీనికి జీఎస్టీ అదనంగా వర్తిస్తుంది. కాబట్టి నెలవారీ బిల్లు కొంత ఎక్కువగా ఉండే అవకాశం ఉంది. సాధారణ బడ్జెట్ వినియోగదారుల కంటే ఎక్కువ డేటా, ఎక్కువ ఓటీటీ వినియోగం ఉన్న వారికి ఈ ప్లాన్ ఎక్కువ ప్రయోజనకరంగా ఉంటుందని టెలికాం విశ్లేషకులు చెబుతున్నారు. స్ట్రీమింగ్ వినోదం, 5జీ డేటా, కుటుంబ కనెక్టివిటీ కలిపి సర్వీస్ కోరుకునే వారికి జియో ఈ పోస్ట్‌పెయిడ్ ప్లాన్ ఒక ఆకర్షణీయమైన ఎంపికగా మారుతోంది.



కొత్త బిజినెస్ స్టార్ట్ చేద్దాం అనుకుంటున్నారా?
ముందుగా ఈ 3 విషయాలు తెలుసుకోండి!

కొత్త వ్యాపారం ప్రారంభించే వారికి మూడు కీలక అంశాలు విజయాన్ని అందిస్తాయి. మార్కెట్ డిమాండ్‌ను అర్థం చేసుకోవడం, బలమైన ఆర్థిక ప్రణాళికను సిద్ధం చేసుకోవడం, మరియు డిజిటల్ మార్కెటింగ్ ద్వారా వినియోగదారులను చేరుకోవడం అత్యంత ముఖ్యం. సరైన అవగాహన, వ్యూహాత్మక ప్రణాళికలతో నష్టాలను తగ్గించుకొని, వ్యాపారంలో స్థిరపడవచ్చు.స్వంత వ్యాపారం ప్రారంభించాలని చాలా మంది కలలు కంటుంటారు. ఉద్యోగానికి బదులుగా వ్యాపారంలో స్థిరపడాలని యువతలో ఆసక్తి కూడా వేగంగా పెరుగుతోంది. అయితే సరైన ప్రణాళిక లేకుండా బిజినెస్ ప్రారంభిస్తే ప్రారంభ దశలోనే నష్టాలు ఎదురయ్యే ప్రమాదం ఉందని వ్యాపార నిపుణులు హెచ్చరిస్తున్నారు. కొత్త వ్యాపారం మొదలుపెట్టే ముందు కనీసం మూడు కీలక అంశాలను పూర్తిగా అర్థం చేసుకోవాలని సూచిస్తున్నారు. మొదటిగా మార్కెట్ డిమాండ్‌ను తెలుసుకోవడం అత్యంత ముఖ్యం. చాలా మంది తమకు నచ్చిన వ్యాపారాన్ని ప్రారంభిస్తారు కానీ వినియోగదారులకు నిజంగా ఆ ఉత్పత్తి లేదా సేవ అవసరమా అనే విషయాన్ని పరిశీలించరు. మార్కెట్లో ఇప్పటికే ఉన్న పోటీ, వినియోగదారుల అభిరుచులు, ధరల పరిస్థితి వంటి అంశాలను ముందుగానే అధ్యయనం చేయాలి. చిన్న స్థాయిలో సర్వే చేయడం, స్థానిక మార్కెట్‌ను పరిశీలించడం వల్ల భవిష్యత్తులో వచ్చే ప్రమాదాలను తగ్గించుకోవచ్చు. రెండవది ఆర్థిక ప్రణాళిక. ప్రారంభ పెట్టుబడి మాత్రమే కాదు, వ్యాపారం లాభాల్లోకి వచ్చే వరకు అవసరమయ్యే ఖర్చులను కూడా లెక్కలోకి తీసుకోవాలి. చాలా వ్యాపారాలు మొదటి ఏడాదిలోనే ఆదాయం కంటే ఖర్చులు ఎక్కువగా ఉండటం వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటాయి. అద్దె, ఉద్యోగుల జీతాలు, ముడి సరుకు, మార్కెటింగ్, విద్యుత్ బిల్లులు వంటి నెలవారీ ఖర్చులపై స్పష్టమైన అంచనా ఉండాలి.

కొండల్లో మ్యాగీ అమ్మి రోజుకు రూ.21,000
సంపాదన! వైరల్ వీడియోతో నెటిజన్ల షాక్



ఇన్‌స్టాగ్రామ్‌లో వైరల్ అవుతున్న ఒక వీడియోలో ఒక యువకుడు హిమాచల్ లేదా ఉత్తరాఖండ్ వంటి అందమైన పర్వత ప్రాంతాల్లో రోడ్డు పక్కన మ్యాగీ స్టాల్ నడుపుతున్నాడు. కేవలం మ్యాగీ వండటం, వడ్డించడమే కాదు.. తన సంపాదన వివరాలను కూడా.. మనం ఆఫీసులో పని ఒత్తిడి ఎక్కువైనప్పుడు లేదా జీతం చాలనప్పుడు సరదాగా ఒక మాట అంటుంటాం.. “ఇవన్నీ వదిలేసి ఎక్కడైనా టీ కొట్టు పెట్టుకుంటే హాయిగా ఉంటుంది” అని. కానీ, ఒక యువకుడు అదే ఆలోచనను నిజం చేసి చూపిస్తున్నాడు. కేవలం మ్యాగీ నూడుల్స్ అమ్ముతూ అతను సంపాదిస్తున్న అంకెలు చూస్తే ఎవరైనా షాక్ అవ్వాల్సిందే!

అసలేం జరిగింది?

ఇన్‌స్టాగ్రామ్‌లో వైరల్ అవుతున్న ఒక వీడియోలో ఒక యువకుడు హిమాచల్ లేదా ఉత్తరాఖండ్ వంటి అందమైన పర్వత ప్రాంతాల్లో రోడ్డు పక్కన మ్యాగీ స్టాల్ నడుపుతున్నాడు. కేవలం మ్యాగీ వండటం, వడ్డించడమే కాదు.. తన సంపాదన వివరాలను కూడా ధైర్యంగా బయటపెట్టాడు. ఒక సాధారణ ఉద్యోగి నెలకు సంపాదించే మొత్తాన్ని అతను కేవలం ఒక్క రోజులో సంపాదిస్తున్నట్లు ఆ వీడియోలో పేర్కొన్నాడు.

లెక్కలు చూస్తే మైండ్ బ్లాక్

ఆ యువకుడు ఒక ప్లేట్ మ్యాగీని రూ.70 కి విక్రయిస్తున్నాడు. పర్యాటకుల రద్దీ ఎక్కువగా ఉండటంతో ఒక రోజులో సుమారు 300 నుండి 350 ప్లేట్ల వరకు అమ్ముడవుతాయట. ఈ లెక్కన చూస్తే, ఒకే రోజులో అతని గల్లా పెట్టెలోకి రూ.21,000 వచ్చి చేరుతున్నాయి. ఈ వీడియో చూసిన నెటిజన్లు రకరకాలుగా స్పందిస్తున్నారు. “ఇక చాలు.. నేను కూడా ఉద్యోగానికి రిజైన్ చేసి కొండల్లో మ్యాగీ అమ్ముకుంటా” అని కొందరు.. “మనం అనవసరంగా చదువుకుని ఆఫీసుల్లో కూర్చుంటున్నాం, ఇదే బెస్ట్ బిజినెస్” అని మరికొందరు కామెంట్స్ చేస్తున్నారు.

ఇది కనిపించినంత సులభమా?

రోజుకు రూ.21 వేలు అంటే నెలకు లక్షల్లో సంపాదన అని మనం లెక్కలు వేయవచ్చు. కానీ, పర్వత ప్రాంతాల్లో వ్యాపారం చేయడం అనుకున్నంత సులభం కాదు. పర్యాటక సీజన్‌లో మాత్రమే ఇలాంటి ఆదాయం ఉంటుంది. మిగిలిన రోజుల్లో బోణీ అవ్వడం కూడా కష్టమే. చలి, వర్షం లేదా మంచు కురిసినప్పుడు అక్కడ మనుగడ సాగించడం సవాలుతో కూడుకున్న పని. వేల అడుగుల ఎత్తులో సరుకులు తెచ్చుకోవడం, గంటల తరబడి నిలబడి వండటం సామాన్యమైన విషయం కాదు. ఏది ఏమైనా, ఈ వీడియో మాత్రం ఇప్పుడు ఇంటర్నెట్‌లో హాట్ టాపిక్‌గా మారింది.

సామాన్యులపై ధరల వాత మళ్లీ పెరగనున్న
నిత్యవసరాల ధరలు వంటింటి బడ్జెట్‌కు చిల్లు!

ఒకవైపు సామాన్యుడికి పెట్రోల్, డీజిల్ ధరల భయం పొంచి ఉండగా, మరోవైపు నిత్యవసర వస్తువుల ధరలు పెరగడం ‘గోరుచుట్టుపై రోకలిపోటు’లా మారింది. వర్షపాతం సాధారణం కంటే తక్కువగా నమోదైతే, ఈ ద్రవ్యోల్బణ ప్రభావం మరింత తీవ్రంగా ఉండే అవకాశం ఉంది... ప్రముఖ ఎఫ్.ఎమ్.సి.జి దిగ్గజం డాబర్ ఇండియా షాకింగ్ న్యూస్ చెప్పింది. వచ్చే ఆర్థిక సంవత్సరం (2027) మొదటి త్రైమాసికం నుంచి తమ ఉత్పత్తుల ధరలను పెంచే యోచనలో ఉన్నట్లు కంపెనీ సంకేతాలిచ్చింది. కేవలం డాబర్ మాత్రమే కాదు, హిందుస్థాన్ యూనీలీవర్ నెస్లే, బ్రిటానియా వంటి దిగ్గజ కంపెనీలు కూడా ఇదే బాటలో పయనించేలా కనిపిస్తున్నాయి. దీనికి ప్రధాన కారణం అంతర్జాతీయంగా పెరుగుతున్న ముడి సరుకుల ధరలు, ప్యాకేజింగ్ ఖర్చులు.

ధరల పెరుగుదలకు ప్రధాన కారణాలు:

పశ్చిమ ఆసియా ఉద్రిక్తతలు: ఇరాన్ అమెరికా మధ్య నెలకొన్న ఉద్రిక్తతల వల్ల ముడి చమురు సరఫరాకు ఆటంకం కలుగుతోంది. దీనివల్ల రవాణా ఖర్చులు పెరగడంతో పాటు, ప్లాస్టిక్ ప్యాకేజింగ్ మెటీరియల్ ధరలు కూడా ఆకాశాన్నంటుతున్నాయి. బిస్కెట్లు, వంట నూనెలు, పాలు, కాఫీ, టీ పొడి వంటి ఉత్పత్తుల తయారీకి కావాల్సిన ముడి సరుకుల ధరలు నిలకడగా పెరగడం కంపెనీలపై భారాన్ని పెంచుతోంది.

గ్రామీణ డిమాండ్ పెరగడం:

గత కొన్ని త్రైమాసికాలుగా మందగించిన గ్రామీణ మార్కెట్ ఇప్పుడిప్పుడే పుంజుకుంటోంది. అయితే, ఇదే సమయంలో ఖర్చులు పెరగడం వల్ల కంపెనీలు తమ లాభాలను కాపాడుకోవడానికి ధరల పెంపును అనివార్యం చేస్తున్నాయి.



ఏయే ఉత్పత్తులపై ప్రభావం ఉండవచ్చు?

మీ వంటింటి బడ్జెట్‌ను దెబ్బతీసేలా ఈ కింది వస్తువుల ధరలు పెరిగే అవకాశం ఉంది.

పర్సనల్ కేర్: సోపులు, షాంపూలు, డిటెర్జెంట్లు, టూత్ పేస్టులు.

ప్యాకేజ్డ్ ఫుడ్: బిస్కెట్లు, చిరుతిళ్లు , నూడుల్స్, చాక్లెట్లు.

పానీయాలు: పాలు, టీ, కాఫీ, సాఫ్ట్ డ్రింక్స్.

ఒకవైపు సామాన్యుడికి పెట్రోల్, డీజిల్ ధరల భయం పొంచి ఉండగా, మరోవైపు నిత్యవసర వస్తువుల ధరలు పెరగడం ‘గోరుచుట్టుపై రోకలిపోటు’లా మారింది. వర్షపాతం సాధారణం కంటే తక్కువగా నమోదైతే, ఈ ద్రవ్యోల్బణ ప్రభావం మరింత తీవ్రంగా ఉండే

EPFO లబ్ధిదారులకు సూపర్ గుడ్‌న్యూస్..
ఇకపై పీఎఫ్ విత్‌డ్రా మరింత ఈజీ













ఎంప్లాయీస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ (ఈపీఎఫ్ఓ) తన కోట్లాది మంది చందాదారుల కోసం సరికొత్త సౌకర్యాన్ని అందుబాటులోకి తీసుకురానుంది. భవిష్యత్ అవసరాల కోసం దాచుకునే పీఎఫ్ నిధులను ఇకపై నేరుగా ఏటీఎం లేదా యూపీఐ ద్వారా విత్ డ్రా చేసుకునే వెసులుబాటు కల్పించబోతోంది. ఇది ఎప్పుడు అమల్లోకి రానుంచి ఏటీఎం, లేదా యూపీఐ యాప్ ద్వారా డబ్బులు ఎలా విత్‌డ్రా చేసుకోవాలో తెలుసుకుందాం పదండి.

తన చందాదారులకు ఈపీఎఫ్‌లో గుడ్ న్యూస్ చెప్పింది. ప్రస్తుతం ఉన్న వ్యవస్థను మరింత ఆధునీకరిస్తూ ‘ఈపీఎఫ్ఓ 3.0’ పేరుతో ఈ అప్‌గ్రేడ్ ప్రక్రియను వేగవంతం చేసింది. మే నెల చివరి నాటికి ఏటీఎం, యూపీఐ ద్వారా నగదు విత్‌డ్రా చేసుకునే సేవలు అందుబాటులోకి తీసుకొచ్చేందుకు ప్రయత్నాలు చేస్తోంది. దీనికోసం చందాదారులకు ప్రత్యేకమైన ఏటీఎం కార్డులను కూడా ప్రభుత్వం పంపిణీ చేయనుంది.

1 / 6

అయితే ఈ విధానంలో కొన్ని పరిమితులను కూడా ఈపీఎఫ్‌వో విధించింది. చందాదారులు తమ పీఎఫ్ ఖాతాలో ఉన్న మొత్తం నిల్వలో కేవలం 50 శాతం వరకు మాత్రమే ఈ పద్ధతిలో తీసుకోవడానికి వీలుంటుందని పేర్కొంది. అత్యవసర సమయాల్లో కార్యాలయాల చుట్టూ తిరగకుండా తక్షణమే నగదు పొందేందుకు ఇది ఎంతో ఉపయోగపడనుంది.

2 / 6

ఈ నిబంధనలు పాటించిన వారికి మాత్రమే ఏటీఎం ద్వారా నగదు తీసుకునే అవకాశం లభిస్తుంది.

3 / 6

గతంలో పీఎఫ్ నగదు విత్ డ్రా చేసుకోవాలంటే నెలల తరబడి వేచి చూడాల్సి వచ్చేది. కానీ ఈ కొత్త టెక్నాలజీ వల్ల సామాన్య ఉద్యోగులకు ఆర్థిక పరమైన ఇబ్బందులు తగ్గుతాయని నిపుణులు భావిస్తున్నారు. డిజిటల్ లావాదేవీలను ప్రోత్సహించే ఉద్దేశంతోనే యూపీఐ ఆప్షన్‌ను కూడా ఇందులో చేర్చారు.

4 / 6

ఈపీఎఫ్ఓ తీసుకుంటున్న ఈ నిర్ణయం దేశవ్యాప్తంగా ఉన్న లక్షలాది మంది వేతన జీవులకు పెద్ద ఊరటనిచ్చే అంశం. అకస్మాత్తుగా డబ్బు అవసరమైనప్పుడు ఈ ఏటీఎం కార్డులు సంజీవనిలా పనిచేస్తాయని భావిస్తున్నారు. త్వరలోనే దీనికి సంబంధించిన పూర్తి

ఈ పండ్లు ఏమిటో.. ఇవి అందించే లాభాలు ఏమిటో తెలిస్తే..


ఆశ్చర్యపోతారు! కనిపిస్తే వదలరు..



ప్రకృతిలో లభించే కొన్ని పండ్లు చూడటానికి వింతగా ఉన్నా, వాటిలో దాగి ఉన్న ఆరోగ్య ప్రయోజనాలు అపారంగా ఉంటాయి. అటువంటి వాటిలో నోని పండు ఒకటి. దీనిని మొరిండా సిట్రిఫోలియా అని కూడా పిలుస్తారు. ఇండియన్ మల్బరీ ఆరోగ్యానికి చేకూర్చే ప్రయోజనాలు అన్నీ ఇన్నీ కావు. ఆయుర్వేదంలో దీనిని ఒక అద్భుతమైన ఔషధంగా పరిగణిస్తారు. ముఖ్యంగా గుండె ఆరోగ్యం నుండి బరువు తగ్గడం వరకు ఇది ఎలా సహాయపడుతుంది, ఈ పండు వల్ల కలిగే అద్భుత ప్రయోజనాలు మీకోసం. గుండె ఆరోగ్యం నోని పండు రసం రక్త నాళాల్లో పేరుకుపోయిన కొవ్వును తొలగించడంలో సహాయపడుతుంది. ఇది చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి, రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది. తద్వారా రక్తపోటు నియంత్రణలోకి వచ్చి గుండెపోటు వచ్చే ప్రమాదం తగ్గుతుంది. గుండె ఆరోగ్యం నోని పండు రసం రక్త నాళాల్లో పేరుకుపోయిన కొవ్వును తొలగించడంలో సహాయపడుతుంది. ఇది చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి, రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది. తద్వారా రక్తపోటు నియంత్రణలోకి వచ్చి గుండెపోటు వచ్చే ప్రమాదం తగ్గుతుంది. మధుమేహ నియంత్రణ రక్తంలోని గ్లూకోజ్ స్థాయిలను క్రమబద్ధీకరించడంలో నోని పండు సమర్థవంతంగా పనిచేస్తుందని అధ్యయనాలు వెల్లడించాయి. ఇది ఇన్సులిన్ సెన్సిటివిటీని పెంచి, టైప్-2 డయాబెటిస్ ఉన్నవారికి గొప్ప ఊరటనిస్తుంది. మధుమేహ నియంత్రణ రక్తంలోని గ్లూకోజ్ స్థాయిలను క్రమబద్ధీకరించడంలో నోని పండు సమర్థవంతంగా పనిచేస్తుందని అధ్యయనాలు వెల్లడించాయి. ఇది ఇన్సులిన్ సెన్సిటివిటీని పెంచి, టైప్-2 డయాబెటిస్ ఉన్నవారికి గొప్ప ఊరటనిస్తుంది. బరువు తగ్గడం బరువు తగ్గాలనుకునే వారు నోని రసాన్ని తమ డైట్‌లో చేర్చుకోవచ్చు. ఇది శరీరంలోని అనవసరపు కొవ్వును కరిగించడమే కాకుండా, జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. శరీరానికి తక్షణ శక్తిని ఇస్తూనే, ఆకలిని నియంత్రించడంలో తోడ్పడుతుంది. బరువు తగ్గడం బరువు తగ్గాలనుకునే వారు నోని రసాన్ని తమ డైట్‌లో చేర్చుకోవచ్చు. ఇది శరీరంలోని అనవసరపు కొవ్వును కరిగించడమే కాకుండా, జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. శరీరానికి తక్షణ శక్తిని ఇస్తూనే, ఆకలిని నియంత్రించడంలో తోడ్పడుతుంది. రోగనిరోధక శక్తి, నొప్పి నివారణ: నోనిలో ఉండే యాంటీ వైరల్ మరియు యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు శరీరానికి రక్షణ కవచంలా పనిచేస్తాయి. కీళ్ల నొప్పులు మరియు కండరాల నొప్పులతో బాధపడేవారికి ఇది సహజమైన పెయిన్ కిల్లర్‌లా పనిచేస్తుంది. రోగనిరోధక శక్తి, నొప్పి నివారణ: నోనిలో ఉండే యాంటీ వైరల్ మరియు యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు శరీరానికి రక్షణ కవచంలా పనిచేస్తాయి. కీళ్ల నొప్పులు మరియు కండరాల నొప్పులతో బాధపడేవారికి ఇది సహజమైన పెయిన్ కిల్లర్‌లా పనిచేస్తుంది. చర్మ సౌందర్యం: ఇందులోని యాంటీ ఆక్సిడెంట్లు చర్మంపై ముడతలు పడకుండా చేస్తాయి. మొటిమలు, మచ్చలు తగ్గించి చర్మాన్ని కాంతివంతంగా మార్చడంలో నోని రసం ఎంతగానో ఉపయోగపడుతుంది. నోని పండు లేదా రసం మార్కెట్‌లో సులభంగానే దొరుకుతున్నాయి. అయితే, గర్భిణీలు, కిడ్నీ సమస్యలు ఉన్నవారు దీనిని తీసుకునే ముందు తప్పనిసరిగా వైద్యుల సలహా తీసుకోవాలి. సరైన పద్ధతిలో తీసుకుంటే, నోని పండు మీ ఆరోగ్యానికి ఒక సంజీవనిలా మారుతుంది. చర్మ సౌందర్యం: ఇందులోని యాంటీ ఆక్సిడెంట్లు చర్మంపై ముడతలు పడకుండా చేస్తాయి. మొటిమలు, మచ్చలు తగ్గించి చర్మాన్ని కాంతివంతంగా మార్చడంలో నోని రసం ఎంతగానో ఉపయోగపడుతుంది. నోని పండు లేదా రసం మార్కెట్‌లో సులభంగానే దొరుకుతున్నాయి. అయితే, గర్భిణీలు, కిడ్నీ సమస్యలు ఉన్నవారు దీనిని తీసుకునే ముందు తప్పనిసరిగా వైద్యుల సలహా తీసుకోవాలి. సరైన పద్ధతిలో తీసుకుంటే, నోని పండు మీ ఆరోగ్యానికి ఒక సంజీవనిలా మారుతుంది.

జాగ్రత్త.. ఈ వ్యాధులు సైలెంట్ కిల్లర్స్..!

కనీసం ఒక్క లక్షణం కూడా కనిపించదు



చిన్న అనారోగ్యం కూడా బయటపడకుండా ఒంట్లో నెమ్మదిగా వృద్ధి చెందే భయంకర వ్యాధులు కూడా ఉన్నాయ్. వీటి గురించి తెలుసుకునే నాటికి అంతా అయిపోతుంది. ముఖ్యంగా కొన్ని వ్యాధులు ఎటువంటి స్పష్టమైన లక్షణాలు లేకుండా నెమ్మదిగా ఒంట్లో వృద్ధి చెందుతాయి. అవేంటంటే.. సాధారణంగా శరీరంలో ఏదైనా ఒక భాగంలో నొప్పి, కాస్త అలసట, చికాకు అనిపిస్తే ఆరోగ్యం బాగోలేదని భావిస్తాం. కానీ కొన్ని వ్యాధులు ఎటువంటి స్పష్టమైన లక్షణాలు లేకుండా నెమ్మదిగా ఒంట్లో వృద్ధి చెందుతాయి. వీటిని 'అశ్రీవత్ణఅమ్ముంవం' అంటారు . ఇలాంటి వ్యాధులు ఆరోగ్యానికి తీవ్ర హాని కలిగిస్తాయి. అంతేకాకుండా వీటిని ఆలస్యంగా గుర్తించే ప్రమాదం కూడా ఉంది. కాబట్టి అలాంటి వ్యాధులు ఏమిటి? లక్షణాలు ఎందుకు కనిపించవు? వాటిని నివారించడానికి ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి? వంటి విషయాలు ఇక్కడ తెలుసుకుందాం..

లక్షణాలు లేకుండా కనిపించే వ్యాధులు ఏవంటే?

నిపుణుల అభిప్రాయం ప్రకారం.. మధుమేహం, అధిక రక్తపోటు, గుండె సంబంధిత సమస్యలు, థైరాయిడ్ అసమతుల్యతలు, కొన్ని రకాల క్యాన్సర్లు ప్రారంభ దశలలో ఎటువంటి లక్షణాలు లేకుండా ఉంటాయి. అవి నెమ్మదిగా శరీర అవయవాలను దెబ్బతీస్తాయి. చాలా మంది సాధారణంగా అలసట, నీరసాన్ని నిర్లక్ష్యం చేస్తుంటారు. తర్వాత ఇవి తీవ్రమైన సమస్యలకు దారితీస్తుంటాయి.

లక్షణాలు వెంటనే ఎందుకు కనిపించవు?

కొన్ని వ్యాధులు నెమ్మదిగా అభివృద్ధి చెందుతాయి. కాబట్టి లక్షణాలు వెంటనే స్పష్టంగా కనిపించవు. శరీరం కొంతకాలం పాటు అంతర్గత మార్పులను సమతుల్యంగా ఉంచడానికి ప్రయత్నిస్తుంది. ఫలితంగా ఆ వ్యక్తికి ఎటువంటి అసౌకర్యం కలగకపోవచ్చు. అంతేకాకుండా ప్రారంభ లక్షణాలు చాలా స్వల్పంగా ఉండటం వల్ల వాటిని సాధారణమైనవిగా భావించి విస్మరిస్తారు.

ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి?

ఇలాంటి వ్యాధులను నివారించడానికి క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం చాలా ముఖ్యం. సంవత్సరానికి ఒకసారి లేదా డాక్టర్ల సలహా మేరకు ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం ఉత్తమం. సమతుల్య ఆహారం, క్రమం తప్పని వ్యాయామం, తగినంత నిద్ర, ఒత్తిడి నియంత్రణ ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి సహాయపడతాయి. అందువల్ల శరీరంలో వచ్చే చిన్న చిన్న మార్పులను కూడా నిర్లక్ష్యం చేయకూడదు. ఏవైనా లక్షణాలు కనిపిస్తే, వెంటనే వైద్యుడిని సంప్రదించాలి. వ్యాధిని సకాలంలో గుర్తిస్తే చికిత్స సులభతరం అవుతుంది. తద్వారా భవిష్యత్తులో కనిపించే తీవ్రమైన సమస్యలను నివారించవచ్చు. నోట్: ఇక్కడ ఇచ్చిన సమాచారం కేవలం అవగాహన కోసం మాత్రమే. టీవీ9 తెలుగు దీనిని నిర్ధారించడం లేదు. పూర్తి సమాచారం కోసం వైద్య నిపుణులను సంప్రదించండి.

రోజూ ఒక అరటి పండు తింటే మీ ఒంట్లో జరిగేది ఇదే..

వీటి ముందు డాక్టర్లు కూడా దిగదుడుపే!

అరటి పండ్లు అందరికీ అందుబాటులో ఉండే పోషకాహారం. వీటిని సరైన పరిమాణంలో, సరైన పద్ధతిలో తినడం వల్ల ఆరోగ్యంపై సానుకూల ప్రభావాలు చూపుతాయి. ముఖ్యంగా అరటి పండ్లలో విటమిన్ సి, ప్రోటీన్, విటమిన్ బి6, పొటాషియం, మెగ్నీషియం వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. రోజూ ఒక అరటి పండు తినడం వల్ల శరీరానికి పలు ప్రయోజనాలు కలుగుతాయి.. అన్ని కాలాల్లో అందుబాటులో ఉండే అరటిపండ్లలో అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. వీటిని సరైన పరిమాణంలో, సరైన పద్ధతిలో తినడం వల్ల ఆరోగ్యంపై సానుకూల ప్రభావాలు చూపుతాయి. ముఖ్యంగా అరటి పండ్లలో విటమిన్ సి, ప్రోటీన్, విటమిన్ బి6, పొటాషియం, మెగ్నీషియం వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. రోజూ ఒక అరటి పండు తినడం వల్ల శరీరానికి పలు ప్రయోజనాలు కలుగుతాయి. కాబట్టి, రోజుకు ఒక అరటిపండు తినడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు ఏమిటో ఇక్కడ తెలుసుకుందాం.. ప్రతిరోజూ ఒక అరటిపండు తినడం వల్ల కలిగే ప్రయోజనాలు ఇవే గుండె ఆరోగ్యానికి ప్రయోజనకరం రక్తపోటును నియంత్రించుకోవాలనుకునేవారు ప్రతిరోజూ ఒక అరటిపండు తినడం ప్రారంభించాలి. అరటిపండులోని వివిధ పోషకాలు తీవ్రమైన, ప్రాణాంతకమైన గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గించడంలో ప్రభావవంతంగా పనిచేస్తాయని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. ఈ పండును తినడం వల్ల మూత్రపిండాల ఆరోగ్యంపై కూడా సానుకూల ప్రభావాన్ని చూపుతుంది. ఇది మూత్రపిండాల్లో రాళ్ల ప్రమాదాన్ని తగ్గించడంలో కూడా సహాయపడుతుంది. ఎముకలకు బలం అరటిపండ్లు ఎముకలను బలపరచడంలో కూడా సహాయపడతాయి.

అన్నం తింటే 'డయాబెటిస్' వస్తుందా? - నిపుణులు ఏమంటున్నారంటే!



అన్నం తినాలంటే భయపడుతున్నారా?

ఆరోగ్యానికి ఏ రైస్ బెస్ట్?

'అన్నం పరబ్రహ్మ స్వరూపం' అని అంటుంటారు పెద్దలు. భారతీయ ఆహారపు అలవాట్లలో వరి, గోధుమలతో తయారు చేసిన వంటకాలు ముఖ్యమైనవి. చాలా మందికి వేడి వేడి అన్నంలో నెయ్యి, కాస్త ఆవకాయ కలిపి తినందే ముద్ద కూడా దిగదు. ఇంకొందరు పొగలుగక్కే పులావ్ ను చికెన్ కర్రీతో లాగిస్తుంటారు. అయితే అన్నం ఎక్కువగా తీసుకుంటే "డయాబెటిస్ వస్తుంది" అనే అనుమానం చాలా మందిలో ఉంటుంది?. ఈ క్రమంలోనే కొన్నిసార్లు అసలు అన్నం జోలికే వెళ్లరు. మరి ఇందులో నిజమెంతో ఈ స్టోరీలో చూద్దాం. అన్నం ఎక్కువగా తింటే షుగర్ వస్తుందనో, అప్పటికే ఉన్న వాళ్లకు ఇంకా పెరుగుతుందనో భయంతో చాలా మంది దీనికి దూరంగా ఉంటారు. కానీ, ఈ విషయంలో మరీ అంత భయం అవసరం లేదంటున్నారు నిపుణులు. తినడంలో కొన్ని పద్ధతులు, జాగ్రత్తలు పాటిస్తే చాలని పేర్కొంటున్నారు. ప్రపంచంలో 50% పైగా ప్రజల ప్రధాన ఆహారం బియ్యమే. పూర్వం మూడు పూటలా అన్నాన్ని తింటూ శారీరక శ్రమ చేస్తూ దృఢంగా, ఆరోగ్యంగా ఉండేవారు. కానీ, ఇప్పుడు మారిన జీవనశైలి, ఆహారపు అలవాట్లు కారణంగా.. అన్నం తింటే షుగర్ లెవెల్స్ పెరుగుతాయన్న అనే నమ్మకం పెరిగిపోవడంతో చాలా మంది ఈ అలవాటును తగ్గించేస్తున్నారు. మధుమేహం ఆది, అంతం తేల్చే యత్నం! - "ఈటీవీ భారత్ డయాబెటీస్ క్యాంపెయిన్" మధుమేహం కేవలం అన్నం తినడం వల్ల మాత్రమే రాదు. నిజానికి, మధుమేహానికి అతి ముఖ్యమైన కారణం ఊబకాయమే. దీనికి మన జీవనశైలి, ఆహారపు అలవాట్లే ప్రధాన కారణం. ఉదయం వ్యాయామం చేయకపోవడం, జంక్ ఫుడ్ తినడం, బయటి ఆహారాన్ని ఎక్కువగా తినడం మధుమేహానికి ప్రధాన కారణం- డాక్టర్ అరుణ్ కేడియా

కారణాలు వేరే :

రక్తంలో గ్లూకోజ్ స్థాయి పెరగడానికి అన్నం తినడం మాత్రమే కారణం కాదంటున్నారు నిపుణులు. ప్రస్తుతం చాలా మందిలో శారీరక శ్రమ తగ్గిపోవటం, చాకెట్లు, స్వీట్స్, బేకరీ ఫుడ్స్, జంక్ ఫుడ్ వల్ల పరిస్థితి గాడి తప్పిందని చెబుతున్నారు. అంతేకాకుండా జీవనశైలిలో వస్తున్న మార్పులు, ఆధునిక పోకడలు ప్రతికూల ప్రభావం చూపుతున్నాయని పేర్కొంటున్నారు. సకాలంలో తినకపోవడం, రాత్రి మరీ ఆలస్యంగా తినటం, వేగంగా తినటం వల్ల కూడా అనేక రకాల అనారోగ్య సమస్యలు వస్తాయని తెలియజేస్తున్నారు. దీనితో పాటు రోజంతా కూర్చుని పనిచేయడం, శారీరకంగా చురుకుగా ఉండకపోవడం, అధిక బరువు ఉండటం డయాబెటిస్ కు కారణమని వెల్లడించింది.

ఇలా మేలు :

అన్నాన్ని పూర్తిగా మానేయడం కంటే, దాన్ని సరైన మోతాదులో తీసుకోవడం ఆరోగ్యానికి మంచిదంటున్నారు నిపుణులు. ఈ క్రమంలో గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉండే మిల్లెట్స్, బ్రౌన్ రైస్ వంటి వాటిని ఎంచుకోవచ్చని సూచిస్తున్నారు. అలాగే, అన్నంతో పాటు, కూరగాయలు, ఆకుకూరలు, పప్పు, పనీర్ వంటి ప్రొటీన్లు ఎక్కువగా తీసుకోవాలని సలహా ఇస్తున్నారు. తెల్ల బియ్యం తినడం వల్ల టైప్ 2 మధుమేహం వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది, బ్రౌన్ రైస్ తినడం వల్ల తక్కువ ప్రమాదం ఉంటుందని పేర్కొంది. గ్లైసెమిక్ ఇండెక్స్ అనేది ఆహారం తీసుకున్న తర్వాత రక్తంలో గ్లూకోజ్ స్థాయిని ఎంత త్వరగా పెంచుతుందో కొలిచే సూచిక. అధిక గ్లైసెమిక్ ఇండెక్స్ కలిగిన ఆహారాలు రక్తంలో గ్లూకోజ్ స్థాయిని వేగంగా పెంచుతాయని, ఈ సూచిక 0 నుంచి 100 వరకు మోతాదును కలిగి ఉంటుందని ఎవఽశ్రీఅఅవజూశ్రీబం పేర్కొంది. బియ్యం రకం, ధాన్యం నుంచి బియ్యం మిల్లు ఆడే పద్ధతిని అనుసరించి గ్లైసెమిక్ ఇండెక్స్ మారుతుందని, ముడిబియ్యం కంటే తెల్ల బియ్యంలో ఎక్కువ జీఐ కలిగి ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. దేశవాళీ బియ్యం, ఎర్రబియ్యంలో అధిక పీచు, పోషకాల కారణంగా తక్కువ జీఐ విలువ ఉంటుందని అంటున్నారు.

తినడానికి పద్ధతుంది :

ఫైబర్, ప్రొటీన్ ఎక్కువగా ఉన్న కూరగాయలు, పప్పులు, గింజలు, కొబ్బరినూనె కలిపి అన్నం తినడం వల్ల రక్తంలో గ్లూకోజ్ విడుదల నెమ్మదిస్తుందని నిపుణులు చెబుతున్నారు. అన్నంతో పాటు పప్పు, కూరగాయలు, నెయ్యి లేదా మాంసం కలిపి తింటాం కాబట్టి చక్కెర స్థాయిల విషయంలో అంతగా భయం అవసరం లేదని సూచిస్తున్నారు. అన్నం పరిమితంగానైనా తింటూ, సమతులాహారం తీసుకుంటూ వ్యాయామం చేయడం వల్ల ఆరోగ్యానికి మంచిదని సలహా ఇస్తున్నారు. అంతేకాకుండా అన్నం మెల్లగా నములుతూ తినడం వల్ల రక్తంలో గ్లూకోజ్ పెరగడాన్ని నియంత్రించవచ్చని పేర్కొంటున్నారు. అలాగే, వయసును, శారీరక శ్రమను బట్టి తినే అన్నం పరిమాణంలో మార్పు చేసుకోవాలని వివరిస్తున్నారు. అన్నంలో నిమ్మరసం కలిపి తినటం వల్ల జీఐ తగ్గుతుందని తెలియజేస్తున్నారు. ఇక్కడ మీకు అందించిన ఆరోగ్య సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిది.

రోజుకు 10 నిమిషాల పరుగుతో ఇన్ని లాభాలా!

జబ్బుల ముప్పు తక్కువట! - చాలా ప్రయోజనాలు ఉన్నాయంటున్న నిపుణులు



సంపూర్ణ ఆరోగ్యం సొంతమవ్వాలంటే ఆహారంతోపాటు వ్యాయామం చాలా ముఖ్యం. ఈ క్రమంలో రోజుకు కనీసం 10 నిమిషాలు పరుగెత్తినా శారీరక, మానసిక ఆరోగ్యం పుంజుకుంటుందని నిపుణులు చెబుతున్నారు. దీన్ని ఎప్పుడైనా, ఎక్కడైనా చేయొచ్చని అంటున్నారు. వేగంగా పరుగెత్తినా, నెమ్మదిగా పరుగెత్తినా బోలెడన్ని లాభాలు ఉంటాయని పేర్కొంటున్నారు. మరి, అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం!

బలం పుంజుకుంటుంది :

ఎలాంటి ఎక్సర్ సైజ్ చేసినా ముందుగా కోరుకునేది బలంగా తయారవటం. ఇందుకు పరుగు ఎంతగానో ఉపయోగపడుతుందంటున్నారు నిపుణులు. పరుగెత్తటం వల్ల గుండె, ఊపిరితిత్తులు వేగంగా పనిచేస్తాయట. రక్త ప్రసరణ, రక్తనాళాల పనితీరు పుంజుకుంటుందని చెబుతున్నారు. దీంతో శరీర సామర్థ్యం, బలం పెరుగుతుందని పేర్కొంటున్నారు. పరుగెత్తినప్పుడు శరీరంలో మొండెం, తుంటి, కాళ్ల వంటి భాగాల్లోని పెద్ద కండరాల్నీ పాల్గొంటాయని నిపుణులు చెబుతున్నారు. అందువల్ల అవి బలంగా, దృఢంగా తయారువుతాయట. తద్వారా వయసు మీద పడుతున్న కొద్దీ కండరాలు క్షీణించటమనే సమస్య తగ్గుతుందని వివరిస్తున్నారు. పరుగు వల్ల మానసిక ఆరోగ్యం, ఆత్మవిశ్వాసం, ఆరోగ్యకరమైన వృద్ధాప్యం, జీవన నాణ్యతను గణనీయంగా మెరుగుపరుస్తాయని పేర్కొంది.

జబ్బుల ముప్పు తక్కువ :

పరుగెత్తటం వల్ల రక్తంలో గ్లూకోజ్, కొలెస్ట్రాల్ మోతాదులు తగ్గుతాయంటున్నారు నిపుణులు. బరువు నియంత్రణలో ఉంటుందట. ఫలితంగా గుండె, లివర్, డయాబెటిస్ ముప్పులు తగ్గుముఖం పడతాయని చెబుతున్నారు. ఈ క్రమంలో పరుగెత్తని వారితో పోలిస్తే పరుగెత్తే వారిలో గుండెజబ్బుతో మరణించటం సగానికి సగం తక్కువని పలు అధ్యయనాల్లో వెల్లడైంది. రోజుకు 5-10 నిమిషాలు, గంటకు 6 మైళ్ల కంటే తక్కువ నెమ్మదైన వేగంతో పరుగెత్తడం కూడా, అన్ని కారణాల వల్ల సంభవించే మరణాలు, హృదయ సంబంధ వ్యాధుల ప్రమాదాన్ని గణనీయంగా తగ్గిస్తుందని పేర్కొంది. ప్రతిరోజూ పరుగెత్తటం వల్ల విశ్రాంతి తీసుకునే సమయంలో గుండె కొట్టుకునే వేగమూ తక్కువగా ఉంటుందని నిపుణులు తెలియజేస్తున్నారు. ఇది మొత్తంగా ఆరోగ్యానికి, శరీర సామర్థ్యానికి ముఖ్యమైన సూచిక అంటున్నారు.

కంటి నిండా నిద్ర :

సంపూర్ణ ఆరోగ్యానికి ప్రశాంతమైన నిద్ర చాలా ముఖ్యం. రోజంతా అలసిపోయిన శరీరానికి రాత్రి నిద్ర కొత్త శక్తి అందేలా చేస్తుంది. అందుకే, ఉదయం నిద్ర లేచాక హుషారుగా ఉంటాం. ఈ క్రమంలో వ్యాయామంతో త్వరగానే కాదు, గాఢంగానూ నిద్ర పడుతుందంటున్నారు నిపుణులు. అయితే, మరీ పొద్దుపోయాక పరుగెత్త వద్దని చెబుతున్నారు. ఎందుకంటే, పరుగు వంటి ఏరోబిక్ వ్యాయామాలతో ఎండార్ఫిన్లు విడుదలవుతాయట. ఇవి శక్తిని, అప్రమత్తతను పెంచుతాయని తెలియజేస్తున్నారు. అందుకే, రాత్రిపూట త్వరగా నిద్ర పట్టకుండా చేయొచ్చని పేర్కొంటున్నారు.

మోకాళ్లు, వెన్ను బలోపేతం :

పరుగెత్తితే మోకాళ్లు దెబ్బతింటాయని చాలామంది భావిస్తుంటారు. వాస్తవానికి, తరచూ పరిగెత్తే వారికి మోకాళ్లు, వెన్ను సమస్యలు తక్కువ వస్తాయంటున్నారు నిపుణులు. సాధారణంగా పరుగెత్తే వారితో పోలిస్తే మారథన్ క్రీడాకారులకు కీళ్లు అరిగే ముప్పు సుమారు 50 శాతం తక్కువగా ఉంటుందని ఒక అధ్యయనంలో వెల్లడైంది. ఆటల్లో భాగంగా పరుగెత్తే వారిలోనూ మోకాళ్లు, తుంటి సమస్యలు తక్కువని తేలింది.

జ్ఞాపకశక్తి మెరుగు :

మనలో కొంతమంది చిన్న చిన్న విషయాలను తరచూ మరిచిపోతుంటారు. అయితే, పరుగెత్తటం వల్ల మెదడులో జ్ఞాపకశక్తి, నేర్చుకోవటంతో ముడిపడిన హిప్పోక్యాంపస్ పరిమాణం పెరిగేలా చేస్తుందని ష్ట్రశీజూఎఅఅంఎవఎఅఅఅవ పేర్కొంది. ఎక్సర్ సైజ్ చేసేవారిలో ఈ భాగం పెద్దగా ఉంటున్నట్టు తెలిపింది.

ఉత్సాహం ఉరకలు :

పరుగెత్తటం వంటి వ్యాయామాలతో ఆనందం, సంతోషం కలిగించే ఎండార్ఫిన్లు విడుదలవుతాయంటున్నారు నిపుణులు. ఇవి మానసిక ధోరణిని, ఏకాగ్రతను, ఆరోగ్యంగా ఉన్నామనే భావనను పెంపొందిస్తాయంటున్నారు నిపుణులు. రోజుకు కేవలం 15 నిమిషాలు పరుగెత్తినా డిప్రెషన్ ముప్పు సుమారు 26 శాతం తగ్గుతున్నట్లు పలు అధ్యాయనాల్లో వెల్లడైంది. ఒకవేళ ఇప్పటికే ఉన్న డిప్రెషన్, ఆందోళన లక్షణాలూ తగ్గుముఖం పడతాయని తేలింది. ఆరు బయట పరుగెత్తితే ఇంకా మంచిదట. ప్రకృతిలో పచ్చని చెట్ల మెరుగుపడుతుందని వెల్లడైంది.


ఒత్తిడి తగ్గుముఖం :

పరుగెత్తటం వల్ల మానసిక ఒత్తిడికి దారితీసే అడ్రినలిన్, కార్టిసాల్ వంటి హార్మోన్ల మోతాదులు అదుపులో ఉంటాయంటున్నారు నిపుణులు. దీంతో బాధ, విచారం తగ్గుతాయని చెబుతున్నారు.

వాస్తవిక లక్ష్యాలు :

రోజుకు ఎంతసేపు, ఏ టైంలో పరుగెత్తాలో ముందే నిర్ణయించుకుంటే పాటించటానికి వీలుంటుంది. శరీర సామర్థ్యాన్ని పెంచుకోవటం, బరువు తగ్గటం, పందెంలో పాల్గొనటం వంటి అవసరాలను బట్టి ఎంత వేగంతో, ఎంత సమయం పరుగెత్తాలనేది ఆధారపడి ఉంటుందంటున్నారు నిపుణులు. లక్ష్యం ఏదైనా సరే, దాన్ని ఆచరించటానికి వీలుండేలా చూసుకోవాలట. అంటే, జీవనశైలి, సామర్థ్యాలు వంటి వాటిని పరిగణనలోకి తీసుకోవాలని సూచిస్తున్నారు. పరుగెత్తటం ప్రారంభించే వారు ముందు నెమ్మదిగా మొదలు పెట్టాలని సలహా ఇస్తున్నారు. దూరం, వేగం కన్నా ఆనందిస్తూ పరుగెత్తటం ముఖ్యమట. పురోగతి సాధిస్తున్న కొద్దీ సమయం పెంచుకోవాలని అంటున్నారు. ఇక్కడ మీకు అందించిన ఆరోగ్య సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిది.

ముఖంపై మెరుపు తగ్గుతోందా? ఈ ఫేస్ ప్యాక్స్‌తో మీరు ఊహించని మెరిసే చర్మం మీ సొంతం!



ఎండాకాలం వచ్చిందంటే చాలు సూర్యుడి ప్రతాపానికి చర్మం తన సహజ సిద్ధమైన కాంతిని కోల్పోతుంది. ఎండ వేడి వల్ల ముఖం డల్‌గా, నీరసంగా మారడం సాధారణం. అయితే ప్రకృతి మనకు అందించిన తియ్యని మామిడి పండు కేవలం రుచిలో మాత్రమే కాదు, చర్మ సౌందర్యాన్ని కాపాడటంలో కూడా అద్భుతంగా పనిచేస్తుంది. మామిడి పండులో ఉండే విటమిన్ జ,ూ చర్మ రంధ్రాల్లోకి చొచ్చుకుని పోయి మృతకణాలను తొలగిస్తాయి. రసాయనాలతో కూడిన క్రీముల కంటే ఈ పండు గుజ్జు చర్మానికి సహజమైన నిగారింపును ఇస్తుంది.

సూర్యరశ్మి ప్రభావంతో నల్లగా మారిన చర్మానికి మామిడి పండు ఒక సంజీవనిలా మారుతుంది. ఇది చర్మంపై ఉండే నల్ల మచ్చలను తొలగించి, పట్టులాంటి మృదుత్వాన్ని అందిస్తుంది. వేసవి తాపాన్ని తీర్చుకుంటూనే ముఖాన్ని మెరిపించే కొన్ని ప్రత్యేకమైన మ్యాంగో ఫేస్ ప్యాక్స్ గురించి ఇప్పుడు వివరంగా తెలుసుకుందాం. చర్మ స్వభావాన్ని బట్టి వీటిని సులభంగా ఇంట్లోనే తయారు చేసుకోవచ్చు. ఎన్ఎల్ఎమ్ (చీవీ) అధ్యయనాల ప్రకారం మామిడిలోని యాంటీ ఆక్సిడెంట్స్ ముడతలను నివారించి, చర్మాన్ని యవ్వనంగా ఉంచుతాయి.

తేనె, పెరుగుతో..

చర్మం తేమగా, మృదువుగా ఉండటానికి మామిడి గుజ్జుకు ఒక స్పూన్ తేనె కలిపి ముఖానికి రాసుకోవాలి. ఈ మిశ్రమాన్ని 15 నిమిషాల పాటు ఉంచి ఆరిన తర్వాత కడిగేస్తే, తేనె మాయిశ్చరైజర్‌లా పనిచేసి ముఖాన్ని తాజాగా మారుస్తుంది. ఒకవేళ ఎండ వల్ల చర్మం నల్లగా మారినట్లయితే, మామిడి గుజ్జుకు ఒక స్పూన్ పెరుగు కలిపి ప్యాక్ వేసుకోవాలి. పెరుగులోని లాక్టిక్ యాసిడ్ చర్మాన్ని శుభ్రపరిస్తే, మామిడి గుజ్జు సహజమైన గ్లోను ఇస్తుంది. ఈ ప్యాక్ ముఖంలోని నల్లమచ్చలను తగ్గించడమే కాకుండా చర్మానికి అవసరమైన తేమను అందిస్తుంది.

మొటిమల నివారణ

జిడ్డు చర్మం లేదా మొటిమల సమస్య ఉన్నవారు మామిడి గుజ్జుతో పాటు ముల్తానీ మట్టి, కొంచెం రోజ్ వాటర్ కలిపి పేస్ట్‌లా చేసుకోవాలి. ఇది చర్మ రంధ్రాలను శుభ్రపరిచి జిడ్డును తొలగిస్తుంది. చర్మంపై మృతకణాలు పేరుకుపోయి ముఖం కాంతిహీనంగా అనిపిస్తే, మామిడి గుజ్జుకు ఓట్స్ పౌడర్, పాలు కలిపి మృదువుగా స్క్రబ్ చేయాలి. దీనివల్ల డెడ్ సెల్స్ తొలగిపోయి చర్మం తాజాగా మారుతుంది. అయితే ఈ ఫేస్ ప్యాక్స్ వాడే ముందు ప్యాచ్ టెస్ట్ చేసుకోవడం మంచిది. ఎప్పుడూ తాజా మామిడి పండు గుజ్జునే వాడటం వల్ల ఉత్తమ ఫలితాలు పొందవచ్చు. వేసవిలో చర్మ సంరక్షణ కోసం ఖరీదైన పార్లర్ల చుట్టూ తిరగాల్సిన పనిలేదు. పండ్ల రాజు మామిడిని సరైన పద్ధతిలో ఉపయోగిస్తే నిగనిగలాడే చర్మం మీ సొంతమవుతుంది.

పచ్చని పొలాల మధ్య సందడి చేస్తున్న అనుపమ.. ఫోటోలు వైరల్!



అనుపమ పరమేశ్వరన్.. ఒకప్పుడు చాలా సెలెక్టివ్ గా పాత్రలు ఎంచుకుంటూ చాలా పద్ధతిగా కనిపించి ప్రేక్షకులను ఆకట్టుకుంది. ముఖ్యంగా ఈ మలయాళీ ముద్దుగుమ్మకు తెలుగులో భారీగానే ఆఫర్లు వచ్చాయి. దీంతో అమ్మడు రేంజ్ స్టార్ స్టేటస్ కి పెరిగిపోతుందని అందరూ అనుకున్నారు.. కానీ అనూహ్యంగా అనుపమ పరమేశ్వరన్ కి అవకాశాలు తగ్గిపోయాయి. దాంతో కొన్నాళ్లు ఇండస్ట్రీకి దూరంగా ఉన్న ఈమె.. మళ్లీ రెట్టింపు వేగంతో ఇండస్ట్రీలోకి అడుగు పెట్టింది. వరుస సినిమాలు చేస్తూ ప్రేక్షకులను అలరిస్తోంది. ఇటీవల పరదా అంటూ ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈమె.. ఈ సినిమాతో పెద్దగా ఆకట్టుకోలేదు. మళ్ళీ ఇప్పుడు బెల్లంకొండ సాయి శ్రీనివాస్ తో కలిసి 'కిష్కింధపురి' అనే సినిమా చేసింది. ఎన్నో అంచనాల మధ్య వచ్చిన ఈ సినిమా మంచి పాజిటివ్ టాక్ కూడా దక్కించుకున్న విషయం తెలిసిందే. ఇప్పుడు 'బైసన్' అనే మరో సినిమాలో నటిస్తోంది అనుపమ. ఈ సినిమాకు సంబంధించిన ప్రతి అప్డేట్ ను తన సోషల్ మీడియా ఖాతాలో రిలీజ్ చేస్తూ అభిమానులకు చేరువయ్యే ప్రయత్నం చేస్తుంది. అలాగే మరొకవైపు సోషల్ మీడియాలో యాక్టివ్గా ఉంటూ వరుస ఫోటోలు షేర్ చేస్తూ ప్రేక్షకులను అలరిస్తోంది ఈ ముద్దుగుమ్మ. అందులో భాగంగానే తాజాగా అనుపమ షేర్ చేసిన ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయి. తాజాగా రెడ్ చుడీదార్ ధరించిన ఈమె.. పచ్చని పొలాల మధ్య పరవశించిపోతూ చూపరులను ఆకట్టుకుంది. ముఖ్యంగా ఆహ్లాదకరమైన వాతావరణంలో మనసును ఉత్సాహపరిచేలా ఫోటోలు షేర్ చేసింది అనుపమ. నిజానికి ఈ మధ్యకాలంలో ఇలాంటి ఫోటోలు షేర్ చేసి చాలా రోజులు అయింది అంటూ అభిమానులు కూడా కామెంట్లు చేస్తున్నారు. ఏది ఏమైనా అనుపమ షేర్ చేసిన ఈ ఫోటోలు మాత్రం అభిమానులను విపరీతంగా ఆకట్టుకుంటున్నాయి. అనుపమ కెరియర్ విషయానికి వస్తే.. 'ప్రేమమ్' సినిమాలో చిన్న పాత్ర పోషించిన అనుపమ.. ఈ మలయాళం చిత్రంతోనే తన కెరీర్ ను మొదలుపెట్టింది. ఆ తర్వాత తెలుగులో నితిన్ హీరోగా, త్రివిక్రమ్ దర్శకత్వంలో వచ్చిన అ ఆ సినిమాలో నటించి ఆకట్టుకుంది. ఈ సినిమా తర్వాత శతమానం భవతి సినిమా చేసి ఓవర్ నైట్ లోనే స్టార్ సెలబ్రిటీ అయిపోయింది అనుపమ. మధ్యలో రంగస్థలం సినిమాలో అవకాశం వచ్చిందని ఈమెనే రిజెక్ట్ చేసిందని కొంతమంది లేనిపోని రూమర్స్ క్రియేట్ చేశారు. వాటి వల్ల ఆరు నెలల పాటు ఇండస్ట్రీకి దూరంగా ఉన్న అనుపమ మళ్లీ అన్నింటిని చక్కబెట్టుకుని వరుస అవకాశాలు అందుకుంటూ బిజీగా మారింది. అలా సౌత్ లో దాదాపు చాలామంది హీరోలతో నటించి మంచి పేరు దక్కించుకుంది. ఇప్పుడు కం బ్యాక్ లో వరుస చిత్రాలతోనే కాదు ఆ చిత్రాలతో సక్సెస్ కూడా అందుకుంటూ పాన్ ఇండియా హీరోయిన్ అయ్యే దిశగా అడుగులు వేస్తోంది. మరి ఈ అమ్మడి కెరీర్ కు మంచి బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ అందించే సినిమా ఎప్పుడు పడుతుందో చూడాలి







ముద్దుగుమ్మకు మరో లైఫ్ అండ్ డెత్ మ్యాటర్..!

సినిమా ఇండస్ట్రీలో హీరోలకు, హీరోయిన్స్‌కి ప్రతి సినిమా లైఫ్ అండ్ డెత్ మ్యాటర్ అనడంలో సందేహం లేదు. ముఖ్యంగా కెరీర్ ఆరంభంలో ప్రతి సినిమా విషయంలోనూ జాగ్రత్తగా ఉండాలి, లేదంటే ఫ్లాప్ వచ్చి కెరీర్ మొత్తం నాశనం అయ్యే అవకాశాలు ఉంటాయి. అందుకే కెరీర్ ఆరంభంలో నటీనటుల ఎంపిక సరిగ్గా లేకుంటే మొత్తం కెరీర్ ఎఫెక్ట్ కావడం మనం చూస్తూ ఉన్నాం. కెరీర్ ఆరంభంలో రెండు మూడు వరుస హిట్స్ పడితే స్టార్‌డం దక్కించుకోవడం జరుగుతుంది. అదే కెరీర్ ఆరంభంలో ఫ్లాప్స్ పడితే కెరీర్‌లో ముందుకు సాగడమే కష్టం అవుతుంది. అందుకే బాలీవుడ్‌తో పాటు అన్ని భాషల ఇండస్ట్రీలోనూ హీరోయిన్స్ కెరీర్ పరంగా నిలదొక్కుకోవాలంటే మినిమం హిట్స్ పడాల్సిందే. కానీ జాన్వీ కపూర్ లక్కీగా పెద్ద హిట్స్ పడకున్నా తన అందంతో పాటు, తన బ్యాక్ గ్రౌండ్ కారణంగా ఇండస్ట్రీలో నెగ్గుకు వస్తున్న విషయం తెల్సిందే. జాన్వీ కపూర్ బాలీవుడ్ ఎంట్రీ శ్రీదేవి నటవారసురాలిగా ఇండస్ట్రీలో అడుగు పెట్టిన జాన్వీ కపూర్‌కి మంచి ఆరంభం లభించింది. అయితే కమర్షియల్‌గా బిగ్ సక్సెస్‌లను దక్కించుకోవడంలో జాన్వీ కపూర్ విఫలం అయింది. అయినా కూడా సోషల్ మీడియాలో ఈమె అందాల ఆరబోత ఫోటోలు షేర్ చేయడం ద్వారా ఇండస్ట్రీలో ఎప్పటికప్పుడు గుర్తింపు దక్కించుకుంటూ వచ్చింది. జాన్వీ కపూర్ అందంతో ఆకట్టుకోవడంతో సినిమాల్లో ఆఫర్లు దక్కించుకుంటూ ఉంది. ఆ మధ్య వచ్చిన పరమ్ సుందరి సినిమాతో జాన్వీ కపూర్ ఖచ్చితంగా బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని సొంతం చేసుకుంటుందని అంతా భావించారు. ఆమె కూడా పరమ్ సుందరి విషయంలో చాలా ఆసక్తిని పెంచుకుంది. కానీ నిరాశనే మిగిల్చిన విషయం తెల్సిందే. ఇప్పుడు ఈమె వరుణ్ ధావన్‌తో కలిసి 'సన్నీ సంస్కారికి తులసి కుమారి' సినిమాతో రాబోతున్న విషయం తెల్సిందే. సన్నీ సంస్కారికి తులసి కుమారి మూవీ ఈ సినిమాను దసరా కానుకగా ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. అక్టోబర్ 2న విడుదల కాబోతున్న ఈ సినిమాతో జాన్వీ కపూర్ హిట్ కొట్టే అవకాశాలు ఉన్నాయని నమ్మకంగా ఉన్నారు. జాన్వీ కపూర్ ఈ సినిమాలో వరుణ్ ధావన్ తో కలిసి చేసిన రొమాన్స్ సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలిచే అవకాశాలు ఉన్నాయి అని విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. సోషల్ మీడియాలో ఇప్పటికే ఈ సినిమాకు మంచి బజ్ క్రియేట్ అయింది. ఇప్పటికే ఈ సినిమాకు యూ/ఎ సర్టిఫికెట్ వచ్చింది. ధర్మ నేపథ్యంలో రూపొందిన ఈ రొమాంటిక్ కామెడీ సినిమాలో విభిన్నమైన ప్రేమ కథలు ఉండబోతున్నాయట. బ్రేకప్ లవ్ స్టోరీలతో పాటు, కొత్త ప్రేమలు ఎలా పుడుతాయి, ఆ సమయంలో భావోద్వేగాలు ఎలా ఉంటాయి అనేది సరదాగా చూపించే ప్రయత్నాన్ని దర్శకుడు చేశాడని మేకర్స్ చెబుతున్నారు. రామ్ చరణ్ పెద్ది మూవీలో జాన్వీ కపూర్ జాన్వీ కపూర్ బాలీవుడ్‌లో ఇప్పటికే చేసిన సినిమాలు బాక్సాఫీస్ వద్ద నిరాశ పరుస్తూ వచ్చాయి. పరమ్ సుందరి మాదిరిగా ఈ సినిమా సన్నీ సంస్కారికి తులసి కుమారి సినిమా బాక్సాఫీస్ వద్ద నిరాశ పరిస్తే జాన్వీ కపూర్ కి హిందీలో ఆఫర్లు తగ్గే ప్రమాదం ఉందని విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. అందుకే బాలీవుడ్‌లో జాన్వీ కపూర్‌కి ఈ సినిమా లైఫ్ అండ్ డెత్ మ్యాటర్ అన్నట్లుగా మారింది. కేవలం జాన్వీ కపూర్‌కి మాత్రమే కాకుండా వరుణ్ ధావన్ విషయంలోనూ ఇదే పరిస్థితి. ఆయన గత చిత్రాలు బాక్సాఫీస్ వద్ద నిరాశ పరిచాయి. అందుకే ఈ సినిమా విషయమై ఆయన ఫ్యాన్స్ చాలా ఆసక్తిగా ఉన్నారు. వీరిద్దరికీ ఈ సినిమా ఎంత ముఖ్యమో అనేది సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతోంది. ఆకట్టుకునే అందంతో పాటు నటనలో ప్రతిభ ఉన్న జాన్వీ కపూర్‌కి ఈ సినిమా, రామ్ చరణ్ తో చేస్తున్న పెద్ది సినిమా హిట్‌ను అందిస్తాయా అనేది చూడాలి.

రాణి ముఖర్జీ ఆ గొలుసు వెనుక స్టోరీ

'మిసెస్ ఛటర్జీ వర్సెస్ నార్వే' సినిమాలో ప్రధాన పాత్రలో నటించిన రాణి ముఖర్జీకి ఉత్తమ నటిగా జాతీయ అవార్డ్ దక్కిన విషయం తెల్సిందే. జాతీయ అవార్డ్‌ను రాష్ట్రపతి చేతుల మీదుగా అందుకున్న రాణి ముఖర్జీ వార్తల్లో నిలిచింది. ఇటీవల ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో జరిగిన కార్యక్రమంలో రాణి ముఖర్జీ పాల్గొన్నారు. ఆ సమయంలో ఆమె ధరించిన చీరతో పాటు, ఆమె మెడలో ధరించిన గొలుసు కూడా అందరి దృష్టిని ఆకర్షించింది. ఆమె మెడలో ధరించిన గొలుసుపై అదిరా అనే పేరు ఉండటం అందరి దృష్టిని ఆకర్షించింది. చాలా మంది ఆ సమయంలో దాన్ని ఒక డిజైన్‌గానే భావించారు. సోషల్ మీడియాలో గొలుసుపై అదిరా అక్షరాలను చూసి అంతా కూడా ఆశ్చర్యం వ్యక్తం చేశారు. సోషల్ మీడియాలో కొన్ని రోజుల్లోనే ఆ గొలుసు గురించి ప్రముఖంగా చర్చ జరిగింది. దాంతో రాణి ముఖర్జీ స్పందించింది. జాతీయ అవార్డ్ దక్కించుకున్న రాణి ముఖర్జీ ప్రతి నటికి నటుడికి జాతీయ అవార్డ్ అనేది లైఫ్ టైమ్ అచీవ్‌మెంట్ లాంటిది. నాకు జాతీయ అవార్డ్ వచ్చిన సమయంలో చాలా మంది నేను అవార్డ్‌ను అందుకోవడం చూడాలి అనుకున్నారు. ముఖ్యంగా నా కూతురు అదిరా నేను జాతీయ అవార్డ్‌ను అందుకోవడంను చూడాలని అనుకుంది. కానీ ఆమె వయసు 14 ఏళ్ల వయసు లోపు ఉండటం వల్ల అక్కడకు రాలేక పోయింది. అవార్డ్ కార్యక్రమంకు 14 ఏళ్లు పూర్తి అయిన వారికి మాత్రమే అవకాశం ఇచ్చారు. అందుకే అదిరా కి అక్కడకు వచ్చే అవకాశం దక్కలేదు. అందుకే అదిరా నేను అవార్డ్ అందుకోవడం చూడలేదు. తను కార్యక్రమంకు రాకపోవడం నాకు చాలా బాధను కలిగించింది. అందుకే తను రాకున్నా తన గుర్తుగా ఏమైనా నా వెంట ఉంటే బాగుంటుంది అనుకున్నాను. అందుకే అదిరా పేరు ఉన్న గొలుసు ధరించాను అంటూ తాజా ఇంటర్వ్యూలో రాణి ముఖర్జీ చెప్పింది. అదిరా పేరుతో ఉన్న గొలుసుతో... అదిరా పేరుతో ఉన్న గొలుసు ధరించడం వల్ల కార్యక్రమానికి నా కూతురు వచ్చినట్లుగా అనిపించింది, చాలా మంది రాణి ముఖర్జీ తన వెంట కూతురును కూడా తీసుకు వెళ్లింది అంటూ సోషల్ మీడియాలో నా గొలుసు గురించి మాట్లాడుకోవడం నేను చూశాను. అవార్డ్ వేడుకలో నేను నా కూతురుతో ఉన్నట్లుగానే అనిపించింది. సోషల్ మీడియాలో ప్రస్తుతం ఈ విషయం గురించి, నా కూతురు గురించి ప్రముఖంగా మాట్లాడుకోవడం వల్ల అదిరా కూడా నాతో పాటు అవార్డ్ వేడుకకి వచ్చినట్లు అనిపించింది అంటూ రాణి ముఖర్జీ ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చింది. రాణి ముఖర్జీ తన కూతురుపై ఉన్న ప్రేమను ఇలా చూపించింది. ఆ మధ్య రాణి ముఖర్జీ తన కూతురు ఇండస్ట్రీలో అడుగు పెట్టే అవకాశం ఉంది అంటూ చెప్పుకొచ్చింది అంటూ వార్తలు వచ్చాయి. కానీ తాజా ఇంటర్వ్యూలో మాత్రం అదిరా ఇండస్ట్రీ ఎంట్రీ గురించి స్పందించలేదు. మిసెస్ చటర్జీ వర్సెస్ నార్వే సినిమా.. 2023లో విడుదలైన మిసెస్ చటర్జీ వర్సెస్ నార్వే సినిమాలో రాణి ముఖర్జీ పాత్ర అందరి దృష్టిని ఆకర్షించింది. ఈ లీగల్ డ్రామాకి ఆషిమా చిబ్బర్ దర్శకత్వం వహించారు. రాణి ముఖర్జీ, అనిర్బన్ భట్టాచార్య, నీనా గుప్తా, జిమ్ సర్భ్ లు నటించారు. ఈ సినిమా అనురూప్ భట్టాచార్య, సాగరికా చక్రవర్తి అనే భారతీయ వలస దంపతుల నిజ జీవిత కథ నుండి ప్రేరణ పొందింది. ఈ సినిమాకు థియేట్రికల్ రిలీజ్ సమయంలో పాజిటివ్ రివ్యూలు వచ్చినప్పటికీ కమర్షియల్‌గా భారీ వసూళ్లు నమోదు కాలేదు. అయినా కూడా రాణి ముఖర్జీ కి మంచి ప్రశంసలు దక్కాయి. 2025 భారత ప్రభుత్వం ప్రకటించిన 71వ జాతీయ చలన చిత్ర అవార్డ్‌ల్లో రాణి ముఖర్జీకి ఉత్తమ నటిగా అవార్డ్ దక్కింది. సినిమా కమర్షియల్‌గా భారీ విజయాన్ని సొంతం చేసుకోలేక పోయినా కూడా జాతీయ అవార్డ్ దక్కడంతో రాణి



రష్మిక ధామా ట్రైలర్ వచ్చేసింది!

రష్మిక మందన్న.. నేషనల్ క్రష్ గా గుర్తింపు తెచ్చుకున్న ఈమె ఒకవైపు ఫ్యామిలీ ఓరియెంటెడ్.. మరొకవైపు మాస్ ఓరియంటెడ్ చిత్రాలు చేస్తూ ప్రేక్షకులను అలరిస్తోంది.. అలాంటి ఈమె తాజాగా హారర్ జానర్ లోకి అడుగుపెట్టిన విషయం తెలిసిందే. అందులో భాగంగానే బాలీవుడ్ లో ఆమె నటిస్తున్న హారర్ చిత్రం థామా.. ఆయుష్మాన్ ఖురానా హీరో గా నటిస్తున్న ఈ సినిమాలో రష్మిక మందన్న హీరోయిన్ గా నటిస్తోంది. ప్రముఖ బాలీవుడ్ నిర్మాణ సంస్థ మాడాక్ ఫిలిమ్స్ బ్యానర్ నుంచి వస్తున్న మోస్ట్ యాంటిసిపేటెడ్ మూవీ అని చెప్పవచ్చు. నిజానికి ఈ బ్యానర్ పై అభిమానులలో ఎప్పటికీ కూడా క్యూరియాసిటీ ఉంటుందని చెప్పాలి. ఎందుకంటే ఈ బ్యానర్ పై ఇప్పటివరకు భేదియా, మూంజ్యా, స్త్రీ వంటి సినిమాలు వచ్చి బ్లాక్ బస్టర్ విజయాన్ని అందుకున్నాయి. ఇప్పుడు అదే కోవాలో రాబోతున్న ఈ సినిమాపై కూడా అంచనాలు భారీగా పెరిగిపోయాయి. ఆదిత్య సర్పోత్దార్ దర్శకత్వంలో వస్తున్న ఈ సినిమా అక్టోబర్ 21న దీపావళి సందర్భంగా విడుదల కాబోతోంది. విడుదల తేదీ దగ్గర పడుతున్న నేపథ్యంలో ప్రమోషన్స్ జోరుగా చేపట్టారు చిత్ర బృందం.. అందులో భాగంగానే హిందీలో ఈ సినిమా ట్రైలర్ ను విడుదల చేశారు. భేదియా , మూంజ్యా సినిమాలను కలుపుతూ థామా సినిమాను తెరకెక్కించినట్లు అనిపిస్తోంది. వందల ఏళ్ళ క్రితం యక్షసన్ అనే ఒక వాంపైర్ ఉంటారు. అతను ఒకరి దగ్గర బందీలై ఉంటారు. అతడిని హీరో కలవడంతో హీరోకి కూడా ఆ వాంపైర్ లక్షణాలు వస్తాయి. దాంతో తెలియకుండానే కొన్ని దుష్టశక్తులతో పోరాటం చేస్తూ ఉంటాడు. ఇక ఇలాంటి ఎలిమెంట్స్ తోనే ట్రైలర్ ను కట్ చేయడం జరిగింది. ఇందులో ఆయుష్మాన్ , నవాజుద్దీన్ సిద్ధికి, రష్మిక కనిపించారు. అలాగే హీరో తండ్రిగా పరేష్ రావల్ కామెడీ పాత్ర పోషించినట్లు చూపించారు. అన్ని రకాల ఎలిమెంట్స్ ని యాడ్ చేస్తూ ట్రైలర్ రిలీజ్ చేయడంతో ఇది కాస్త ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ గా మారింది.. అసలే బాలీవుడ్లో ఛావా తర్వాత సికందర్ మూవీ చేసి డిజాస్టర్ ను మూటగట్టుకున్న రష్మిక ఈ సినిమాతో సక్సెస్ అవ్వాలని అభిమానులు కోరుకుంటున్నారు. రష్మిక తదుపరి చిత్రాల విషయానికి వస్తే.. అటు తమిళ్లో కాంచన ఫ్రాంచైజీ లో భాగంగా వస్తున్న కాంచన 4 లో కూడా భాగమయ్యింది. అలాగే అట్లీ , అల్లు అర్జున్ కాంబినేషన్లో వస్తున్న [illegible] సినిమాలో కీలకపాత్ర పోషిస్తోంది. అలాగే రెయిన్బో, ది గర్ల్ ఫ్రెండ్ వంటి చిత్రాలలో కూడా నటిస్తున్న ఈమె మరొకవైపు విజయ్ దేవరకొండ తో కలిసి మూడో సినిమాలో కూడా నటిస్తోంది. దీనికి మైత్రి మూవీ మేకర్స్ నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. ఇలా తెలుగు, తమిళ్ , హిందీ అంటూ వరుస పెట్టి చిత్రాలు చేస్తూ మరింత బిజీగా మారిపోయింది రష్మిక. రెండు మూడేళ్లుగా వరుస బ్లాక్ బస్టర్ హిట్స్ అందుకుంటున్న ఈమె.. వచ్చే ఏడాది ఆఖరి వరకు బిజీ షెడ్యూల్స్ తో దూసుకుపోతోంది.

"వాషి యో వాషి"..

ఓజీలో పవన్ పాడిన ఈ పాటకు ఇంత అర్థం ఉందా?



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ రాజకీయాలలో బిజీ అయిన తర్వాత కూడా అభిమానులను ఆకట్టుకోవడానికి వరుస సినిమాలు చేస్తున్నారు.. అందులో భాగంగానే జ్యోతికృష్ణ డైరెక్షన్లో వచ్చిన 'హరిహర వీరమల్లు' సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈయన.. ఈ సినిమాతో మిక్స్డ్ టాక్ సొంతం చేసుకున్నారు. ఇప్పుడు సుజీత్ దర్శకత్వంలో ఓజీ అంటూ ప్రేక్షకుల ముందుకు వచ్చారు. సెప్టెంబర్ 25వ తేదీన ఈ సినిమా విడుదలైంది. మొదటి రోజే రూ.150 కోట్లకు పైగా గ్రాస్ కలెక్షన్స్ వసూలు చేసి రికార్డు సృష్టించింది. డీవీవీ ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ పై డీవీవీ దానయ్య భారీ బడ్జెట్ తో నిర్మించారు. ప్రముఖ కోలీవుడ్ హీరోయిన్ ప్రియాంక అరుళ్ మోహన్ హీరోయిన్ గా నటించగా.. బాలీవుడ్ స్టార్ హీరో ఇమ్రాన్ హష్మీ ఇందులో విలన్ పాత్ర పోషించారు. ఈ పాత్ర చూసిన నెటిజన్స్ కూడా బాలీవుడ్ ఒక గొప్ప నటుడుని ఉపయోగించుకోవడంలో విఫలం అయింది అంటూ కామెంట్లు చేయడం గమనార్హం. మరొకవైపు ఇందులో శ్రేయ రెడ్డి, ప్రకాష్ రాజ్, శుభలేఖ సుధాకర్ , అర్జున్ దాస్, రాజ్ ఇలా తదితరులు కీలక పాత్రలు పోషించారు. ఇదిలా ఉండగా ప్రస్తుతం ఈ సినిమా థియేటర్లలో హౌస్ ఫుల్ బోర్డులతో రన్ అవుతున్న నేపథ్యంలో ఈ సినిమాకు సంబంధించిన కొన్ని విషయాలు కూడా సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయి. ఇకపోతే ఈ సినిమాలో ప్రతి అంశము కూడా అభిమానులను ఆకట్టుకుంది. ముఖ్యంగా పవన్ కళ్యాణ్ పాడిన పాట అయితే ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు." వాషి యో వాషి" అంటూ సాగిన ఈ పాట బ్యాక్ గ్రౌండ్ మ్యూజిక్ కూడా ప్రేక్షకులను ఆకట్టుకుంది. అయితే ఇది జపనీస్ సాంగ్ కావడంతో మన తెలుగు వాళ్లకు పెద్దగా అర్థం కాలేదు. కానీ జపాన్ లో మాత్రం ఈ పాట భారీ వైరల్ గా మారింది. దీంతో ఈ లిరిక్స్ కి అర్థం ఏమిటి? అని నెటిజన్స్ ఆరా తీయగా.. ఈ పాట లిరిక్స్ కి సంబంధించిన మీనింగ్ తాజాగా బయటకు రావడంతో ఇంత అద్భుతమైన లిరిక్స్ తెలుగులో కూడా పెట్టి ఉంటే బాగుండేది అంటూ కామెంట్లు చేస్తున్నారు. లిరిక్స్ విషయానికి వస్తే.. ఈ జపనీస్ హైకూ ను చెప్పడానికి ముందు పవన్ కళ్యాణ్ విలన్ ఓమీకి వార్నింగ్ ఇస్తాడు." ఓమీ.. ఓ మై డియర్ ఓమీ.. ఎగిరెగిరి పడుతున్నావ్.. నీలాంటి వాడిని ఎలా నేలకు దించాలో నాకు బాగా తెలుసు. చిన్నప్పుడు నా గురువు చెప్పిన కథ చెబుతాను.. విను" అంటూ వాషి యో వాషి అనే పాటను పాడతాడు పవన్ కళ్యాణ్.. ఇక ఆ పాటకు అర్థం ఏమిటి అనే విషయాన్నికొస్తే.. "గద్దా ఓ గద్దా.. నువ్వు అడవి గద్దని చంపాలి అంటే.. ముందు దాన్ని రెక్కలు తెగ నరకాలి. అది నేల మీద పడ్డాక దాని కళ్ళు పీకేయాలి. ఒక్కసారి అది గుడ్డిదైతే ఎటు పోవాలో దానికి తెలియదు. అప్పుడు దాని కాళ్లు నరికితే ఇక ఎప్పటికీ కదల్లేదు. అప్పుడు దాని రాకాసి గుండెను బయటకు లాగాలి .. గద్దా ఓ గద్దా" అంటూ జపనీస్ హైకూకి తెలుగు అర్థం వెతికేశారు నెటిజన్స్. ప్రస్తుతం ఈ లిరిక్స్ ఇప్పుడు తెలుగులో కూడా ఆకట్టుకుంటుంది



PRINTER,PUBLISHER AND OWNED BY M. A. NAVEEN KUMAR AND PRINTED AT M /S VANAMALI PUBLICATIONS , # 2-5-B , Revenue Ward No :2, Rudrampeta, Anantapur Rural & Mandal, Anantapur -515004, Ananthapuramu District, Andhra Pradesh PUBLISHED AT D. No 1-493 B, INDIRA GANDHI NAGAR , Anantapur -515001, Ananthapuramu District, Andhra Pradesh Editor : M. A .NAVEEN KUMAR Email : kumarmanaveen @gmail.com cell: 8919517176